తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 179, పేజీలు : 12 వెల : 6.50









వార్త, శనివారం 29 జూలై 2023



హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను సన్మానిస్తున్న సీఎం జగన్

# హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

≫సంఖ్య 28కి చేరింది.ఏపీ హైకోర్టు సీజెగా వ్యవహరించిన ప్రశాంతకుమార్ మిశ్రా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.ఆయన స్ధానంలో యాక్టింగ్ సీజెగా నిన్నటి వరకు ఆకుల వెంకట శేషసాయి వ్యవహరించారు.పూర్తిస్ధాయి సీజెగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేటి నుంచి వ్యవహరిస్తారు.

# వరద బాధితులకు పూర్తి సాయం

≫ పటిష్టం చేయాలన్నారు.వరద కారణంగా జరిగే నష్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలుండాలన్నారు.నది తీరాల్లో,ముంపు ప్రాంతాల్లో పడవలు అందుబాటులో ఉండాలన్నారు.ఈ విషయంలో ప్రకృతి విపత్తుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు.కృష్ణానది వరదల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉందన్నారు.మున్నేరు వరద ఉధృతికి జాతీయ రహదారిపై ఏర్పడిన పరిస్దితులపై అధికారులు తీవ్ర స్ధాయిలో స్పందించాలన్నారు.మున్నేటి తీరంలోని కంచల గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అవసరాన్ని అనుసరించి తరలించాలన్నారు.కృష్ణానది తీర ప్రాంతాలను అప్రమత్తం చేయాలన్నారు.గోదావరి,కృష్ణా వరద ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు,వారికి నిత్యావసర వస్తువులు,ఆర్ధికసహకారాన్ని అందించాలని సీఎం జగన్ ఆదేశించారు.వరద ముంపు ప్రాంతాల ప్రజలను అవసరయమైతే హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ ఆదేశించారు. నిత్యావసరాలు అందరికి అందజేయాలన్నారు.ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇళ్ళుఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు పంపించాలన్నారు.అవసరం అనుకుంటే పరిస్దితిని అంచనా వేసుకొని మిగిలిన ప్రజలను కుడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ తెలిపారు. సహాయక శిబిరాలనుంచి తిరిగిఇళ్ళకు పంపించేటప్పుడు కుటుంబానికి రూ. 2వేలు,వ్యక్తులైతే వారికి రూ. 1000లు ఇవ్వాలన్నారు. కచ్చా ఇళ్ల విషయంలో కలెక్టర్లు మానవీయ దృక్పథంతో ఉండాలన్నారు. కచ్చా ఇళ్ళు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.10వేలు ఇవ్వాలన్నారు.హోంమం త్రి తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, టీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి,ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి,సాయి ప్రసాద్,పురపాల పట్టణాభివృద్దిశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, వ్యవ సాయ శాఖ ఎస్‌సీఎస్ గోపాలకృష్ణదివ్వేది,ఇంధనశాఖ ఎస్‌సీఎస్ కె,విజయానంద్, పౌరసరఫరాల కమి షనర్‌హెచ్,అరుణ్‌కుమార్,అండ్‌అండ్‌బీ కార్యదర్శిసీఎస్ ప్రధ్యుమ్న తదితరులుసమావేశంలో పాల్గొన్నారు.

# 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి

≫ ప్రాజెక్టు విషయంలో జగన్ ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలతో నష్టాలు జరిగాయని వివరిస్తూ ప్రభుత్వాన్నిప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల తరతరాల ఆకాంక్ష పోలవరం అని అన్నారు. బ్రిటీష్ పాలకులు 1941లో పోలవరం నిర్మాణంపై ఆలోచన చేశారని అన్నారు. ఎక్కువ ఖర్చు అవుతుందని కొన్ని కారణాలతో విరమించుకున్నారని అన్నారు.దేశంలోని పుణ్య నదుల్లో పవిత్ర గోదావరి ముఖ్యమైందని, గంగా, కావేరి అనుసంధానంతో దేశానికి మంచి జరుగుతుందని వాజ్‌పేయ్ ప్రభుత్వంలో చెప్పానని అన్నారు. దానిపై ఎన్డీఏ ప్రభుత్వం సురేష్ ప్రభు అధ్యక్షంలో ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసిందన్నారు. ఏ పైనా శ్రద్ధ పెట్టిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేయాలన్న ప్రగాఢ ఆకాంక్షతోనే పోలవరం నిర్మాణానికి శ్రీకారం చుట్టానన్నారు. అలాంటి ప్రాజెక్టును దుర్మార్గులు అహంకారంతో చేజేతులా నాశనం చేశారన్నారు..

194 టీఎంసీల నీటి సామర్థ్యంతో పోలవరం నిర్మాణం మొదలు పెట్టామన్నారు. మరో 200 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 28.50 లక్షల మంది జనాభాకు మంచినీరు అందుతుందన్నారు. 23.50 లక్షల ఎకరాలను ఆయకట్టును స్థిరీకరించవచ్చన్నారు. 960 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలకు సమృద్ధిగా నీరు అందుబాటులోకి వస్తుందన్నారు, వాటర్ టూరిజం, అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లకు నీళ్లు అందించవచ్చన్నారు. ఏపికి పోలవరం లైఫ్‌లైన్‌అని..పెద్దఆస్తి అన్నారు. 5కోట్లప్రజల కలని ఆకల సాకార మయ్యే వేళ దుర్మార్గుల చేతిలో బలిపోయిందన్నారు.

**టిడిపి హయాంలోనే పోలవరం పురోగతి:** తాను సిఎం అవుతూనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆలోచించానని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని కలిసి ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత కీలమైన 7 ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఎపిలో కలపాలని కేంద్రప్రభుత్వాన్నికోరారని అన్నారు. ఆ 7 మండలాలు రాకపోతే ప్రాజెక్టు పూర్తికాదని, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయలేను అని భావించానని అన్నారు. అందుకే ముంపు మండలాలను విలీనం చేస్తే తప్ప సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనని చెప్పానన్నారు. 7 మండలాలను ఎపిలో కలుపుతూ ఆర్డినెన్స్ జారీచేశారన్నారు. తెదేపా చిత్తశుద్ధికి , ఎన్డీఏ సహకారానికి ఇదే నిదర్శనమన్నారు. పాలనా పగ్గాలు చేపట్టాక అనేక సమస్యలున్నాయని, కానీ వాటిని అధిగమించి ప్రాజెక్టు పనుల్ని 72శాతం పూర్తిచేశామన్నారు. రూ.11,537 కోట్లు ఖర్చుపెట్టామన్నారు. డిపిఆర్ -2 రూ.55,548 కోట్లకు సాంకేతిక కమిటీ ఆమోదం పొందేలా చేశామన్నారు. నెలకు రెండు పర్యాయాలు ప్రాజెక్టును తాను సందర్శించానని అన్నారు.

**వైఎస్ నిర్వాకంతో ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యం:** 2004లోరాజశేఖర్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రాజెక్టు నిర్మాణ పనులను మధుకాన్, శీనయ్య అండ్ కంపెనీకి కట్టబెట్టారని, 2009లో రెండు సంస్థల్ని రద్దు చేశారని, ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులు నిర్లక్ష్యం చేశారన్నారు.. కేవలం కాలువల తవ్వకంపై దృష్టిపెట్టారన్నారు. రైతులకు , నిర్వాసితులకు రూపాయి పరిహారం ఇవ్వలేదన్నారు. పొరుగు రాష్ట్రాలతో ఏర్పడ్డ వివాదాలను పరిష్కరించలేదన్నారు. 2004 నుంచి 2014 వరకు కేవలం 5శాతం పనులే జరిగాయన్నారు.

**జగన్ అడుగుపెట్టాక పోలవరంకు దుర్గతి:** ఈ సిఎం వచ్చీరాగానే రివర్స్ టెండరింగ్ అంటూ ప్రాజెక్టు వ్యయం తగ్గిస్తానని ఇన్ని వందల కోట్లు తగ్గాయని ప్రగల్భాలు పలికారని, అలా చేయవద్దని చెప్పినా వినలేదన్నారు.. పాత అనుభవాలను దృష్టిలోపెట్టుకుని ఆలోచించాలని చెప్పినా ఖాతరు చేయకుండా, మూర్ఖత్వంతో ముందుకెళ్లారని అన్నారు. పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని మార్చవద్దని 2019 ఆగస్టు 13న పోలవరం ప్రాజెక్టు అథారిటీ పిపిఎ చెప్పిందన్నారు. 2009లో వైఎస్ కాంట్రాక్టు సంస్థను మార్చటం వల్ల పనులు నిలిచిపోయాయని చెప్పిం దన్నారు. చివరకు ఒక దుర్మార్గుడి మూర్ఖత్వానికి పోలవరం బలైందన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వచ్చి చేరుతున్న వరద

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది.బ్యారేజ్ వద్ద 12 అడుగుల నీటి మట్టాన్ని నిలువ చేస్తూ అదనపు నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు,డెల్టా కాలువలకు పూర్తిగా నీటి సరఫరాని అధికారులు నిలిపివేసారు.అధికారులు ప్రకాశం బ్యారేజీ 50 గేట్లు ఆరు అడుగులు మేరకు ఎత్తివేసారు.20గేట్లను 5 అడుగులు మేరకు ఎత్తి 2,50,000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసారు. ప్రకాశం బ్యారేజీ దిగువన ఉన్న లంకభూములను నదీ పరివాహక ప్రాంత అధికారులను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.ప్రకాశం బ్యారేజీకి నీరు విడుదలవుతున్న నేపథ్యంలో దిగువ లోతట్టు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం భద్రతా చర్యలు తీసుకుంది.ఇక కృష్ణా నది ఉప నది మున్నేరు వరద పెరుగుతూనే ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు.కృష్ణకు వరద వస్తున్న నేపథ్యంలో నదీ ఘాట్‌ల్లోకి ప్రజలను అనుమతించడం లేదు.భవానీ ఐ ల్యాండ్‌కు పర్యాటకులను అనుమతించడం లేదు.కృష్ణనది బ్యారేజీ ఎగువన ఏటూరు,కోడవటికల్లు, కాసర బాదా, రామన్నపేట సమీపంలో పొంగి ప్రవహిస్తుంది.ఈ తీరాలకు ప్రజలను అనుమతించడంలేదు.



శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలుపుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 823175
2nd Prize Rs.7000/- 38328
3rd Prize Rs.3500/-
08301 08880 24614 29641 42396
44076 47962 55208 85482 99151
4th Prize Rs.200/-
1543 1833 1990 2382 6559 6577 6662
7421 8552 8949
5th Prize Rs.100/-
3356 3652 4863 5152 5439 6721 8056
9134 9382 9444
6th Prize Rs.50/-
0098 1704 2435 5053 6278 7852 9152
0228 1791 2573 5261 6289 7980 9164
0247 1804 2577 5391 6536 8019 9494
0274 1831 2701 5495 6805 8037 9521
0550 1877 2989 5506 6822 8050 9597
0566 1883 3097 5626 6831 8213 9721
0638 1959 3147 5759 6951 8262 9746
0648 2004 3998 5764 6957 8420 9974
0652 2050 4125 5812 7075 8465 9982
0895 2124 4141 5883 7250 8486 9998
0909 2175 4166 5939 7362 8488
1013 2177 4335 5990 7375 8513
1073 2304 4439 6003 7467 8699
1398 2320 4492 6046 7725 8963
1650 2370 4892 6132 7832 9147

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 184759
2nd Prize Rs.7000/- 27162
3rd Prize Rs.3500/-
00108 05405 09952 34206 41698
53620 63421 63832 70640 82930
4th Prize Rs.200/-
0027 1801 2099 4287 4625 6037 7496
8309 8966 9695
5th Prize Rs.100/-
0002 1453 1745 2533 4533 5387 6969
7328 7406 7579
6th Prize Rs.50/-
0001 1105 3130 4860 5860 7172 9397
0082 1146 3290 4862 5921 7295 9428
0208 1158 3365 4871 6019 7653 9429
0256 1180 3430 4873 6085 7744 9465
0337 1230 3674 4894 6201 7789 9488
0411 1324 3810 4939 6205 7945 9585
0659 1436 3983 5136 6288 7976 9689
0786 1489 4149 5154 6459 8095 9691
0788 1531 4214 5170 6518 8428 9751
0789 1533 4217 5307 6548 8600 9886
0923 1908 4239 5325 6773 8812
0930 2536 4340 5379 6852 8983
1035 2665 4366 5428 6869 9064
1040 2969 4391 5489 6925 9344
1066 3071 4580 5711 7054 9345

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 549131
2nd Prize Rs.7000/- 52416
3rd Prize Rs.3500/-
12902 31568 31852 45671 48867
56686 56986 57036 64571 97153
4th Prize Rs.200/-
0267 0316 2145 3532 3808 7233 7490
7983 8088 9890
5th Prize Rs.100/-
0585 1514 1565 2150 3451 3466 3685
8569 9566 9923
6th Prize Rs.50/-
0182 1622 3048 4961 6285 7511 9040
0201 1650 3235 5102 6347 7574 9086
0362 1676 3385 5149 6370 7658 9127
0381 1928 3519 5368 6551 7682 9198
0392 2280 3783 5442 6591 7707 9319
0402 2303 3809 5545 6810 7744 9324
0588 2365 3896 5622 6881 7771 9462
0752 2443 4092 5674 6888 7945 9500
0809 2500 4272 5930 6910 7981 9662
1043 2580 4474 5976 6983 8072 9700
1095 2652 4737 6093 7015 8157
1262 2666 4766 6112 7033 8458
1271 2842 4807 6133 7120 8472
1455 2876 4880 6235 7279 8486
1605 2998 4919 6242 7439 8645

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 722786
2nd Prize Rs.7000/- 86702
3rd Prize Rs.3500/-
26489 36133 50955 51186 60111
66026 83502 87847 88743 98580
4th Prize Rs.200/-
0659 1188 1213 2909 3941 4746 6902
6934 7360 7619
5th Prize Rs.100/-
0091 0261 0292 2014 2361 3202 5871
5923 8776 9784
6th Prize Rs.50/-
0274 1130 2602 4546 5846 6987 8835
0328 1144 2661 4654 6003 7158 9176
0339 1236 2683 4698 6164 7187 9309
0419 1326 2740 4721 6169 7588 9347
0424 1387 2795 4836 6188 7668 9379
0538 1436 2821 4861 6252 7903 9540
0540 1503 2970 4907 6311 8000 9626
0550 1722 3099 5088 6390 8041 9840
0601 1852 3233 5313 6391 8142 9900
0610 1904 3273 5426 6484 8305 9917
0644 2088 3338 5482 6545 8499
0762 2111 3392 5655 6564 8508
1032 2330 3473 5666 6688 8710
1058 2416 3527 5687 6771 8734
1067 2583 3530 5712 6954 8811

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 239540
2nd Prize Rs.7000/- 91846
3rd Prize Rs.3500/-
05728 08343 29840 57515 60485
71705 72004 78530 98936 99370
4th Prize Rs.200/-
0458 1763 2778 3171 3855 5304 6355
6777 9065 9492
5th Prize Rs.100/-
0079 1417 1505 3632 4061 5460 6274
6723 8814 9132
6th Prize Rs.50/-
0054 1166 2492 4671 6205 7755 9283
0069 1320 2516 4706 6250 7872 9387
0178 1539 2634 4717 6276 7899 9445
0250 1810 2876 5311 6788 8183 9528
0432 1910 2990 5343 6849 8202 9694
0532 1928 3279 5350 6897 8223 9701
0594 2073 3483 5445 6941 8327 9716
0628 2093 3666 5566 6958 8407 9908
0631 2166 3727 5698 7000 8646 9926
0690 2251 3777 5705 7027 8647 9956
0725 2264 3899 5724 7306 8669
0760 2312 4082 5856 7326 8681
0787 2320 4091 5929 7410 8761
0975 2417 4284 5999 7620 8941
1022 2474 4542 6043 7668 9280

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 718462
2nd Prize Rs.7000/- 41687
3rd Prize Rs.3500/-
05850 12722 20427 36060 47748
49239 55203 69884 78309 91881
4th Prize Rs.200/-
3475 3668 5405 6054 6428 8206 9423
9524 9939 9963
5th Prize Rs.100/-
0797 2931 3205 4270 5189 5767 7151
7240 7270 8023
6th Prize Rs.50/-
0185 1783 3584 4920 6332 7500 8977
0248 1835 3594 5122 6338 7611 9402
0293 1886 3748 5523 6452 7676 9417
0548 2226 3795 5534 6586 7693 9565
0609 2232 3963 5695 7005 7826 9609
0772 2466 4314 5714 7070 8178 9653
1124 2498 4324 5787 7079 8275 9843
1141 2607 4325 5912 7101 8298 9845
1144 2794 4335 5920 7105 8342 9897
1199 2913 4355 5963 7334 8474 9907
1262 3016 4446 5970 7342 8605
1354 3021 4578 6092 7351 8742
1423 3262 4598 6122 7359 8752
1759 3374 4762 6237 7434 8901
1774 3540 4869 6250 7445 8909

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234773
2nd Prize Rs.7000/- 36688
3rd Prize Rs.3500/-
00941 26013 31367 63247 72045
73120 73592 74438 76008 93318
4th Prize Rs.200/-
1814 2054 2157 2396 2406 3562 4728
8663 9324 9651
5th Prize Rs.100/-
0329 1869 2737 3630 4167 5417 6595
8686 8908 8952
6th Prize Rs.50/-
0012 1808 3522 5264 6672 7888 9474
0177 1972 3633 5299 6739 7900 9490
0193 2131 3684 5330 6797 8134 9507
0281 2236 3875 5409 6821 8167 9523
0325 2282 3916 5424 6831 8178 9602
0452 2332 3977 5449 7106 8191 9655
0515 2415 4014 5602 7157 8214 9717
0548 2474 4119 5692 7158 8318 9847
0593 2823 4544 5964 7303 8366 9953
0902 3018 4626 6025 7622 8402 9995
0925 3111 4713 6267 7716 8455
0928 3281 4826 6356 7766 8462
1015 3322 4834 6508 7810 8512
1446 3343 5074 6587 7816 9064
1795 3446 5220 6629 7825 9326

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 435281
2nd Prize Rs.7000/- 77619
3rd Prize Rs.3500/-
08416 08778 14145 20401 40771
48612 48827 77153 84852 88087
4th Prize Rs.200/-
0527 0967 1841 2252 3273 5975 7535
7752 8321 9529
5th Prize Rs.100/-
2467 3041 3100 4771 7159 7706 8016
8175 8511 8639
6th Prize Rs.50/-
0067 1865 3634 5464 6586 7644 9337
0220 1981 3688 5685 6612 7739 9375
0308 2053 3790 5824 6694 7741 9415
0341 2185 3857 5878 6789 7884 9530
0614 2619 3938 5976 6885 8079 9669
0646 2660 3948 6032 7053 8134 9708
0703 2673 3993 6047 7200 8487 9732
0810 2794 4119 6195 7292 8503 9750
0858 2809 4340 6328 7313 8600 9974
0948 2871 4364 6357 7324 8872 9990
1210 2948 4432 6406 7423 8894
1397 2962 4435 6417 7437 9066
1527 3130 4887 6428 7443 9173
1542 3164 4916 6479 7568 9185
1633 3411 5187 6559 7616 9203

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 923182
2nd Prize Rs.7000/- 63890
3rd Prize Rs.3500/-
02123 03840 05363 31997 37086
46188 49335 52180 79670 96632
4th Prize Rs.200/-
0002 0309 1246 2311 2578 2980 4878
5361 7631 8818
5th Prize Rs.100/-
1268 2103 2171 3005 5278 6463 8682
9114 9794 9942
6th Prize Rs.50/-
0182 1897 3441 4843 6243 7138 8578
0218 2048 3473 4849 6288 7246 8690
0348 2072 3508 4856 6301 7313 8788
0377 2114 3767 4953 6327 7609 9104
0434 2152 3883 5105 6426 7667 9192
0521 2419 3886 5122 6477 7781 9403
0649 2435 4040 5126 6619 7874 9701
0823 2662 4167 5189 6729 7912 9737
0895 2885 4229 5198 6742 7913 9759
1169 3000 4379 5337 6777 7988 9937
1213 3013 4435 5613 6791 8069
1257 3027 4575 5727 6836 8252
1375 3076 4581 5891 6879 8354
1766 3159 4748 5972 6889 8446
1892 3287 4827 6073 6890 8501

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 134848
2nd Prize Rs.7000/- 74427
3rd Prize Rs.3500/-
29012 29721 31368 34867 74046
74481 88533 90615 90724 96703
4th Prize Rs.200/-
1638 3501 3607 5527 6337 6494 7116
8490 8934 9340
5th Prize Rs.100/-
1361 1819 2631 3872 4328 5769 6947
7308 9149 9937
6th Prize Rs.50/-
0016 1859 4106 5390 6566 7829 8833
0050 1936 4433 5478 6606 7840 8899
0131 2493 4491 5524 6734 7907 9018
0252 2754 4584 5568 6795 7985 9141
0678 3050 4586 5811 6942 7996 9297
0737 3165 4658 5827 6968 8147 9432
0758 3245 4668 5877 7128 8157 9475
0777 3284 4702 5910 7145 8322 9542
0853 3333 4752 5933 7197 8328 9555
1136 3379 4799 5945 7276 8458 9846
1400 3672 4919 6189 7288 8539
1658 3769 4975 6213 7362 8568
1776 3818 4989 6326 7465 8741
1790 3820 5057 6401 7593 8750
1834 3863 5210 6565 7804 8816

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 139834
2nd Prize Rs.7000/- 52802
3rd Prize Rs.3500/-
17922 28286 39134 41431 52318
63606 74641 74988 85531 96609
4th Prize Rs.200/-
0562 1705 2058 2132 2444 3102 5623
5766 7508 9239
5th Prize Rs.100/-
0710 1385 2305 4547 5373 6011 7082
7188 8397 8931
6th Prize Rs.50/-
0021 2304 2795 4575 5359 7110 8792
0260 2348 2980 4618 5540 7135 8802
0606 2363 2987 4671 5611 7173 8868
0624 2371 3376 4691 5645 7251 9458
0941 2390 3552 4849 5704 7493 9742
0960 2397 3661 4873 5723 7533 9787
1067 2399 3664 4878 5956 7816 9864
1093 2428 3738 4891 6009 7866 9900
1096 2476 3812 4966 6041 7973 9996
1283 2496 4007 4982 6497 7999 9997
1367 2522 4022 5045 6600 8094
1499 2544 4027 5093 6767 8157
1919 2607 4090 5174 6932 8242
1978 2644 4128 5322 7005 8412
1993 2656 4330 5331 7064 8580

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 816137
2nd Prize Rs.7000/- 62287
3rd Prize Rs.3500/-
16771 27529 27867 38717 49149
49681 62830 73962 84364 95496
4th Prize Rs.200/-
0420 1622 2046 2452 2496 5013 6874
6975 9483 9682
5th Prize Rs.100/-
0117 0516 1082 4013 4679 4725 6597
8260 9396 9433
6th Prize Rs.50/-
0074 2176 3419 4636 6024 8111 9111
0083 2316 3441 4683 6221 8115 9127
0088 2619 3533 4767 6310 8185 9244
0317 2638 3624 4878 6366 8190 9452
0359 2685 3897 4923 6405 8213 9462
0900 2700 3905 4926 6472 8285 9563
1027 2762 3946 5128 6608 8456 9679
1052 2767 4092 5228 6663 8493 9764
1078 2863 4125 5280 6691 8555 9836
1251 3003 4281 5329 6847 8589 9964
1295 3066 4320 5487 6891 8625
1460 3134 4345 5570 7084 8664
1581 3142 4402 5692 7102 8700
2098 3226 4423 5845 7581 8720
2164 3415 4463 6004 7635 8975



నందిగామ శివారుల్లో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై పొంగి ప్రవహిస్తున్న మున్నేరు

# జాతీయ రహదారిపై ఇంకా వరద

≫ కృష్ణానది నీటి సముద్రంలోకి నీటి వదిలేసారు.దాదాపు అన్ని గేట్లు పూర్తిస్దాయిలో ఎత్తేసారు.అయితే మున్నేటి వరద ఉధృతి ఎగువ నుంచి వస్తున్న నీటితో ఇంకా భారీగానే కొనసాగుతుంది.అయితవరం వద్ద నీరు రోడ్డుపైన భారీగా నీటి పారుదల ఉంది.రోడ్డుపై నుంచి వరద నీరు భారీగా పెరుగుతుండటంతో వాహనాల రాకపోకలను నిలిపివేసారు.దీంతో విజయవాడ నుంచి హైదారాబాద్‌తో సహా తెలంగాణా ప్రాంతాలకు వెళ్ళే బస్సులు,భారీ వాహనాలన్ని కీసర వంతెన నిలిచిపోయాయి.ఇటు అయితవరం నుంచి నందిగామ వరకు వాహనాలు నిలిచిపోయాయి.వివిధ ప్రాంతాలనుంచి వచ్చే,వెళ్ళే విద్యార్దులు వాహనాల్లోనే ఉండి పోయారు.వారికి నందిగామ ఎంఎల్‌ఏ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వయంగా వైకాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సహాయక చర్యలు అందిస్తున్నారు.కొన్ని వాహనాలను మధిర మీదుగా తరలించే ఏర్పాట్లుచేసారు.అటువైపు నిలిచిన వాహానాలను కంచికచర్ల మీదుగా తెలంగాణా ప్రాంతాలకు మరలిస్తున్నారు,శుక్రవారం మున్నేటి వరద తగ్గుముఖం పడుతున్నప్పటికి వాహనాల రాకపోకలకు అనువగా లేదు,ఈ పరిస్దితులో ఆర్టీసీ బస్సులను నందిగామ నుంచి విజయవాడ,హైదారాబాద్‌లకు మధిర రోడ్డు మీదుగా మళ్ళిస్తున్నారు.మధిర మీదుగా వాహనాలు వైరా రోడ్డు నుంచి చిల్లకల్లు చేరుకుని హైదారాబాద్‌కు వైపుకు వెళు్తన్నాయి.మధిర నుంచే ఎర్రుపాలెం మీదుగాను, కంచికచర్ల మీదుగాను వాహనాలను మళ్ళిస్తున్నారు. కీసర దగ్గరనుంచి నందిగామకు వచ్చే వారిని కొత్త కంచల,ముప్పాళ్ళ దారిలో వాహనాల్లో తరలిస్తున్నారు.అత్యవసర పరిస్దితుల్లో వైద్యసేవలకు వచ్చే వారిని జాతీయరహదారి అధీకృత సంస్దకు చెందిన ఉద్యోగులు ట్రాక్టర్ క్రేన్‌పై దిగువ కీసర నుంచి అయితవరం శివారులకు తరలిస్తున్నారు.65వ జాతీయ రహదారిపై రాకపోకలు బంద్ అయినప్పటికి బస్సులు,కార్లు,ఆటోలను వేరే దారుల్లో వెళ్ళేందుకు పోలీసులు అనుమతిస్తున్నారు.లారీలు,ట్యాంకర్లు,ఇతర భారీ వాహానాలను మాత్రం నందిగామ,అటు కీసర దగ్గర నిలిపివేస్తున్నారు.జాతీయరహదారిపై మున్నేరు వరద పరిస్థితి ఇలా ఉంటే నందిగామ,గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలు నీటమునిగాయి.పట్టణంలోని శివారు ప్రాంతాల్లో మున్నేరు వాగునీరు చేరడంతో ఇళ్ళు నీట మునిగాయి.నందిగామ ఎంఎల్‌ఏ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స ్వయంగా జాతీయ ప్రకృతి వైపరీత్యాలు.విపత్తుల సిబ్బందితో కలిసి సురక్షిత ప్రాంతాలకు పడవల్లోను.భుజాలపైన వేసుకుని తీసుకుని వచ్చారు. ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు రావడం తగ్గుతున్నందున జాతీయరహదారిపై ప్రవహం ఈ సాయంత్రానికి తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు

**వాహనాల రాకపోకలకు అనుమతి**

హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వరద ప్రవహిం తగ్గింది,మున్నేరు ఉపనదికి వరద ఉధృత్తి తగ్గడంతో అయితవరం దగ్గర ఆగిన వాహనాలను శుక్రవారం రాత్రి నుంచి పునరుద్దరించారు. వరద తగ్గుముఖం పట్టడంతో జాతీయ రహదారిపై వాహనాల రాకసోకలను అనుమతిస్తున్నారు.మొదట హైదారాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను అనుమతించారు.పోలీసులు దగ్గరుండి ఒక్కో వాహనాన్ని పంపిస్తున్నారు.

# వరదలకు భారీగా పంట నష్టం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎడతెరిపిలేని వానలు,గోదావరి ,కృష్టా, ఎన్టీఆర్, ఉత్తరాంధ్ర జిల్లాలో భారీపంట నష్టం వాటిల్లింది.కోస్తాలోను,కృష్ణాజిల్లాలో భారీగా వారి నారుమళ్ళు దెబ్బతిన్నాయి.అరటితోటలు నీటి మునిగి ధ్వంసమయ్యాయి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలో పత్తి చేలు మొక్కదశలో వాననీటి మునిగి కుళ్ళిపోయాయి.పసుపు,జీడిమామిడితోటలకు తీరని నష్టమే వాటిల్లింది. అస్సలే గత నెలలో కురిసిన వానలకు భారీగా కూరగాయల పంటలు దెబ్బతింటే.ఈ సారి పూర్తి వాన నీట తడిచి తుడిచిపెట్టుకుని పోయాయి. మొట్ట ప్రాంతాల్లో పునాస పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.మొక్కజొన్న,కంది పంటల సాగుకు వరదలు నష్టం కలిగించాయి.కొన్ని చోట్ల నారు దశలో ఉన్న మిర్చితోటలు దెబ్బతిన్నాయి.గోదావరి వరద నీట మునిగి ఉభయగోదావరి జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.వాణిజ్య అవసరాల దృష్ట్యా సాగు చేస్తున్న మునగతోటలకు వానలు,వరద వల్ల భారీ నష్టం వాటిల్లింది.ఈ సీజన్‌లో విరివిగా కాపు అందుబాటులో ఉండే వంకాయ,బెండ తోటలు నష్టం వాటిల్లింది.తమలపాకు తోటలు అనుహ్యాంగా దెబ్బతిన్నాయి.ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే వర్షాలు ఈ స్దాయిలో పంట నష్టం కలిగించడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.భారీ వరా ్షలు ఆక్వా రంగానికి తీరని నష్టం వాటిల్లింది.చేపలు,రొయ్యలు చెరువులు మునిగి ఏర్లను తలపించాయి.వాన వెలిసినా,వరద తగ్గినా ఆయా జిల్లాలో పంటల చేలన్ని చెరువులను తలిపిస్తున్నాయి.పలు చోట్ల వాగుల కట్టలు తెగడంతో ఆయకట్టులో ఉన్న ఆకుమడి దెబ్బతింది.వానలు వెలిసిన వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో అధికారులు పడ్డారు.

# వర్షాలు తగ్గుముఖం

≫చేస్తున్నారు.ప్రకృతి విపత్తుల నియంత్రణాధికారులు, సిబ్బంది ప్రారంభించారు.రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో అధికారులు ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు, ఇతరత్రా అవసరతలను అందిస్తోంది.రాష్ట్రంలో అల్పపీడనం బలహీనపడినందున వర్షాలు తగ్గుముఖం పట్టాయని,అక్కడక్కడ జల్లు వానలు కురిసే అవకాశం ఉందని విజయవాడ వాతావరణ శాఖాధికారి స్టేల్లా తెలిపారు.ఎన్టీఆర్ జిల్లాను అతాకుతలం చేసిన మున్నేరు. కట్టలేరు వరద తగ్గుముఖం పట్టింది.అయితవరం వద్ద జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు క్రమంగా తగ్గుతుంది.

## వారం - వర్జ్యం

29-7-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
ఏకాదశి ఉ.08-17; జ్యేష్ఠ రా.08-30
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# వరద ముప్పు తప్పదా?

≫ శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది. ఆధ్యాత్మిక నగరంగా విరాజిల్లుతున్న తిరుపతికి వరదముప్పు పొంచి వుందా!? భారీగా వరదలు వచ్చి ఊహించనిరీతిలో వర్షాలు కురిస్తే వరద నీరు ప్రవహించడానికి సరైన కాలువలు లేక ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికే నగరంలో చాలావరకు కాలనీల్లో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవతో నగరపాలక సంస్థ అధికారులు ప్రధాన మార్గాల్లో మురికినీటి కాలువల వెడల్పుచేయడం, వరదనీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. అయినా నగరంలో చాలావరకు కాలనీలు మురికికాల్వలు ఆక్రమణలకు గురవడం, కాల్వలపైనే అపార్టుమెంట్లు నిర్మించేయడం, చెరువులు,గుంటల ప్రాంతాల్లో కాలనీలు ఏర్పడి భవనాలు వెలిశాయి. దీంతో వరదనీరు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. రెండేళ్ళ క్రిందట తిరుపతినగరంలో కురిసిన భారీ వర్షాలకు పాత రేణిగుంటరోడ్డు, తిరుచానూరురోడ్డు, లక్ష్మీపురం కూడలి ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు మినీచెరువులుగా దర్శనమిచ్చాయి. వరదనీరు బయటకు వెళ్ళే అవకాశం లేక నిలచిపోవడం, వరదనీటి కాల్వలో ఓ ప్రైవేటు ఉద్యోగి కొట్టుకుపోవడం ,చివరకు మృతదేహంగా తేలడం వంటి దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంకా పలుప్రాంతాల్లో ఇళ్ళు గోడలు పడి ,నేలకూలిపోయాయి. సరిగ్గా పదేళ్ళక్రిందట తిరుపతి నగరంలో భారీగా కురిసిన వరదలకు నగరం జలమయంగా మారింది. రోడ్లు,కాలనీలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అప్పట్లోనే మురికినీటి కాల్వల ఆక్రమణలపై, వరదనీరు సక్రమంగా ప్రవహించేందుకు చర్యలు చేపట్టేప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాల్వల ఆక్రమణలు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. అయితే అవి కార్యరూపం దాల్చలేదు. వరదలొస్తే మాత్రం తిరుపతి నగరంలో పరిస్థితి ఏంటనేది ఇప్పుటు అన్ని వర్గాల్లోనూ ఆలోచన చేయాల్సి వస్తోంది. తిరుపతినగరంలో ప్రధానంగా శేషాచలంకొండల్లో తిరుమల అడవులపైనుంచి వచ్చే వరదనీరు కపిలతీర్థం నుండి తిరుపతి కెటిరోడ్డు, అన్నారావుకూడలి, ఖాదీకాలనీ, అక్కారాంపల్లి మీదుగా వెళ్ళేందుకు 60అడుగుల నీటికాల్వ ఉండేదని,ఆ కాల్వ ఇప్పుడు పూర్తిగా ఆక్రమణలకు గురై పోవడంతో వరదనీరు ప్రవహించలేని దుస్థితిలో ఉంది. తిరుపతినగరంలో దాదాపు 16చెరువులు పూర్తిగా కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయి పెద్దపెద్ద భవనాలు, అపార్టుమెంట్లుగా మారిపోయాయి. వరదలు వస్తే తిరుపతి నగరం ముప్పుఉందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. నగరంలో డిఆర్‌మహల్‌రోడ్డు, ఆర్‌సిరోడ్డు, ఎంఆర్‌పల్లి, గాంధీరోడ్డు, బండ్లవీధి, కెటిరోడ్డు, ఏఐఆర్‌బైపాస్‌రోడ్డు, పెద్దకాపులేఔట్ , తాతయ్యగుంటకట్ట, తుడ కార్యాలయం వెనుక వైపు, ఇంకా లోతట్టు కాలనీలు వరదనీటికి గురయ్యే ప్రమాదం వుంది. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుచూపుతో కాల్వల ఆక్రమణలు తొలగించి వరదనీటి కాల్వలను వెడల్పుచేయడం, పూడికతీయడం వంటి పనులు చేస్తే తప్ప వరదలొచ్చినా కాపాడుకోలేమని బిజెపి జిల్లా మీడియా సమన్వయకర్త ఎం.సతీష్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మిథునం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వృత్తి వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** ఆర్థిక లాభాలుంటాయి. కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. అనుకోని వార్తలు వింటారు. స్త్రీలకు శుభ యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథం. స్త్రీలకు బాగుంటుంది.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ముందడుగు 9లో

నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి బృందం

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 179, పేజీలు : 12 వెల : 6.50


# వరద బాధితులకు పూర్తి సాయం



## ముంపు ప్రాంతాల వారిని సురక్షితంగా తరలింపు

## కచ్చా ఇళ్లు దెబ్బతింటే రూ.10 వేలు

## సహాయక చర్యలకు రూ.12 కోట్లు: సీఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గోదావరి,కృష్ణా నదులకు భారీ వచ్చిన చేరుతున్న వరదలు వచ్చిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎంజగన్మోహనరెడ్డి ఆదేశించారు.తీవ్ర వర్షాలు, వరదలతో ప్రభావితమైన గోదావరి జిల్లాలకు అత్యవసర సహాయక చర్యలు నిమిత్తం రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాకు రూ.మూడు కోట్లు చొప్పున, పశ్చిమగోదావరికి రూ.రెండుకోట్లు, తూర్పుగోదావరి జిల్లాకు రూ.కోటి కేటాయించామన్నారు. సహాయక చర్యలు నిమిత్తం ఈ నిధులు కేటా యించినట్లు తెలిపారు.గోదావరి నదితో పాటు, కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతున్నందున ఆ తీరవాసులను విషయంలో పూర్తి శ్రద్ధను పెట్టాలన్నారు. వరదల వలన ప్రాణనష్టం జరుగకూడదన్నారు. ఎక్కడిక్కడి అక్కడ ఆశ్రిత ప్రాంతాలను ఏర్పాటు చేసి,అన్ని సదుపాయాలు బాధితులకు కల్పించాలన్నారు. భారీ వర్షాలు,ప్రభావిత జిల్లాల్లో తాజా పరిస్థితులపైన,అధికారులు తీసుకుంటున్న సహాయక చర్యలపైన సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో వర్చువల్ విధానంలో అన్ని జిల్లా కలెక్టరులతో సమీక్షలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల వరద పరిస్థితులను,వానలకు దెబ్బతిన్న రోడ్లు,పొలాలు,ఇతర ఆస్తినష్టం వివరాలు తెలుసుకుంటున్నారరు.గోదావరి వరదల విషయంలో అప్రమత్తంగా ఉండాలనా న్నరు.దాదాపు 15లక్షలకుపైగా కూసెక్కుల నీరు నదిలో చేరుతున్నందున లోతట్టు గ్రామాలకు ముంపు అవకాశం ఉన్నందున వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అధికా రులు అంత బాధ్యతగా బాధితులకు రక్షణ కల్పించాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నా యన్నారు.లైన్ డిపార్ట్‌మెంట్లు ప్రత్యామ్నయా లతో సిద్ధంగా ఉండాలన్నారు.కంట్రోల్ రూమ్ స సమర్థవంతంగా పనిచేయాలన్నారు.ఇవి 24గం టలు పనిచేయాలన్నారు.ముంపు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలను సురక్షితంగా తరలించాలన్నారు.సహాయక శిబిరాల్లో మంచి నీరు, మంచి ఆహారం,ఇతర సౌకర్యాలతో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బాధితుల పట్ల మావనతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.సహాయక శిబిరాల్లో ఆరోగ్యకార్యకర్తలు అన్ని మందులతో సిద్ధంగా ఉండి వైద్యసేవలు అందించాలన్నారు.ప్రతి విలేజీ క్లినిక్,పీహెచ్‌సీ.సీహెచ్‌సీల్లో అన్ని మందులు ఉండాలన్నారు.నిత్యావసర సరుకులు సంబంధించి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన సరుకులు నిల్వ ఉంచేలా చూసుకోవాలన్నారు.పారిశుద్ధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కరెంటు సరఫరాకు అంతరాయం వచ్చిన నేపథ్యంలో అత్యవసర సర్వీసులు నడిచేందుకు వీలుగా జనరేటర్లను అందుబాటులో ఉంచుకొండి,మంచినీటి కోసం ట్యాంకర్లును సిద్ధం చేసుకోవాలన్నారు.శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు,ఇరిగేషన్ కాల్వలు ఎక్కడ బలహీనంగా గమనించి వాటిని ≫2

# వర్షాలు తగ్గుముఖం

## పలు జిల్లాల్లో పొడి వాతావరణం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటంతో ఏపీలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం రాష్ట్రంలో పలుజిల్లాల్లో పొడి వాతావరణం నెలకొంది.అక్కడక్కడ తెలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.విజయవాడ(అమరావతి) వాతావరణం కేంద్రం తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఉత్తరాంధ్రకు అనుకుని దక్షిణ ఒడిశా, దాని పొరుగు ప్రాంతాలపై విస్తరించిన అల్పపీడనం క్రమంగా బలహీనపడుతుంది.ఇది ప్రస్తుతందక్షిణ ఒడిశా,దానికి అనుకుని ఉన్న ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రీకృతమైంది.దీని ప్రభావంతో తేలికపాటి వానలు పడే అవకాశాలున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రాష్ట్రంలో క్రమంగా వాగులు,వంకలు,ఉపనదులు నిండుగా ప్రవహిస్తున్నా,వరద ఉధృతి బాగా తగ్గాయి. గత ఐదురోజుల పాటు కురిసిన వర్షాలకు గోదావరినది సమీప ప్రజలు ఇబ్బందులు పడ్డారు,బహ్యాప్రపంచంతో సంబంధాలు లేని స్థితిలో కొన్ని గ్రామాలు జలదిగ్బంధనమయ్యాయి. క్రమంలో ఆ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎన్టీఆర్, కృష్ణా, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదా వరి,ఏలూరు,కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 42 మండలాల్లో పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.వర్షాలు తగ్గుముఖం పట్టి,వరద నీరు తీసివేయడంతోఈ గ్రామాలకు తిరిగి సంబంధాలను పునరుద్దరిచే ప్రయత్నాలను ఈ గ్రామాలకు విద్యుత్తు సరఫరాను పునరుద్దరించే ప్రయత్నం ≫2


శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌చే ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

## ఘనంగా సన్మానించిన సిఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజే)గా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేసారు. విజయవాడలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి ముందు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.ప్రమాణం చేసిన అనంతరం జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ బాధ్యతల పత్రాలపై సంతకం చేసారు. ఆపై సీఎం జగన్ నూతన సీజెగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చం ద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, హోంమంత్రి తానేటి వనిత, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషన్‌రాజు,డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం హైటీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లతో జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రత్యేకంగా ముచ్చటించారు,ఏపీ హైకోర్టు నూతన సిజెగా బాధ్యతలను స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ జమ్మూ కాశ్మీరుకు చెందిన వారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సీజెగా ఏపీ హైకోర్టుకు వచ్చారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ ఠాకేర్‌కు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ తమ్ముడు.ఆయన 1964 ఏప్రిల్ 25న జన్మించారు.1989 అక్టోబరు 18న ఢిల్లీ జమ్ము కాశ్మీరు బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.2011లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు.2013 మార్చి8న జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.2022 జూన్10న బాంబే హైకోర్టుకు బదిలీ అయ్యారు. అక్కడ ఆయన సేవలను అందించారు. ఏపీ హైకోర్టులో నిబంధనలను అనుసరించి 37మంది న్యాయమూర్తులుఉండవచ్చు.సీజెగాజస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాగూర్ రాకతో న్యాయమూర్తుల ≫2


అయితవరం వద్ద రోడ్డుపైకి మున్నేరు వరద చేరిన కారణంగా నిలిచిన రాకపోకలు

# జాతీయ రహదారిపై ఇంకా వరద

## హైదరాబాద్-విజయవాడ నడుమ నిలిచిన వాహనాల రాకపోకలు

## నందిగామశివారు అయితవరం వద్ద బారులు తీరిన వాహనాలు

**విజయవాడ,జూలై28, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు రెండురోజులుగా నిలిచిపోయాయి.మున్నేరు జాతీయరహదారిపై పొంగి ప్రవహించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.ఎగువ ప్రాంతాలను భారీగా వస్తున్న వాన నీటితో కృష్ణ ఉపనది మున్నేరు ఉప్పొంగుతుంది. మున్నేరు వరద ఉధృతిభారీగా పెరిగడంతో ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ఈ ప్రాంతంలో మున్నేరు పొంగేంత వర్షాలు లేనప్పటికి ఎగువ ప్రాంతాల్లో వానలకు ఉపనదికి నీటి వెల్లువగా భారీగా వస్తుంది.వత్సవాయి.పెనుగంచిప్రోలు,నందిగామల దగ్గర మున్నేరు వరద ఉధృతి అదికంగా ఉంది.నిన్న వరద ఉధృతి తగ్గుతుందనుకుంటున్న నేపథ్యంలో మధ్యాహ్నం నుంచి వరద ఉధృతి బాగా పెరిగింది. కీసర దగ్గర వంతెన దిగువన భారీగా వరద నీరు చేరి,కృష్ణానది వైపుకు వెళ్తుతుంది.మున్నేరు వరద అంతంతకు పెరిగి అయితవరం వద్ద వరద నీరు మూడు అడుగులకుపైగా ప్రవహిస్తుంది.సమీప పంటపొలాలు ముంపునకు గురయ్యాయి.ఈ క్రమంలో ప్రమాదాన్ని పసిగట్టిన ఇరిగే షన్ అధికారులు,జిల్లా కలెక్టరు ఆదేశాలను అనుసరించి దిగువన ప్రకాశం బ్యారేజీ వద్ద ≫2

# ఆధ్యాత్మిక నగరానికి వరద ముప్పు తప్పదా?




## ఆక్రమణల్లో కాలువలు, గుంటల్లో కాలనీలు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురిస్తే తిరుపతిలో వరదనీరు ప్రవహించలేని దుస్థితి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త.ప్లాస్టిక్ కవర్లతో ప్రధాన మురికికాలువలు పేరుకుపోవడం, కాలనీల్లో మురికినీటి కాల్వలు చాలావరకు వెడల్పులేకపోవడం వంటి ప్రధాన సమస్యలు నేటికీ ఎదురవుతున్నాయి. కుచించికుపోయినకాల్వలు, ప్లాస్టిక్‌తో పేరుకుపోయిన కాల్వలతో ప్రమాదం తప్పదనే సంకేతాలు,హెచ్చరికలు ఉన్నాయి. ఈ విషయం ఇప్పుడు అటు నగరవాసులను, ఇటు నగరపాలక అధికారులను కలవరపరుస్తోంది. తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ నగరంలో వరదలకు నీరు రోడ్లపై మనిషిలోతులో నిల్వతో ఇళ్ళన్నీ నీళ్ళలోనే ఉండటం వింటున్నాం. ఈ నేపథ్యంలో తిరుపతిపుణ్యక్షేత్రంలో కూడా వరదనీటితో ముప్పు తప్పదనే ఆందోళన సీనియర్ సిటిజన్లు, పర్యావరణ ≫2

# వరదలకు భారీగా పంట నష్టం

2లో

# 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి



## రివర్స్ పోకడలతో 'పోలవరం' సర్వనాశనం

## ముంపు బాధితులను ముంచేసిన ప్రభుత్వం

## మీడియా సమావేశంలో చంద్రబాబు ధ్వజం

**అమరావతి, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలు, రివర్స్ పోకడల కారణంగా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సర్వనాశనం అయ్యిందని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు జగనే శని అని ఆయన ఆరోపించారు. రివర్స్ టెండర్లు అంటూ ప్రాజెక్టులను, రాష్ట్రాని రివర్స్ చేశారని చంద్రబాబు మండిపడ్డారు.శుక్రవారం పార్టీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవటానికి జగన్ మూర్ఖపు నిర్ణయాలే కారణమని, రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను అన్ని వ్యవస్థలు తప్పుపట్టాయని ఆధారాలతో సహా వివరించారు. పోలవరం విధ్వంసంపై మా ప్రశ్నలకు ఎదురుదాడి చేయటం కాదని, సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టు రూ.11,537 కోట్లు ఖర్చు చేస్తే, వైకాపా ప్రభుత్వం రూ.4611 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. ప్రతిపక్ష నేతగా పోలవరం ముంపు బాధితులకు పరిహారంపై ప్రగల్బాలు పలికిన జగన్ నేడు ముందపు బాధితులను ముంచేశారని మండిపడ్డారు. నదుల నుసంధానంతో రాష్ట్రం మెడలో మణిహారం వేద్దాం అని తాను భావిస్తే ఆ కలను జగన్ నాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో నాటి నుంచి నేటి వరకు జరిగిన సంఘటనలను, ప్రోగ్రెస్‌ను చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2020కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టు ఎందుకు ఆలస్యం అవుతోంది.. సాంకేతికంగా జరిగిన తప్పులకు కారకులు ఎవరు.. ≫2





వార్త

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

-హెర్బర్ట్ హూవర్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడటానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న వానలు, వరదలతోపాటు సీజనల్‌గా వచ్చే వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు పొంచి ఉన్నాయని పాలక పెద్దలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల రకరకాల వ్యాధులతోపాటు డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి జ్వరాలు వ్యాపించే అవకాశాలున్నట్లు వైద్యులు కూడా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ప్రజలకు కనీస ఆరోగ్యవసతులు కల్పించే విషయంలో అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ అంతగా శ్రద్ధచూపడం లేదేమోననిపిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ అందరికి వైద్యసదుపాయం అందించలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ వైద్యరంగానికి నిధులు కేటాయించడంలో కానీ మౌలికవసతులు కల్పించడంలో కానీ విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. ఇక వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా అధికారగణం విఫలమవుతున్నదేమోననిపిస్తున్నది. పొగ తాగడంవల్ల యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదలే సిగరెట్ పొగను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారిన పడి ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తులు, కేన్సర్ వంటి రోగాలు విజృంభించిపోతున్నాయి. పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇందులో ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడం. అలాని పొగాకు ఉత్పతుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. చట్టాలు చేసేముందు సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు అసలు చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏనాడో చట్టం చేసింది. ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టి పీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. ఊపిరితిత్తుల కేన్సర్ మరెన్నో రోగాలకు ఈ మద్యం, ధూమపానం కేంద్ర బిందువు అని వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ఆదాయం కోసం మద్యాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు ధూమపానం విషయంలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారే కానీ అవి ఆచరణలో చూపలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్లమందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో 4వేల800 ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఏనాడో పొగాకును పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. బీడీ కట్టల మీద భయం గొలిపే పుర్రెబొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. క్రమేణా పొగాకును నిషేధిస్తామని ప్రకటించారు. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది బీడీకార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయింది. జీవనోపాధి కోల్పోతున్నామని అప్పట్లో ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరు ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, బీడీఆకుల కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల ఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సివచ్చింది. దీనికి తోడు చట్టం అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం లేదు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. పొగాకు ఉత్పత్తులు, అమ్మకాలు వ్యాపారాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కోట్ల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అంతేకానీ కాగితాల మీద చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.



కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.

జాన్ టేలర్



ఒక జాతి బలం, ప్రగతి ఆ జాతి యువత తెలివి తేటల మీద, సౌశీల్యం మీద ఆధారపడి ఉంటాయి.

హావెన్

## ప్రజావాక్కు

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకు ఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్,జ్వరం, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలం రానే వచ్చింది. ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు మన ఇంటిని, పరిసరాలను సైతం అత్యంత శుభ్రంగా పెట్టుకోవాలి. ఎందుకంటే ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు ఆనవాలుగా మారడంతోపాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియావంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. చికిత్స సకాలంలో జరగకపోతే ప్రమాదం పొంచి ఉంటుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గ్రామీణ వైద్యులను గుర్తించాలి

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్ఎంపి,పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణతరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి, వైద్యసేవలు అందించి సుమారు యాభైమంది ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ఎన్.రాజేష్, నిజామాబాద్‌జిల్లా

### భద్రతా మండలిని విస్తరించాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్‌పవర్ దేశాలు చేసుకోవచ్చు. వీటితోపాటు పదితాత్కాలిక సభ్య దేశాలు కూడా ఉంటాయి. వాటికి వీటోఅధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలు తమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### ఎందుకిన్ని పార్టీలు!

ఒకప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉండేవి. ఆ పార్టీనాయకులు పదవులకోసం అధికారం కోసం పాకులాడేవారుకాదు. ప్రజలకోసం నిజాయితీగా పనిచేసేవారు. విలువలకు కట్టుబడి ఉండేవారు. కాని ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది. నాయకులకు అధికారదాహం, పదవీవ్యామోహం బాగా ఎక్కువయ్యాయి. వీటికోసం ఎవరు పడితే వారు రాజకీయాల్లోకి వస్తున్నారు. పార్టీలు పెట్టుకుంటున్నారు. తమ చేతులతో మాటలతో పాలన చేస్తున్న వారిని డిస్ట్రబ్ చేస్తున్నారు. ప్రజలను కన్‌ఫ్యూషన్‌లో పడేస్తున్నారు. ఏలికలపై ఉన్న కోపాన్ని అయిష్టతని అడుగుడుగునా ప్రదర్శిస్తున్నారు. ముఖ్యమంత్రిని తిట్టడమే గొప్పని ఫీలైపోతున్నారు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో పార్టీ నాయకులు ఆలోచించుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దళారుల చేతుల్లో నిరుద్యోగులు

వివిధ ప్రభుత్వ శాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వలవేస్తున్నారు. పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

### ఇళ్ల స్థలాల పంపిణీ మాటలకేనా?

ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటిల ఆలోచనలతో ప్రజాధనం వృధాతప్ప ఎటువంటి ప్రయోజనంలేదు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలుడబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటిఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసంఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మిస్టరీగా మిగులుతున్న మిస్సింగ్ కేసులు!

*కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా, ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగా తెలుస్తుంది.*

దామెర్ల సాయిబాబ

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల్లో దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా పెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టంకూడా లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలోనే గతమూడేళ్లలో పదిలక్షల అరవైఒక్క వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్ర బుధవారం రాజ్యసభలో వెల్లడించారు. ఎన్‌సిపిఎంపి ఫౌజియాఖాన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరోగణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్ల కాలంలో రెండులక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019 నుంచి 2021 వరకు 34వేల495 మంది మహిళలు ఎనిమిదివేల 66 మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఆ మూడేళ్లలో 22వేల 278మంది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల పద్దెనిమిది మంది బాలికలు మిస్స్‌అయినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇదేకాదు అంతకుముందు నుంచి కూడా ఈఅదృశ్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-19 మధ్య బాలల అదృశ్య ఘటనలు పదహారుశాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే పోలీసువర్గాలు మాత్రం ఈ అంకెలను అంగీకరించడం లేదు. మొన్న కేంద్రమంత్రి రాజ్యసభలో వెల్లడించిన వివరాలను విబేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఎవరు ఏమన్నా ఈ అదృశ్యాల సంఖ్య అంతకంతకు పెరిగిపో తున్నదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు రకరకాల కారణాలు ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైన ఫలితం ఉంటుందనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే అంతగా పట్టించుకోరనే విమర్శలు కూడాఉన్నాయి. ఇది పోలీసులకు ఇబ్బందికర పరిస్థితే. అదృ శ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు తెలుగురాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లలో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమంలో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు పిండప్రదానాలు చేస్తుంటారు. ఇంకొందరు పెద్దలో,ప్రముఖులను గుర్తుంచుకొని వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలుపెట్టి వారు చేసిన సేవలను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి,ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగివస్తారో,రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసికక్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు తెలుగురాష్ట్రాల్లో యేటా వేలాదిమంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నారు. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు

ఒక్క మాట

చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం, ఎన్నోకేసులు అసలు పోలీసులదృష్టికే రాకుండా పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకుగురి చేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొన్నిప్రాంతాల్లో ముందుకు రావడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందనే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్నసంఘటనలు కోకొల్లలు. యువతిపోయి తిరిగి వచ్చినా, వివాహం, తదితర విషయాల్లో సమస్యలు ఎదురవుతాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు. ఇలా ఎన్నోకేసులు నమోదు కావడం లేదు. అయితే నమోదు అయిన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యావీటిపై దృష్టి సారించలేక పోతున్నారు. అసలే సిబ్బంది కొరతతోఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడం లేదు. అయితే విఐపిలోలేక వారి కుటుంబ సభ్యులు మిస్స్ అయినప్పుడు అప్పుడు మాత్రంకొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నట్టు కన్పించినా అంతగా ఫలితాలు రావడంలేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనువడు వికాస్ గతంలో అదృశ్య మైన కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆయన కుటుంబసభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి పోలీసు అధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకిలేదు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికిఉన్నాడో లేదో చెప్పలేరు. హిందూసంప్రదాయం ప్రకారం కర్మకాండలు నిర్వహించాలో లేదో తెలియదు. ముత్తయిదువుగా ఉండాలో లేదోతెలియని అయోమయం. ఏ శుభకార్యలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండురోజులు కాదు, వారం కాదు సంవత్సరాల తరబడి వేలాదికుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికి సంబంధించి వారసత్వ హక్కులు ధృవీకరణ పత్రంరాదు. పింఛన్ లాంటి అవకాశాలు అంత సులభం కాదు. చట్టం ప్రకారం ఏడు సంవత్స రాలు ఎదురుచూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత అప్పటికీ ఆచూకి తెలియకపోతే మరణించినట్లుగా భావించి పింఛన్ ఇతర సౌకర్యాలు ఆ కుటుంబంలోని వారసులకు ప్రభుత్వంఅందిస్తుంది. కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా ఒకవేళదొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించిరికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగాతెలుస్తుంది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధచూపాలి. అంతేకాని ఇది రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతఅని కేంద్ర పెద్దలు తోసివేయడం ఏమాత్రం న్యాయంకాదు. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యవ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది. ●

# మేనిఫెస్టోలు, సంక్షేమ పథకాలకే ఓట్లు రాలవు!

తిరుమలశెట్టి సాంబశివరావు

మన తెలుగు రాష్ట్రాల్లో జనాకర్షక పథకాలతో గెలుపొందవచ్చని కొందరునేతలు భావిస్తున్నారు. ఎన్ని పథకాలు పెట్టి, వరాలు ప్రకటించినా ప్రజలుమాత్రం ఆనాటి ప్రభుత్వపనితీరు, అవినీతి, అక్రమాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారని గత ఎన్నికలు నిరూపిస్తూనే ఉన్నాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గతంలో త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటి వారు 20 సంవత్సరాలకుపైగా ఏకధాటిగా అధికారంలో ఉండటానికి కారణం వారి నిజాయితీ,నిరాడంబర పాలనేగాని పంచుడు పథకాలు కావు. ఇక 2014సంవత్సరం ఎన్నికల్లో పరిపాలనాదక్షుడు, హైటెక్ ముఖ్యమంత్రిగా పేరొందిన చంద్రబాబుని గెలిపిస్తే తానూ సంక్షేమ పథకాల మాయలోపడి, గతంలో వలె పరిపాలనపై దృష్టిపెట్టకుండా కుల,మత, ఉద్యోగ వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు కల్పించినా ఓడిపోయాడు. అంటే లబ్ధిదారులు కూడా అధికశాతం ఓట్లు వేయలేదు. బాధ్యతారాహిత్యం, తాగుడు, గంజాయి వంటి మత్తుపదార్థాలు, అక్రమాలను పెంచుతున్న ఈ జనాకర్షక పథకాలని, చైతన్యవంతులు హర్షించరు. పాలాభిషేకాలు,పాదపూజలు చేసే వారికంటే ఈ సైలెంట్ ఓటర్ల సంఖ్య వారి ప్రభావం కూడా ఎక్కువే. ఎన్నికల్లో ముంచేది, తేల్చేది వారే. మన ప్రభుత్వ పెద్దలు నిజాయితీ, నిరాడంబరంగా ఉంటే ప్రజానీకం కూడా ఉచితాలు ఆశించరు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాల్లోకి దిగి సొంత ఆస్తులు, పొలాలు పోగొట్టుకునే వారు అధికంగానే ఉన్నారు. అయితేనేటి విలాస సంస్కృతిలో, నేతలు మేస్తుంటే మనమెందుకు గట్టున ఉండాలనే ధోరణి కొంత పెరిగి స్థితిపరులు కూడా వృద్ధాప్యపు పింఛన్ల వంటి ప్రలోభాలకు లొంగిపోతుంటే సమాజం క్రమంగా అవినీతి మయమైపోతుంది. అందుకే విద్యుత్, పెట్రోల్, గ్యాస్ వంటి పన్నుపోట్లను రాజకీయనాయకుల అవినీతి, అక్రమాలను గట్టిగా వ్యతిరేకించలేని రాజీధోరణిలోకిపోతున్నారు. కొందరు నేతలు కోరేది కూడా అదే. క్రమశిక్షణ లేని జాతి పునాది లేని భవనం వంటిది. ఈ జనాకర్షక పథకాలతో ఒక విపక్షనేత చెప్పినట్లు చాక్లెట్ ఇచ్చి చైన్ లాక్కున్న విధంగా మన వద్ద నుండి పన్నుపోట్లతో రెట్టింపు లాక్కుంటున్నారు. సక్రమ పరిపాలన, పురపాలన లేక అవినీతి,అరాచకాలు పెరిగిపోతున్నాయి. గుడిలో గోల చేయకపోతే గుగ్గిలం వేసినంత పుణ్యం అనే సామెతలా, సమర్థత కలిగిన నేతలైనా నిజాయితీ పాలనతో దుబారా తగ్గించి అవసరమైన సంక్షేమ పథకాలను పేదలకే అందిస్తూ పెంచిన పన్నుల భారం తగ్గించి బీహార్, కేరళలో వలె మద్యపాన నిషేధం విధిస్తామని హామీలిస్తే సమాజం మొత్తానికి ప్రయోజనం గనుక ప్రజలు ముఖ్యంగా మహిళలు తప్పక ఆదరిస్తారు. ఇక ఎన్నికల పొత్తు విషయానికొస్తే టిడిపి పార్టీ కొంత ఊగిసలాటలోఉన్నా,జనసేన, వామపక్షాలతో పొత్తుపెట్టుకుంటే మంచిది. గతంలోవలె బిజెపితో శత్రుత్వం, ఇప్పుడు స్నేహంగాని అవసరంలేదు. అప్పుడు బిజెపిపై విద్యావంతులు, ప్రజానీకంలో ఇంత వ్యతిరేకత లేదు. గోలగోవింద స్వామి ముడుపులు వెంకటేశ్వర స్వామికి అనే సామెతలా అభివృద్ధి, దేశభక్తి, నిజాయితీ అని గోలచేస్తూ పేద, సామాన్య ప్రజానీకం, అద్వానీ బాట వీడి కార్పొరేట్ పెద్దలకు నిజాయితీగా ప్రజాసంపద,ప్రకృతి సంపదలను చౌకగా కట్టబెట్టుతుందనే అపఖ్యాతి వచ్చింది. బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ పోయి వెస్ట్ ఇండియా కంపెనీల హవా పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులపై ఇంత పన్నుల భారం లేదు. ఓట్లుపోతాయనే భయంతో ఉచిత విద్యుత్,ప్రత్యేకహోదా,ప్రత్యేకప్యాకేజీ వంటి వాటిపై యూటర్న్‌లతో టిడిపి దెబ్బతిన్నది. మళ్లీ యూటర్న్ సమంజసంకాదు. నిర్ణయాలు మంచివైతే, సహేతుకంగా వివరిస్తే ప్రజలు క్రమంగా గ్రహిస్తారు. తాత్కాలిక ప్రయోజనాలకంటే శాశ్వత ప్రయోజనాలే ముఖ్యం. నాయకుని వెంట ప్రజలు నడవాలి గాని,ప్రజల వెంట నాయకుడు కాదు. చివరిగా మన ప్రతిపక్షనేతలు కూడాబాధ్యతగా మాట్లాడాలి. అధికారం కొరకు ఎన్నికల వేళ నేతలు మేనిఫెస్టోల్లో ఎన్నో చెబుతారు. ప్రజలు వాటిని నమ్మిగుడ్డిగా ఓట్లు వేయరు. ఇప్పటికే రాష్ట్రంపై 12లక్షల కోట్లరూపాయల అప్పులభారంఉన్నదని విపక్షాలే ఆరోపించాయి. అన్నీ అమలుచేయాలంటే ఆభారం మళ్లీ ప్రజలే గదామోసేది. లేకపోతే కొన్ని పథకాలైనా రద్దు చేయాలి. కనుక ఇకనైనా మన నేతలు అనుచిత పథకాల వల్ల పెరుగుతున్న దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యపరచాలి. ●

# అంతరిస్తున్న పులులను రక్షించుకోలేమా?



రుద్రరాజు

అటవీ ఆవరణ వ్యవస్థకే పులి ఒక శిఖరాయమానం. పర్యావరణ వ్యవస్థ శ్రేయస్సుకు పులులు ఎంతో కీలకం. అనేక జీవరాశుల మనుగడకు పులులు మూలం. అడవులు మనగలగాలన్నా, ఆవరణ వ్యవస్థ సమతౌల్యంగా ఉండాలన్న పులులు ఉండాల్సిందే. ముఖ్యంగా ఆహారగొలుసులో పులుల స్థానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహార గొలుసులో సమతుల్యతను స్థిరంగా ఉంచుతూ వాతావరణ పరిరక్షణలో పులులు కీలకపాత్ర పోషిస్తాయి. పులుల సంఖ్య తగ్గితే శాకాహార జంతువులు పెరిగి అవన్నీ చెట్లను అతిగా మేయవచ్చు. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే పులులను సంరక్షించడం అత్యావశ్యకం. అంటే పులులు ఉంటేనే అడవులు బాగుంటాయి. అడవులు బాగుంటేనే జంతుజాలం బాగుంటుంది. పులులు ఆరోగ్యకరమైన జీవావరణ వ్యవస్థకు సూచికలు. పులి చూపే గాంభీర్యం దాని నడక ఒక రాజసం. వన్యప్రాణి పులి మన జాతీయ జంతువు కూడా. అంతేకాదు ప్రపంచంలోనే పులుల జనాభాలో మనదేశానిదే అగ్రస్థానం. వందేళ్లక్రితం వరకు ఈభూమి మీద పులిరాజ్యాలు ఉండేవి. పులులు గణనీయంగా ఉండేవి. అటువంటి పులుల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. దీనికి పులుల ఆవాసాల ఆక్రమణ, ప్రకృతి విపత్తులు వలన పులుల ఆవాసాలు దెబ్బతినడం, విచక్షణరహితంగా పులులను వేటాడటం, అడవుల నరికివేత, మానవ-వన్యప్రాణి సంఘర్షణ, ఆహార లభ్యత తగ్గడం. అడవుల్లో అగ్నిప్రమాదాలు, పశువుల మేతను నియంత్రించకపోవడం, కలపేతర అటవీఉత్పత్తులను అధికంగా సాగుచేయడం,గనుల తవ్వకం, మౌలిక వసతుల విస్తరణతోపాటు పులి చర్మం, పులి ఎముకలు, గోర్లు, వెంట్రుకలు ఇలా దాని శరీరంలోని అన్ని భాగాలకూ అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో వాటిని విశృంఖలంగా వేటాడుతున్నారు. వీటన్నింటి ఫలితంగానే పులుల జనాభా క్షీణించడం ఆరంభమై క్రమేపి అవి అంతరించిపోయే జాతుల జాబితాకు చేరిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా1913లో దాదాపు లక్షవరకు పులులు ఉండేవి. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య 3200గా మారిపోయింది. ఈ వందేళ్ల కాలంలో దాదాపు 93శాతం పులులు అంతరించిపోయాయి. ఈ కారణంగానే 1986లోనే పులిని అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. ఈనేపథ్యంలో పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 2020 నుంచి యేటా జులై 29న గ్లోబల్ టైగర్ డేగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో పులులు ఉన్నాయి. ఈ దేశాల్లోని



మొత్తం పులుల్లో 75 శాతం భారత్‌లోనే ఉన్నాయి. బంగ్లాదేశ్, భూటాన్, కంబోడియా, చైనా, ఇండోనేషియా, మలేసియా, మయన్మార్ వంటి దేశాల్లో పులులు బాగా కనిపిస్తాయి. 2010లో ప్రపంచవ్యాప్తంగా 3200పులులు ఉండగా 2020 ఆనాటికి ఆ సంఖ్య 3,900కి చేరింది. పులుల జనాభాలో పెరుగుదల సుమారు 22శాతం ఉందని గణాంకాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రపంచంలో 690 పులులు పెరగగా, ఒక్క భారత్‌లోనే వాటిసంఖ్య 500 పెరగడం విశేషం. జాతీయ జంతువైన పులి 1947లో 15వేల వరకూ ఉండగా 1972 నాటికి వీటి సంఖ్య 1827కు పడిపోయింది. ఈ సమయంలో పర్యావరణ పిరమిడ్‌లో పెద్దపులిని అగ్రసూచిగా భారత్ గుర్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం 'ప్రాజెక్టు టైగర్'ను ప్రారంభించింది. ప్రాజెక్టులో భాగంగా పులులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఇతర జంతువుల వధపై నిషేధాన్ని దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చారు. దానిని ఉల్లంఘించినవారికి జైలు శిక్షలు, పెద్ద మొత్తాలలో జరిమానాలు విధించారు. 1970సంవత్సరం వరకు పులుల వేటకు వ్యతిరేకంగా ఎటువంటి చట్టాలులేవు. దీంతో వివిధ కారణాల కోసం వేలల్లో వాటిని మట్టుపెట్టారు. 1940లో 40వేల పులులుండగా 1970ప్రారంభం ప్రాంతంలో వాటిసంఖ్య1800కు చేరింది. దాంతో కేంద్రప్రభుత్వం 1971లో పులులను వేటాడటంపై జాతీయస్థాయిలో నిషేధం విధించారు. పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యతకి పులులు ఎంత ముఖ్యమో గ్రహించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1973 ఏప్రిల్ 1న ఈ ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టింది. అప్పట్లో అంతరించడానికి సిద్ధంగా ఉన్న జాబితాలో పులులు చేరిపోయాయి. తొలిదశలో 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వ్‌లుఉండేవి. ప్రస్తుతం 75 వేల చదరపు కిలోమీటర్లు (దేశ భౌగోళిక విస్తీర్ణంలో 2.4 శాతం) విస్తీర్ణంలో 53కిపైగా టైగర్ రిజర్వులున్నాయి. పులుల సంఖ్యలో అన్ని రాష్ట్రాల కంటే మధ్యప్రదేశ్ ముందుంది. 2018 గణాంకాల ప్రకారం మధ్యప్రదేశ్ భూభాగంలో 526 పులులు ఉన్నాయి. కర్ణాటక 524 పులులతో రెండవస్థానంలో ఉండగా, ఉత్తరాఖండ్ 444 పులులతో మూడవస్థానంలో నిలిచింది. ప్రపంచంలో మొత్తం పులుల్లో మనదేశంలో 70 శాతం ఉన్నాయంటే ఈ టైగర్ ప్రాజెక్టు ఎంత విజయాన్ని సాధించిందో తెలుస్తోంది. భారత్‌లో పులులసంఖ్య పెరుగుతుందా లేదా అనేది తెలుసుకుని సంరక్షణ చర్యలు చేపట్టడానికి పులుల గణనఅనేది 2006 నుంచి ప్రతి నాలుగేళ్లకోసారి లెక్కిస్తున్నారు. సుమారు ఐదులక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ గణన సాగుతుంది. సృష్టిలోని ప్రతి జీవి విలువైనదే. ప్రతిదాని వల్ల అవసరం. ప్రయోజనం ఉన్నాయన్నది సత్యం. అన్ని జీవరాసులతోపాటు పులులను కూడా సంరక్షించుకోవాలి. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వాలు ప్రజలుకలిసి సాగాలి. దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకునే పులుల దినోత్సవం జరపడం జరుగుతూఉంది. ఇది పులులసహజ ఆవాసాలను సంరక్షించడం, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ●



సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



ప్రకాశం జిల్లాలో తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర సందర్భంగా లోకేష్‌ను కలిసిన ఉమ్మడి గుంటూజిల్లా తెదేపా నాయకులు (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

# గుంటూరు వార్త

## 30న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, జూలై 28, ప్రభాతవార్త : అవగాహన సంస్థ ప్రతిఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారు ఎముకలు,కీళ్ళు,కండరాల సమస్యలు,వ్యాధులపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.జూలై 30వ తేది ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో ప్రధానవక్తగా ప్రముఖ జాయింట్ రిప్లేస్‌మెంట్ నిపుణులు డాక్టర్ రామ్‌ప్రసాద్ కంచర్ల పాల్గొంటారన్నారు.సీనియర్ వైద్యులను మనవద్దకే తీసుకొచ్చి ముఖాముఖిగా మాట్లాడించేలా ఏర్పాటుచేస్తున్న అవగాహన ఆరోగ్యసభలకు హాజరై ఆరోగ్యంగా హాయిగా ఉండాల్సిందిగా విజ్ఞప్తి చేశారు





శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వద్ద రాష్ట్ర హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు గౌరవసూచకంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ (గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధి)

## నిరంతర పోరాట యోధుడు డాక్టర్ కత్తి పద్మారావు

### - అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహాంలింకన్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై28, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలకు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వారిలో చైతన్యాన్ని





నింపే నిరంతర పోరాట యోధునిగా డాక్టర్ కత్తి పద్మారావు నిలుస్తారని అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహాంలింకన్ కొనియాడారు. దళిత మహాసభ నిర్మాతగా పద్మారావు చేసిన సేవలను కొనియాడారు. ఆయనలో ప్రశ్నించే తత్వం ఎక్కువ. రాజ్యాంగ అమలుదిశగా, దళిత సమాజానికి దిక్సూచీగా పనిచేస్తున్న నేటితరం దళిత నాయకుడు డాక్టర్ కత్తి పద్మారావు అని అన్నారు. హేతువాద, మానవవాద భావజాలాన్ని ప్రజలలో వ్యాపింపచేస్తున్న విద్యావంతుడుగా, మేధావిగా, ఉద్యమసారధిగా, పోరాటయోధునిగా, అభినవ అంబేద్కర్‌గా అందరి మన్ననలు అందుకుంటున్న మహాకవిగా ఘనతకెక్కారన్నారు. కారంచేడు పోరాటసారదిగా, విజయనగర కాలనీ స్థాపకునిగా, సభ్య సమాజం కళ్ళు తెరిపించే విధంగా కారంచేడు పోరాటంలో కీలకపాత్ర పోషించార్నారు. భారతదేశంలో దళిత వాదపోరాటానికి కారంచేడు ఉద్యమం పద్మారావు చేసిన ఒక గొప్ప సంఘటనగా నిలుస్తుందన్నారు.. ఈ శతాబ్ధంలో దళిత ఉద్యమానికి, ఉద్యమ సాహిత్యానికి దశదిశ నిర్ణయించిన మహా నాయకుడుగా అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు.. అలాగే తెలుగు సాహిత్యంలో దళిత ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తూ, ఈ దేశ భూమిపుత్రలు, మూలనివాసులు, అంటరానివారి బాషా, సంస్కృతులను, స్త్రీల మనోభావాలను దెబ్బతీసేవారిపై పోరాటం చేసే సాహిత్యం ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించారని తెలిపారు. నేటి రోజుల్లో ప్రజలను జాగృతం చేసిన వారిలో పద్మారావు ముందువరుసలో ఉంటారని, దళితుల ఆత్మగౌరవ పోరాటాలకు నాందిపలికిన ఆయన అంబేద్కర్ , బుద్దుని బోదనలతో ఆత్మ గౌరవ స్వరాన్ని వినిపించారని అన్నారు.

## యం.యస్సీ ఫారెస్ట్రీ బ్రోచర్ ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై28, ప్రభాతవార్త: వర్సిటీలో నూతనంగా ప్రారంభించిన యం.ఎస్సీ ఫారెస్ట్రీ కోర్సు పోస్టర్‌ను వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉన్నత ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఫారెస్ట్రీ కోర్సుకు అధిక డిమాండ్ ఉంది. దీంతో



వర్సిటీ ఫారెస్ట్రీ కోర్సును ఏర్పాటుచేసింది. ఈ కోర్సుకు సంబంధించిన బ్రోచర్‌ను వీసి ఆవిష్కరించారు. ఏపిలో ఈ కోర్సు ప్రారంభించిన తొలి వర్సిటీగా ఏఎన్‌యు నిలిచిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఫారెస్ట్రీ కోర్సును సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫారెస్ట్రీ అధికారుల సహాయ సహకారాలు తీసుకోనున్నామని అన్నారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత, విభాగం అధ్యాపకులు అమృతవల్లి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'జనసేన' ఆధ్వర్యంలో జగనన్న కాలనీల్లో సందర్శన

మేడికొండూరు, జూలై 28, ప్రభాతవార్త : మండల జనసేనపార్టీ నాయకులకు,కార్యకర్తలకు,వీర మహిళలకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పిలుపుమేరకు పేరేచర్లలోని జగనన్న కాలనీలు,ఇళ్ళ స్థలాలని సందర్శించి అక్కడున్న సమస్యలను ప్రజలందరికి తెలియజేయడానికి,మేడికొండూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10గంటలకు పేరేచర్ల సెంటర్ వద్ద నుంచి జగనన్న కాలనీలు సందర్శించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కందుల సైదయ్య శుక్రవారం తెలియజేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు గాదె వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు పాల్గొనుచున్నారు.కావున మండలంలోని ప్రతి జన సైనికుడు వీర మహిళలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సైదయ్య కోరారు.

## ఎన్నారై కళాశాలలో ఉచిత దంత వైద్యశిబిరం

మేడికొండూరు, జూలై 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని విశదల అడ్డరోడ్డు వద్దనున్న ఎన్నారై కళాశాల్లో ఉచిత దంత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథగా హ్యాపి



డెంటల్ కేర్ ప్రముఖ వైద్య నిపుణురాలు ఆఫ్రిన్ హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సౌందర్యం దంతాలపై అధారపడి ఉంటుందని,శుభ్రమైన దంతాలు వ్యక్తి ఆరోగ్యానికి దోహదపడతాయని,శరీరానికి కావలసిన శక్తి చక్కగా అందాలంటే దంతాలు ఆరోగ్యంగా ఉండాలని,ప్రతిరోజు రెండుసార్లు దంతాలను శుభ్రం చేసుకోవడం వలన దంత సమస్యలు తగ్గుతాయని ఆఫ్రిన్ అన్నారు.అనంతరం విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాసరావు,ఏవో సీతారామయ్య,రవికుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరిరావు,రాము,రెహ్మాన్,మల్లేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ట్వీట్ వాయిస్!



### ఆయన నిద్రపోయింది ఎక్కడో?

-ప్రాజెక్టుల దగ్గరే నిద్రపోయా అని చంద్రబాబుగారు చెబుతున్న ఆవుకు, తోటపల్లి రిజర్వాయర్ల ఆధునీకరణ పనులు వైఎస్సార్‌గారి హయాంలోనే మొదలయ్యాయి... జగన్‌గారు వచ్చిన తర్వాతే 4టిఎంసిల ఆవుకు జలాశయం పూర్తయింది.. మధ్యలో బాబుగారు చేసింది పనుల కొనసాగింపే. మదనపల్లె బహుదా మైనర్ ప్రాజెక్టు 1978లోనే పూర్తయింది. ఈయన మరి నిద్రపోయింది ఎక్కడో, ఏ ప్రాజెక్టు వద్దో మరి!

-వి.విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు

### వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో కలెక్టర్లకు సిఎం ఆదేశం

అమరావతి, జూలై 28, ప్రభాతవార్త ప్రతినిధి: గోదావరిలో వరద ఉధృతి దృష్ట్యా గట్లకు వలంటీర్ల ద్వారా రక్షణ కల్పించనున్నారని, ప్రతి అర కిలోమీటరుకు ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేసినట్టు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సిఎం ఆదేశాలు జారీచేశారు. వర్షప్రభావం, తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సి చర్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని ఇప్పటికే ప్రభావిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు,

**గోదావరి గట్లకు వలంటీర్ల ద్వారా రక్షణ**



తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద నీటి మట్టం 49.60 అడుగులు ఉందని, రేపు భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 53.81 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోందన్నారు. కలెక్టర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వరద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో సహాయ పునరావాస కార్యక్రమాలు అత్యంత సమర్థవంతంగా సాగాలన్నారు. అధికారులు మానవీయ కోణంలో సహాయం అందించాలని అన్నారు. వరదనీరు తగ్గాక పంట నష్టం వివరాలను నమోదుచేసుకుని రైతులకు బాసటగా నిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత పారదర్శకత పద్ధతిలో ఎన్యుమరేషన్ జరగాలన్నారు.. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వీరందరికీ వైద్యం, మంచి సదుపాయాలు ఉన్నచోటకు ముందుగానే తరలించాలని ఆదేశించారు.

## మణిపూర్ సంఘటనలపై విచారణ జరపాలి



గుంటూరు విద్య, జూలై 28, ప్రభాతవార్త : శాంతికి ప్రతికగా ఉన్న భారతదేశాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన క్రైస్తవ మత ప్రజలపై దహనకాండ హత్యకాండ మానభంగాలు చేసిన వ్యవహారంలో పూర్తిస్థాయి విచారణ జరపాలని ప్రజాసంఘాల నాయకులు గోళ్ళమూడి రాజ సుందర బాబు డిమాండ్ చేశారు.మణిపూర హింసకి ప్రధాన కారకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే అని చెప్పే మణిపూర్ రాష్ట్ర బిజేపి ఎమ్మెల్యే,బిజేపి వైస్ ప్రెసిడెంట్ వారి వారి పదవులకు రాజీనామా చేయడం సాదృశ్యమని డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందర బాబు అన్నారు.డాక్టర్ అంబేద్కర్ భవన్‌లో పలువురు ప్రజాసంఘాల నాయకులతో 30వ తేది ర్యాలీని ఉద్దేశించి గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర భంగా మోడీకి వ్యతిరేకంగా జూలై 30న ర్యాలీని ఆగస్టు 6వ తేదికి చలో ఢిల్లీ కార్యక్రమాలను గురించి నినాదాలు చేశారు.కార్యక్రమంలో తిప్పాబత్తిని గోవింద్,ఎసీ స,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి,కట్టా దీనరాజు,మాలమహానాడు విభజన విభాగం అధ్యక్షులు స్వప్నా మాలమహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు,సౌజన్య గుంటూరు నగర అధ్యక్షులు,డేవిడ్ రాయపూడి మరియదాస్,విలియమ్స్ ,క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## సైన్సు ప్రాజెక్టుల పరంగా జిల్లా జాతీయస్థాయిలో ఉండాలి

గుంటూరు విద్య, జూలై 28, ప్రభాతవార్త : స్థానిక పాతబస్టాండ్‌లోని పరీక్షా భవన్‌లో గుంటూరు,తెనాలి డివిజన్‌లకు చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల ఇన్‌స్పైర్ మనాక్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి,పి.శైలజ మాట్లాడుతూ గుంటూరు జిల్లా జాతీయ స్థాయిలో పేరు పొందేవిధంగా మంచి సైన్స్ ప్రాజెక్టులను




తయారుచేయాలని,ప్రతి పాఠశాల నుంచి సైన్స్ ప్రాజెక్టు ఉండే విధంగా కృషిచేయాలని,విద్యార్థులను సైన్స్ పట్ల ఆసక్తి కలిగే విధంగా తయారు చేయాలని అన్నారు.గుంటూరు ఉప విద్యాశాఖాధికారి పి.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతోఖర్చు పెట్టి విద్యార్థులకు అందించిన బైజూస్ ట్యాబులను,పాఠశాలలకు అందించిన ఐఎఫ్‌పి ఫ్యానల్లను సమర్థవంతంగా పాఠశాల్లో వినియోగించాలని అన్నారు.కార్యక్రమంలో దివంగత రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా నివాళులరి ్పంచారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ క్రాప్స్ లైఫ్ స్టైల్ ఫర్ ఎని ్వరాన్మెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ లలితా ప్రసాద్,సభ్యులు తిరుమలేష్,జిల్లా సైన్స్ అధికారి,ఎ రవికుమార్,ఉర్దూ డిఐ ఎండి ఖాశీం,ఎన్‌జీసి కోఆర్డినేటర్ వి.రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు జిల్లా ను సైన్స్ ఎగ్జిబిషన్ పరంగా విద్యార్థులకు సైన్స్ దృక్పథాన్ని మరింతగా పెంపొందించాలని పేర్కొన్నారు.డాక్టర్ సాంబశివరావు, పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు..

## అసమాన సామాజిక సాహిత్య వైతాళికుడు డాక్టర్ కత్తి పద్మారావు

గుంటూరు కల్చరల్, జూలై 28, ప్రభాతవార్త : ప్రత్యామ్నాయ సాహిత్య,సాంస్కృతిక విజ్ఞాన సర్వస్వంలా డాక్టర్ కత్తి పద్మారావు ప్రాతినిధ్యం ప్రజ్వలిస్తుంటారని 70ఏళ్ళ ప్రాయంలో కూడా స్ఫూర్తిదాయకమైన సృజన చేస్తున్నారని అవగాహన సంస్థ సభ్యులు డాక్టర్ కత్తి పద్మారావును అభినందించారు.సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పీడిత ప్రజలపై జరుగుతున్న మారణకాండను,అందుకు కారణమైన కులవ్యవస్థ కుటీల నీతిని అంతంచేయడానికి అవసరమైన బృహత్తర చైతన్యాన్ని తెలుగు నేలమీద రగిలించిన ఉద్యమభాస్కరుడు కత్తి పద్మారావు అన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య అధ్యాపకులు జయకుమార్,ఆర్.వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

## ఉపాధిహామీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

మేడికొండూరు, జూలై 28, ప్రభాతవార్త : మండలంలోని ఉపాధిహామీ అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని మేడికొండూరు ఎంపిపి స్వప్న అన్నారు.శుక్రవారం మేడికొండూరు మండల ఎంపిపి కార్యాలయంలో తాడికొండ నియోజకవర్గ




ఇన్‌చార్జ్ కత్తెర సురేష్ కుమార్ ఆదేశాల మేరకు మేడికొండూరు మండల గ్రామస్థాయి ఉపాధి హామీ అధికారులతో ఎంపిపి సమావేశం ఏర్పాటుచేశారు.పెండింగ్‌లో ఉన్న బిల్లులను రాబట్టే విధంగా ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల గురించి తెలియజేయాలని బిల్లులు త్వరితగతిన ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిపి స్వప్న సూచించారు.ఈ సమావేశంలో ఎండివో కుంచం ప్రభాకరరావు,కిరణ్మయి,సుధీర్ మండల,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ తేజశ్వికి స్వర్ణ పతకం

గుంటూరు కల్చరల్, జూలై 28, ప్రభాతవార్త : ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టుగా సేవలందిస్తున్న డాక్టర్ జల్లేపల్లి తేజశ్వికి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ లభించింది.డిఎం కార్డియాలజీ కోర్సులో రాష్ట్రస్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచినందుకు గాను డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ స్వర్ణ పతకాన్ని అందజేసింది. .తేజశ్వి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఆమె తల్లి దండ్రులు




రామకోటేశ్వరరావు, విజయ, సోదరుడు రవితేజతో పాటు ఆమె భర్త డాక్టర్ శ్రీనివాస్ నిశాంత్ సంతోషం వ్యక్తంచేయగా పలువురు వైద్యులు అభినందనలు తెలిపారు.

## మండలంలో 8,500 మొక్కలు నాటేందుకు ప్రణాళిక




**రేపల్లె, జూలై 28, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పచ్చధనంగా ఉంచేందుకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తహశీల్దారు మల్లిఖార్జునరావు అన్నారు. శుక్రవారం స్థానిక తాలుకా కార్యాలయ ఆవరణ, పేటేరు, వేజెండ్లవారిలంక గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రీన్ బాపట్ల జిల్లాగా అభివృద్ధి పరచాలని 2లక్షల మొక్కలను జిల్లా వ్యాప్_ంగా నాటేందుకు కలెక్టర్ ప్రణాళికను సిద్ధం చేశారన్నారు. మండలంలో 8,500 మొక్కలను నాటేందుకు మొక్కలు వచ్చాయని వాటిని ఆయా గ్రామ పంచాయితీ సర్పంచుల ద్వారా సచివాలయ సిబ్బంది ద్వారా మొక్కలు నాటుతున్నామన్నారు. తాలుకా ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలను పెంచటం వలన వాతావరణంలో సమతుల్యత ఏర్పడి సకాలంలో వర్షాలు పడతాయని తద్వారా పంటలు పండుతాయన్నారు. మొక్కలు విడుదల చేసే ఆక్సిజన్ వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియచేశారు. ఎవరైతే మొక్క నాటుతున్నారో వారు మొక్క బ్రతికి పెద్దదయ్యే వరకు పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మల్లిఖార్జునరావు, తహశీల్దారు కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, సెబ్ కార్యాలయం, ఐసిడియస్ కార్యాలయ సిబ్బంది మొక్కలు నాటారు.

## చర్చి నిర్మాణానికి రూ.10వేలు ఆర్థిక సహాయం

**రేపల్లె, జూలై 28, ప్రభాతవార్త :** తమ కుమార్తె జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఇంగుపాలెం గ్రామ పంచాయితీ శివారు నన్నెపాముల హరిజనవాడలోని నిర్మిస్తున్న చర్చికి రూ.10వేలను ఆర్థిక సహాయాన్ని తహశీల్దారు మల్లిఖార్జునరావు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న చరీ ్చ వలన ఆ గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరికి దైవభక్తి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వై.బుచ్చిరావు, రాములమ్మ, జయరావు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## వినర్చర్ ఐటతో గుప్తా, చంద్రకళ కళాశాలల అవగాహన ఒప్పందం



**తెనాలి, జూలై 28, ప్రభాత వార్త :** పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పట్టణానికి చెందిన వినర్చర్ ఐటి సంస్థ ప్రణాళికా బద్ధంగా తమ కార్యచరణను రూపుదిద్దుకుంటుందని అందులో భాగంగానే గుప్తా డిగ్రీ కళాశాల, చంద్రకళ పిజి కళాశాలతో ఒప్పందానికి వచ్చినట్లు ఆ సంస్థ డైరెక్టర్ వి.సంపూర్ణకుమార్ తెలిపారు. శుక్రవారం గుప్తా డిగ్రీ కళాశాలలో కుదిరిన ఒప్పందం నేపధ్యంలో వివరాలను వెల్లడించారు. విద్యార్థులకు ఐటీ రంగాల్లో మెరుగైన శిక్షణతో పాటు ఆకర్షణీయమైన వార్షిక వేతనంతో కూడిన విద్యా అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవగాహన ఒప్పందం కార్యక్రమంలో టెక్నికల్ అండ్ సాఫ్టవేర్ విభాగాధిపతి ఎస్.అవినాష్, బిజినెస్ హెడ్ కె.రమేష్‌బాబు, కళాశాల ప్రిన్సిపల్ జె.విజయ్‌కృష్ణ, వి.నాగరాజు, అశ్విని, మేనేజర్ శ్రీనివాసరావు, బాలగోపాల్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బీఎల్‌వోలపై చర్యలు తీసుకోవాలి



**మాచర్ల, జూలై 28 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో ఓటరు వెరిఫికేషన్‌లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బీఎల్‌వోలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మాచర్ల పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ నేతలు వినతిపత్రం అందించారు. కొందరు బీఎల్‌వోలు బూత్‌లెవల్ ఏజెంట్లు లేకుండానే ఓటర్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నారన్నారు. తమ వెంట ఏజెంట్లను రావొద్దని, కేసులు నమోదవుతాయని కొందరు బీఎల్‌వోలు హెచ్చరిస్తున్నారన్నారు. ఓటరు వెరిఫికేషన్‌లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు నేరేటి వీరాస్వామి యాదవ్, దుర్గారావు, జానకి రామయ్య, అబ్బిరెడ్డి, శివారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం



**కారంపూడి, జూలై 28 ప్రభాతవార్త:** భూ ఆక్రమణ, అవినీతిపై ప్రశ్నించినందుకు వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గపు చర్య అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు భూ ఆక్రమణలు, అవినీతిని ప్రశ్నించిన టీడీపీ నేతలపై దాడులు చేసి కేసులు పెట్టడం దారుణమన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజా స్పందన చూసి వైసీపీ నాయకుల వెన్నులో వణుకు పుడుతుందన్నారు. ఓటమి భయంతో వైసీపీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లాలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆటంకాలు సృష్టించి అడ్డంకులు కల్పించాలని వైసీపీ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలన్నారు.

## నివేదికను జిల్లా అధికారులకు అందించిన విచారణ అధికారులు

### తమకు న్యాయం చేయాలని డ్వాక్రా గ్రూపు మహిళలు



**కారంపూడి, జూలై 28 ప్రభాతవార్త:** కారంపూడిలోని డ్వాక్రా గ్రూపు సభ్యులను విచారణ అధికారులు పూర్తి స్థాయిలో విచారించారు. యానిమేటరు ఉమ పరిధిలో 20 గ్రూపులు ఉండగా, సమీరా, సరస్వతి, సుల్తానా పొదుపు సంఘాలను అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ హనుమానాయక్, స్త్రీనిధి ఏజీఎం బొల్లయ్య విచారించి నివేదికను శుక్రవారం డీఆర్‌డీఏ పీడీ భాలునాయక్‌కు అందజేశారు. నివేదికను పరిశీలించిన పీడీ బాలునాయక్ యానిమేటర్ ఉమకు షోకాజు నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. యానిమేటర్ ఉమ స్త్రీనిధి రూ. 2 లక్షలు తీసుకుంటే వడ్డీ కలిపి అదనంగా రూ. 2.40 లక్షలు మూడు గ్రూపుల నుంచి కట్టించిన మాట వాస్తవమేనని అధికారుల దృష్టికి సభ్యులు తీసుకొచ్చారు. ప్రతి గ్రూపు నుంచి రూ. 19 వేలు స్త్రీ నిధి ఖాతాలో జమ అయ్యాయని, తిరిగి వారికి చెక్కుల రూపంలో అందిస్తామని ఏపీఎం శివకుమార్ తెలిపారు. పీడీ బాలునాయక్ ఆదేశాల మేరకు యానిమేటర్ ఉమపై చర్యలు తీసుకుంటామన్నారు. తమకు న్యాయం చేయాలని డ్వాక్రా మహిళలు వెలుగు అధికారులను కోరారు. ప్రభుత్వం అందించిన రుణమాఫీకి ఒక్కో సభ్యురాలి నుంచి రూ. 100 స్త్రీ నిధి లోనుకు రూ. 500 యానిమేటర్ ఉమ తీసుకుందని సమీరా డ్వాక్రా గ్రూపు లీడరు అమీనా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో పీడీ బాలునాయక్ పూర్తిస్థాయిలో పరిశీలించారు. చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

## పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి అవగాహన



**కారంపూడి, జూలై 28 ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్ గ్రామీణ ఫేజ్-2 కింద స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన కారంపూడి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మరుగుదొడ్లకు రెండో గుంత అవసరమైతే ఎన్ఆర్‌ఈజీఎస్ ద్వారా ప్రభుత్వం సాయమందిస్తుందన్నారు. అనంతరం సంపూర్ణ స్వచ్ఛత, ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగునీరు పారుదల, సంపూర్ణ పారిశుధ్యంపై ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం ఇందుకు సంబంధించిన కరపత్రాలను సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు కాశీ విశ్వనాథం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ప్రకృతి పరిరక్షణ ప్రజల బాధ్యత అని తెలిజేసే కార్యక్రమాలు ముదావహం

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్




**తెనాలి, జులై 28, ప్రభాత వార్త :** నేటి సమాజంలో మానవజీవన శైలిలో ప్లాస్టిక్ వినియోగం ఒక భాగమైన క్రమంలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగం నియంత్రించాలంటూ గేయ నృత్యరూపకాలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న వెస్ట్ బెర్రీ విద్యార్థులు, స్కూల్ యాజమన్యం అభినందనీయులని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్ బెర్రీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం పట్టణంలోని చెంచుపేట, శివాజీచౌక్ సెంటర్, పలు కూడళ్ళలో నృత్యగేయ రూపకాల ద్వారా పర్యావరణ పరిరక్షణ అంశంపై నిర్వహించిన కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ ముఖ్య అతిదిగా పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం మానవజీవనశైలిలో ఒక భాగంగా మారిందని, అయితే వాటిని సరిగా డీ కంపోస్టు చేయకపోవడం వలన పర్యావరణ సమతుల్యం లోపించి అనేక సమస్యలు వస్తున్నాయని ప్లాస్టిక్ వినియోగాన్ని అంచలంచలుగా తగ్గించుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయడంలో వెస్ట్‌బెర్రీ చిన్నారులు ఎంచుకున్న గేయ నృత్యరూపకాలు నిర్వహణ అభినందనీయమని అన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ వాడకానికి బదులుగా కాటన్ సంచులు వినియోగించాలని ప్రజలకు ఇచ్చే సందేశాన్ని ప్రశంశించారు. కార్యక్రమ సమన్వయ కర్త మృత్యుంజయ్ మాట్లాడుతూ వెస్ట్ బెర్రీ విద్యార్థులను విద్యతో పాటు సామాజిక అంశాల్లో కూడా భాగస్వామ్యం చేస్తూ సమాజంలోని సమస్యలను వారి దృష్టికి వచ్చేలా కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ప్రకృతి పరిరక్షణ వారోత్సవాలు తమ పాఠశాల ద్వారా నిర్వహిస్తున్న తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఓ ఎం.శ్రీనివాస్, ఆదినారాయణ, కో ఆర్డినేటర్ ఎన్.నాగజ్యోతి, దివ్య, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను సేకరించే ప్రజలు కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**తెనాలి, జులై 28, ప్రభాత వార్త :** మురికి వాడల్లో జీవిస్తూ రోడ్లపైన లభించే వ్యర్థాలను సేకరించి వాటి ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుని అరకొర జీవితాన్ని కొనసాగిస్తూ ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన లేకుండా మగ్గిపోతున్న అణగారిన వర్గాలు కూడా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి తమ జీవితాలను సరైన పందాలో నడిపించుకునేందుకు ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకోవాలని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం యడ్ల లింగయ్య కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న న్యాయవాది బసవయ్య మాట్లాడుతూ రోడ్ల వెంట లభించే వ్యర్థాలను పోగుచేసుకుని వాటి ద్వారా ఆదాయం సమకూర్చుకుని దుర్భర జీవితాన్ని గడుపుతున్న ప్రజలు ఊడా తమ జీవితాన్ని ఉన్నతంలో చక్కగా మలుచుకునేందుకు పలు అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఆరోగ్య విషయంలో వర్షాకాలం కావడం వల్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వారుండే నివాసాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. తీసుకునే ఆహారం కూడా వేడి వేడి ఆహారం తీసుకోవాల న్నారు. ఎఎన్ఎం సునీత మాట్లాడుతూ వర్షాకాలంలో చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. సీజనల్‌గా వచ్చే ఎటువంటి అనారోగ్య సమస్యలున్నా వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి వైద్య సేవలు పొందాలన్నారు. దళిత బహుజన రీసోర్స్ సెంటర్ సిటీ కో ఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ పిల్లందరిని విద్యాలయాలకు పంపించడం ద్వారా వారి భవిష్యత్ బాగుంటుందని, చదువు ద్వారానే మంచి స్థాయికి వెళతారని సూచించారు. అదే విధంగా చదువుకునే పిల్లలకు ప్రభుత్వం వారి తల్లిపేరిట అమ్మఒడి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, అది ఉపయోగించుకునే అవకాశం లభిస్తుందన్నారు. గర్భవతులు హాస్పటల్‌కు వెళ్ళి సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని అన్నారు. ముఖ్యంగా మధ్యపానం వల్ల ఎన్నో అనార్ధలు ఉన్నాయని, మద్యపానం చేయ కుండా కుటుంబాలను సక్రమంగా పోషించుకోవడం ద్వారా వారి జీవితాలు అభివృద్ధిలోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల లింగయ్య కాలనీలోని వేస్ట్ పిక్కర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగుల నిరసన ప్రదర్శన




**తెనాలి, జులై 28, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఉద్యమ కార్యచరణలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు 2వ రోజు అయిన శుక్రవారం కూడా భోజన విరామ సమయంలో విద్యుత్ డిఇ కార్యాలయం ఎదుట తమ ఆందోళనను వ్యక్తం చేశారు. న్యాయపరమైన కోర్కెల సాదన కొరకు దశల వారీగా తమ ఆందోళనను కొనసాగిస్తామని ఉద్యమ సంఘ నాయకులు తెలిపారు. ప్రధానంగా తెనాలి జెఏసి ఛైర్మన్ వై.రాజు, కార్యదర్శి టి.వి.సుధీర్, కన్వీనర్ ఆర్.మోహనరావు నిరసన కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా తమ డిమాండ్స్‌ను నిరసన కారులు వ్యక్తం చేశారు. తమ డిమాండ్స్ సాధన కోసం ఈనెల 20వ తేదిన మెమోరాండం ఇచ్చినప్పటికి ఎటువంటి స్పందన లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. న్యాయపరమైన తమ డిమాండ్స్‌ను పరిష్కరించకుంటే ఆగస్టు 10నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్ళడం తధ్యమని నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఆటో వాహనదారులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు

**తెనాలి, జులై 28, ప్రభాత వార్త :** ఆటో వాహనదారులు నిబంధనలకు లోబడి తమ విధి నిర్వహణలో కొనసాగించాలని నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆటో నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని తెనాలి ట్రాఫిక్ ఎస్సై జోగి శ్రీనివాసరావు హెచ్చరించారు. డిఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం విఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కాలేజీ వంతెన వద్ద ఆటో డ్రైవర్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆటోలలో టేపురీ కార్డులు వినియోగించరాదని, ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు వెనుక వచ్చే వాహనాలకు టేపురీకార్డులు ధ్వని కాలుష్యంతో ఇబ్బందులు ఏర్పడతాయని ఆ క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ఆట్లో టేపురీకార్డులు వినియోగించరాదన్నారు. నిబంధనలకు లోబడి ఆటలో ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. ఆటో నడిపే డ్రైవర్‌కు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సుతో పాటుగా బండికి సంబంధించిన పత్రాలు అన్ని బండిలోనే ఉంచుకోవాలన్నారు. ఆటో ఓనర్లు, డ్రైవర్లు వారి బళ్ళకు విధిగా నెంబరు ప్లేటు కనబడే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెద్ద అక్షరాలతో నెంబరు ప్లేట్లు ఉండాలన్నారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అప్పగించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రతి రోజు ఉంటుందని, పట్టణంలోని ఆటో డ్రైవర్లు, ఆటో ఓనర్లు స్వచ్ఛందంగా తమ ఆటోలలోని టేపురీ కార్డులు, సౌండ్‌బాక్సులు తొలగించాలన్నారు. అలా తొలగించని పక్షంలో లోకల్ పోలీసుల సహయంతో ట్రాఫిక్ పోలీసులే తొలగించడం జరుగుతుందన్నారు.

## నేడు కుల నిర్మూలనా దినోత్సవం

**పొన్నూరు, జూలై 28, ప్రభాతవార్త:** మహాకవి, అభినవ అంబేద్కర్ డాక్టర్ కత్తి పద్మారావు 70ఏళ్ళ జన్మదినోత్సవాన్ని కుల నిర్మూలనా దినోత్సవంగా జరుపుకునేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పాత పొన్నూరులోని లుంబినీవనంలోని అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10గంటలకు జరిగే వేడుకల్లో వివిధ కవుల, వక్తల ఉపన్యాసాలు, ఆధునికాంధ్ర రాజకీయాలు పుస్తకావిష్కరణతోపాటు వివిధ పుస్తకాల ఆవిష్కరణ కూడా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేరుగ నాగార్జున, డిజిపి పివి సునీల్‌కుమార్, ఎపిడిఎంఎస్ లీగల్‌సెల్ కన్వీనర్ పిల్లి విద్యాసాగర్ తదితరులు పాల్గొంటారన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

### - మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



**కొల్లిపర, జూలై 28, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత, అనాలోచిత నిర్ణయాలు, చేతకాని తనంతో రైతులు పెద్ద ఎత్తున నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని తూములూరు గ్రామంలో వరద నీటిలో మునిగిపోయిన వరి వెద నాట్లను ఆయన పరిశీలించారు. ప్రభుత్వానికి ముందుకు చూపు లేకపోవడంతో రైతులు వేసిన నాట్లను నష్టపోవాల్సి వచ్చిందన్నారు. సకాలంలో పంట, మురుగునీటి కాలువలను ఆధునీకరించకపోవడం వల్లే మురుగు సక్రమంగా పారుదలకాక వరద నీటితో పంట పొలాలు తటాకాలుగా మారాయన్నారు. ఈ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్తూ రైతులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వకపోగా సకాలంలో కాలువలకు మరమ్మత్తులు చేయకపోవడంతో రైతులు నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. మండలంలో కాల్వల మరమ్మత్తులకు రూ.65లక్షలు కేటాయించి, మూడు రోజుల్లో అభివృద్ధి పనులను ముగించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వారికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు, సాగుకు అయ్యే ఖర్చును ఇవ్వాలని ఆలపాటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, ఆళ్ళ వీరారెడ్డి, కొల్లి కోటిరెడ్డి, ఆరిమండ వెంకటరెడ్డి, కోటా మార్కండేయులు, వెంకటరెడ్డి, విస్సారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన శ్రీనివాసులకు ఘన సన్మానం



**కొల్లిపర, జూలై 28, ప్రభాతవార్త:** కొల్లిపర మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విశేష సేవలందించిన శ్రీనివాసులుకు డిఎల్‌డివోగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొల్లిపర పాలకేంద్రంలో ఏర్పాట్లు చేసిన శ్రీనివాసుల అభినందన సత్కార సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఉద్యోగాన్ని ఉద్యోగంగా కాకుండా ప్రజలకు సేవ చేసే విధంగా విధుల్లో పూర్తిగా లీనమై పనిచేస్తే ఉత్తమ అవార్డులు, సత్కారాలు వస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని, అందుకు ఉదాహరణే డిఎల్‌డివోగా పదోన్నతి పొందిన శ్రీనివాసులని చెప్పారు. శ్రీనివాసులు ఎక్కడ ఉద్యోగ విధులు నిర్వహించిన ఆ ప్రాంతంలోని ప్రజల మన్ననలతోపాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా అందుకొంటారన్నారు. శ్రీనివాసులు ఉద్యోగాన్ని బాధ్యతగా భావించి ఎంతో మంది సేవలందించారన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికిఅమలు చేస్తున్న పథకాలను అర్హులకు చేర్చడంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, తహశీల్దార్ నాంచారయ్య, ఏఓ వెంకట్రావు, సర్పంచి పిల్లి రాధిక, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూదనరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, ఆరిగ చంద్రశేఖరరెడ్డి, మాజీ ఎంపిటీసి భీమవరపు సంజీవరెడ్డి ఉపసర్పంచులు అవుతు కృష్ణారెడ్డి, మర్రెడ్డి బ్రాహ్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంఘీభావ శాంతి ర్యాలీని విజయవంతం చేయండి



**పొన్నూరు, జూలై 28, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన పట్టణంలో జరిగే మణిపూర్ క్రైస్తవులకు సంఘీభావ శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని ఫాస్టర్ పౌలస్ కోరారు. మణిపూర్‌లో క్రైస్తవులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న పాశవిక మారణ కాండను ఖండించాలని కోరారు. భారతదేశం అనేక మతాలు, కులాలు, సంస్కృతులు, ఆహార అలవాట్లు కలిగి, 140కోట్ల మంది ప్రజలు సోదరభావంతోకలిసి జీవిస్తున్నారన్నారు. కొన్ని రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చాక దళిత, గిరిజన, ముస్లీం, క్రైస్తవ మతాల ప్రజలపై మతోన్మాద దాడులు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. 30వ తేదీ జరిగే శాంతి ర్యాలీలో అన్ని వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫాస్టర్ మోజెష్ చౌదరి, ఫాస్టర్ నాని పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు నరేంద్ర పరామర్శ




**పొన్నూరు, జూలై 28, ప్రభాతవార్త:** పట్టణంలోని పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శుక్రవారం పరామర్శించారు. నాలుగవ వార్డుకు చెందిన షేక్ మహబూబ్ బాషా తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని నరేంద్రకుమార్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. 30వ వార్డుకు చెందిన మార్బుల్ మేస్త్రి నాగరాజు సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాలుగవ వార్డుకు చెందిన సయ్యద్ షఫీ, షేక్ వలిభాషాలను, 26వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు సలాంను, 29వ వార్డుకు చెందిన జమాల్ తండ్రి కరీముల్లాను పరామర్శించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అదే విధంగా హజ్‌యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన ముస్లిం మత పెద్దలను కలిశారు. నరేంద్రకుమార్ వెంట పఠాన్ ఫిరోజ్‌ఖాన్, అహ్మద్‌ఖాన్, యరసాని శ్రీరామమూర్తి, బాబ్జి, కరీముల్లా బాజి, బండ్లమూడి బాబూరావు, గాలిబ్‌ఖాన్, సుభాని, పండు, సోంబాబు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, లక్ష్మీనారాయణ చౌదరి, చలంశెట్టి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి ఆదాయం రూ.16.87లక్షలు



**పొన్నూరు, జూలై 28, ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారికి భక్తులకు సమర్పించిన కానుకల రూపంలో రూ.16,87,009ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ చెప్పారు. స్థానిక దేవాలయ ప్రాంగణంలో దేవాలయంలోని మొత్తం హుండీలను తెరచి కానుకలను లెక్కించారు. మూడు నెలల 22రోజులకు ఈ మొత్తం ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ పర్యవేక్షించారు. కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తాం



**పొన్నూరు, జూలై 28, ప్రభాతవార్త:** దళిత, క్రైస్తవుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఫాదర్ మద్దు బాలస్వామి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన తర్వాత తొలిసారిగా మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావుతో పొన్నూరులో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. పొన్నూరు ప్రాంతంలోని దళిత క్రైస్తవుల సమస్యలు తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నిడుబ్రోలు అంబేద్కర్ నగర్‌లోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న, అస్వస్థతకు గురయిన బొల్లెద్దు మౌలిస్ కుమారుడు బొల్లెద్దు బెన్‌హర్‌ను పరామర్శించారు. ఈ నెల 30వ తేదీన పొన్నూరులో మణిపూర్ క్రైస్తవుల కోసం జరుగు శాంతి ర్యాలీ విజయవంతం చేసేందుకు పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, క్రైస్తవులు, ముస్లీం మైనార్టీలపై జరుగుతున్న దాడుల పట్ల ఫాదర్ బాలస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల అమలు కోసం, దళితులు, గిరిజనులు, క్రైస్తవులు, ముస్లీంలు సంఘటితంగా ఉద్యమించాలని బాలస్వామి పిలుపునిచ్చారు. ఫాదర్ బాలస్వామి, ఫాదర్ జ్యోతిరాజులను మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కిదాసు జోసఫ్, నరేంద్ర సుధాకర్, కోంద్రు సుధాకర్, వేముల బాబు డేనియల్, ఫాస్టర్ నరేంద్ర మాధవ్, కత్తి కిరణ్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం : మంత్రి అంబటి



**సత్తెనపల్లి, జూలై 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామ సమీపంలోని 167 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన షేక్.షకూర్, షేక్.బాషా మృతదేహాలను రాష్ట్ర జల వనరులశాఖామంత్రి అంబటి రాంబాబు సందర్శించి నివాళులర్పించారు. వారి నివాసాలకు వెళ్ళి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బంధువులను అడిగి ప్రమాద సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్.నాగూర్‌మీరాన్, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రాజుపాలెం, జూలై 28 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ వెంకట కృష్ణకుమార్ సూచించారు. రాజుపాలెం మండలంలోని చౌటపాపాయపాలెం పునరావాస కేంద్రంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట కృష్ణకుమార్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాంలో 84 మందికి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచిన నీటిని వడకట్టుకొని త్రాగాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్ళి పిల్లలకు పరీక్షలు నిర్వహించి తక్కువ బరువుతో ఉన్న వారిని గుర్తించి వారికి ప్రత్యేకంగా పౌష్టికాహారం అందజేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం గ్రామంలోని బాలింతల ఇళ్లకు వెళ్ళి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అదే విధంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వారి గృహాలకు వెళ్ళి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ గ్లోరీ, సిహెచ్‌ఓ హన్నాకుమారి, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు



**పెదకూరపాడు, జూలై 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో భక్తులచే అన్నపూర్ణాదేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నుదురుపాటి హనుమంతశర్మ భక్తులచే పూజలు నిర్వహించారు. ఉదయం మహిళా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి జలబిందెలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామం భక్తి శ్రద్ధలతో పఠన చేసి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, పరిసర ప్రాంతాల నుండి భక్తులు శ్రీ అన్నపూర్ణేశ్వరి కాశేశ్వరస్వామికి కృపకు పాత్రులు అయ్యారు.

## ఆరోగ్యకరమైన వరినారు పెంచాలి

**క్రోసూరు, జూలై 28 ప్రభాతవార్త :** రైతులు తమ పొలాల్లో ఆరోగ్యవంతమైన వరినారును పెంచాలని వ్యవసాయ అధికారి కె.వేణుగోపాల్ అన్నారు. వరిపంట సాగులో నారు పెంచడం చాలా ముఖ్యమైందన్నారు. ఆరోగ్యవంతమైన వరినారు పెంచడం వలన రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ము చేయాలని, నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నారుమడి ఆకు పూర్తిగా పురి విచ్చుకునేవరకు ఆరు తడులు ఇచ్చి తర్వాత పలుచగా నీరు పెట్టాలన్నారు. భూమిలో జింకు లోపం ఉంటే లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని కలిపి పిచికారి చేయాలన్నారు. నారు తీయడానికి ఏడు రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రాముల కార్బోఫ్యూజన్ గుళికలు తక్కువ నీటిలో వేయాలన్నారు. ఈ విధంగా వరినారుని ఆరోగ్యవంతంగా పెంచితే రైతులు లాభాలు ఆర్జించవచ్చని వేణుగోపాల్ తెలియజేశారు.

## డబల్ రోడ్డు వేయాలని వాహనదారుల విజ్ఞప్తి



**పెదకూరపాడు, జూలై 28 ప్రభాతవార్త :** పెదకూరపాడు నుంచి సిరిపురం వరకు సింగిల్ రోడ్డుతో అవస్థలు పడుతున్నామని డబల్ రోడ్డు వేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు. రోజు నిత్యం గుంటూరు వెళ్లాలంటే వాహన రద్దీతో ఎదురు వచ్చే వాహనాలను దాటాలంటే ప్రమాదం పొంచి ఉందని రోడ్డుకి ఇరువైపులా గుంతలు ఉండటంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు తెలిపారు. ఆర్‌అండ్‌బిశాఖ అధికారులు డబల్ రోడ్డు వేయాలని కోరారు.

## ఉల్లంను మర్యాదపూర్వకంగా కలిసిన కన్నా

**సత్తెనపల్లి, జూలై 28 ప్రభాతవార్త :** సీనియర్ న్యాయవాది ఉల్లం శేషగిరిరావును వారి గృహంలో శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు ముచ్చటించారు.

## అమరావతి - బెల్లంకొండ రోడ్డు పనుల పరిశీలన



**అమరావతి, జూలై 28 ప్రభాతవార్త :** అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులను ఆదేశించారు. అమరావతి మండలం మల్లాది వద్ద జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన

**నరసరావుపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త :** స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో శుక్రవారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, దిశ డిఎస్పీ యు.రవిచంద్ర సూచనల మేరకు విద్యార్థినులకు సి.ఐ. సుభాషిణి ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు క్రమశిక్షణ, మంచి ఆలోచనలతో ఉండాలన్నారు. చదువుతో పాటు సంస్కారం ఉండాలన్నారు. మహిళలు, విద్యార్థినులు సెల్‌ఫోన్, సామాజిక సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు. అవసరం లేని విషయాలను చూడవద్దన్నారు. వేధింపులకు గురి చేస్తే తక్షణమే దిశ పోలీస్‌స్టేషన్‌లో ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. చట్టాలను అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా సి.ఐ. సుభాషిణి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. సుబ్బారావుతో పాటు దిశ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్ర



**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అదనపు ఎస్పీగా శుక్రవారం ఆర్.రాఘవేంద్ర బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అదనపు ఎస్పీ రాఘవేంద్ర మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కొరకు కృషి చేస్తానని తెలిపారు. కాగా 2012లో రాఘవేంద్ర డిఎస్పీగా విశాఖ జిల్లాలోనూ, కడప జిల్లాలోనూ, 2023లో అదనపు ఎస్పీగానూ సేవలందించారు. సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లాకు ఆయన అదనపు ఎస్పీగా బదిలీపై వచ్చారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఆటోనగర్ ఏర్పాటుపై కలెక్టర్, ఎమ్మెల్యే స్థల పరిశీలన



**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆటోనగర్‌కు సంబంధించి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్థల పరిశీలన చేశారు. మండలంలోని కేసానుపల్లి వద్ద ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని వారు పరిశీలించారు. మైనర్ ఇరిగేషన్ కాలువ, హైటెన్షన్ విద్యుత్ వైర్ల అంశాలపై వారు ఆయాశాఖల అధికారులతో మాట్లాడారు. ఆటోనగర్ ఏర్పాటుకు సంబంధించి సాధ్యమైనంత త్వరగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాలిచ్చారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేసానుపల్లి గ్రామంలోని చిలకలూరిపేటరోడ్డులో ఆటోనగర్ స్థలం పరిశీలన చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పెదతురకపాలెం గ్రామంలో గిరిజన, మైనార్టీ పాఠశాలలకు సంబంధించి భవన నిర్మాణాలను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. కలెక్టర్‌తో పాటు తహాశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, ఇతరశాఖల అధికారులు ఉన్నారని తెలియజేశారు. ఎల్‌కేజీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినీ విద్యార్థుల కొరకు తరగతి గదులను, బాలికల వసతి గృహాలను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. అదే విధంగా కాలనీలు నిర్మాణంలో ఉన్నా చర్చిని స్వయంగా పరిశీలించామన్నారు. సాధ్యమైనంత త్వరగా భవనాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాసు బ్రహ్మానందరెడ్డి 114వ జయంతి కార్యక్రమం



**నరసరావుపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కాసు బ్రహ్మానందరెడ్డి 114వ జయంతిని స్థానిక పల్నాడు బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తం, డైరెక్టర్ కంచర్ల నరేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.నాగిరెడ్డి, ప్రముఖులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, చల్లా నారపరెడ్డి, యన్నం వెంకట నర్సిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రహ్మానందరెడ్డి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్లానింగ్ కమీషన్ ఛైర్మన్‌గా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అదే విధంగా రాష్ట్రానికి, ప్రధానంగా పల్నాడు జిల్లాకి, ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఆయన సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు.

## వినుకొండ నియోజకవర్గంలో టిడిపి పై దాడులు శోచనీయం



**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :** వినుకొండ నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు శోచనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. వినుకొండలో అధికారపార్టీ ముందస్తు కుట్రతోనే టిడిపి వారిపై దాడి చేయడం జరిగిందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని అక్కడి అధికారపార్టీ నాయకులు రెచ్చిపోయారని, రాళ్లు, కర్రలతో దాడి చేశారన్నారు. సాక్ష్యాత్తు అక్కడి ఎమ్మెల్యే దాడులకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై దాడికి పాల్పడటం అన్యాయమన్నారు. నియోజకవర్గంలో అన్యాయాలు, అక్రమాలపై తెలుగుదేశం స్పందించడంతో వారు భరించలేకపోతున్నారని తెలిపారు. ముందుగానే సిద్ధం చేసుకున్న రాళ్ళు, కర్రలతో బహిరంగంగా దాడులకు పాల్పడ్డారని తెలిపారు. ఆగస్టు 1వతేదీ నుండి వినుకొండ నియోజకవర్గంలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను విఫలం చేసేందుకు, అడ్డుకునేందుకు వైకాపా కుట్రకు తెర లేపిందన్నారు. పల్నాడు జిల్లాలో తమ యువ నాయకులు నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేస్తామని టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా సాగుతుంది



**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా సాగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఒంగోలు సమీపంలోని సంతమాగులూరు గ్రామం వద్ద నుండి సాగుతున్న లోకేష్ పాదయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా యువ నాయకుడు లోకేష్‌తో పల్నాడు జిల్లా పర్యటనకు సంబంధించి వివిధ అంశాలను మాట్లాడామన్నారు. అదే విధంగా ఇటీవల కాలంలో నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాలలో జరిగిన అధికారపార్టీ దాడులను ఆయన దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ధైర్యంగా పార్టీ శ్రేణులు నిలబడాలని, అధికారపార్టీ దాడులపై స్పందించాలని నారా లోకేష్ తమకు సూచించారని జి.వి.ఆంజనేయులు తెలియజేశారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో పాదయాత్రను విజయవంతం చేసేందుకు అన్ని విధాలా కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. సాధ్యమైనంత వరకు పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో తమ నాయకుడు లోకేష్ పాదయాత్ర ఉండే విధంగా ప్రణాళికలను రూపొందించామని పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు ఉన్నారు.

## లింగంగుంట్లలో మొక్కలు నాటిన జిల్లా అధికారులు

**నకరికల్లు, జూలై 28 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో జిల్లా అధికారులు శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో అమృతసరోవర్ చెరువు వద్ద ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుస్మితరెడ్డి, కలెక్టర్ సతీమని ఎల్.లక్ష్మి, జేసి సతీమణి భాగ్యలక్ష్మి, సుభాషిణి, రూపా, ఇందిరా ప్రియదర్శిని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కార్యాలయం నుండి ఏపిడిఓ ప్రతాప్, బూసిరెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి కె.వి.శివప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనలపై కేంద్రం స్పందించి కఠినచర్యలు తీసుకోవాలి



**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :** మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనలపై తక్షణమే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ముస్లిం మైనార్టీ, ఎస్.సి, ఎస్.టి, బిసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఆ రాష్ట్రంలో దారుణాలు జరిగి నెలలు గడుస్తున్నా కేంద్రం స్పష్టమైన వైఖరి తీసుకోలేదన్నారు. కనీసం అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సైతం నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. దాడులకు వ్యతిరేకంగా నరసరావుపేటలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషమన్నారు. మణిపూర్‌లో శాంతిభద్రతలను కాపాడాలన్నారు. కేంద్రం స్పష్టమైన వైఖరి తీసుకొని రెండు వర్గాల వారితో మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అల్లర్లను తగ్గించే అన్ని రకాల చర్యలను ప్రభుత్వాలు తీసుకోవాలని తెలిపారు. బాధితులకు అండగా నిలిచేందుకు తాము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని ఈసందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మస్తాన్‌వలి, మౌలాలి, గోదా జాన్‌పాల్, కాకుమాను సదాశివారెడ్డి, సుజాతపాల్, కందుల ఎజ్రా, మల్లెల అశోక్, పూనూరి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొల్లాపై టీడీపీ దాడి దుర్మార్గం

### మంత్రి అంబటి రాంబాబు



**వినుకొండ,జులై28,ప్రభాతవార్త:** వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై తెదేపా మాజీ ఎమ్మెల్యే జీ.వీ అనుచరులు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం వినుకొండకు వచ్చిన మంత్రి ఎమ్మెల్యే బొల్లాను పరామర్శించి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారం కోసం చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా హింసను ప్రోత్సహించేందుకు కుట్ర పన్నారని అందుకు వినుకొండ ఘటనే నిదర్శనమన్నారు. సుమారు 2 గంటల పాటు ఎమ్మెల్యే బొల్లా కారును తెదేపా అల్లరిమూకలు ముట్టడించి దాడి చేయడాన్ని ఖండించారు. ఘటనలో శావల్యాపురం నాయకులు అంకారావు, ఎమ్మెల్యే గన్‌మెన్ తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే వినుకొండను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేక అక్రమ మట్టి తరలింపు అంటూ అవాస్తవాలు తెదేపా ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే బొల్లా ఫాంలోకి జీ.వీ అనుచరులతో ప్రవేశించడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా ప్రవర్తించిన తెదేపా నాయకులుపై పోలీసులు కేసులు నమోదు చేస్తే అక్రమ కేసులు అంటూ అనుమతులు లేకుండా ర్యాలీ చేయడం గొడవలు ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునావృతం అయితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అలాగే ఇటీవల చంద్రబాబు సీఎం జగన్‌పై చేస్తున్న విమర్శలపై మంత్రి స్పందించారు. పోలవరంకు పట్టిన శని జగన్ అని విమర్శిస్తున్న చంద్రబాబు ఏపీకి పట్టిన శని అని విమర్శించారు. చంద్రబాబు హయాంలో ప్రజలు కరువు కాటకాలతో విలవిలలాడారని మరళా ప్రజలు ఆ శనికి కోరుకోవడం లేదన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందితే తానే నిర్మిస్తానని చెప్పి కేంద్రం నుంచి అనుమతులు తీసుకొని చంద్రబాబు నాశనం చేశారన్నారు. పోలవరం ఆలోచన దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిదని ఆయనే శంకుస్థాపన చేశారని చంద్రబాబు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో వైకాపా బలంగా ఉందని మరళా సీఎంగా జగన్ గెలుస్తారని చెప్పారు. సమావేశంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత రత్తయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు



**వినుకొండ,జులై28,ప్రభాతవార్త:** ప్రముఖ విద్యావేత్త, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన సందర్భంగా వైకాపా రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావులు ఆయన్ను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## లోకేష్‌తో పల్నాడు జిల్లా తెదేపా నాయకులు సమావేశం



**వినుకొండ,జులై28,ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆగస్టు మొదటి వారంలో పల్నాడు జిల్లా వినుకొండలో జరగనుంది. ఈ మేరకు విధి విధానాలు రూట్‌మ్యాప్ కొరకు జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు, గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు ఇన్‌చార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్, మాచర్ల ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి తదితర నేతలు ఒంగోలులో లోకేష్‌బాబుతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

## తెదేపా నాయకులుపై కేసు నమోదు

**వినుకొండ,జులై28,ప్రభాతవార్త:** పట్టణంలో వైకాపా, తెదేపా ఇరు వర్గాల మధ్య జరిగిన పరస్పర దాడి ఘటనలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గన్‌మెన్ షేక్ నబిసాహెబ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 10 మంది తెదేపా నాయకులతోపాటు మరికొంతమంది కార్యకర్తలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ సాంబశివరావు తెలిపారు.

## ఆగస్టు 10న శాంతి ర్యాలీ

**వినుకొండ,జులై28,ప్రభాతవార్త:** స్థానిక యేసయ్యపురంలోని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు ఎంఆర్ రోషన్‌కుమార్ చర్చిలో నియోజకవర్గ ట్రెజరర్ జే బుజ్జిబాబు అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం శుక్రవారం జరిగింది. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, క్రిస్టియన్ సంఘాలు పాల్గొన్నాయి. మణిపూర్ రాష్ట్రంలోని హింసకాండకు వ్యతిరేకంగా ఆగస్టు 10న నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బిఎస్సీ, సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కెళ్ళపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం



**నూజెండ్ల,జులై28,ప్రభాతవార్త:** మండలంలోని ముక్కెళ్ళపాడు గ్రామంలో జగనన్న సురక్ష గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో వీరభద్రాచారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం 11 రకాల పౌర సర్వీసులను ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సింగంశెట్టి ప్రసాద్, గోగులపాటి పున్నారావు, ముత్తినేని సుబ్బారావు, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయి, వైస్ ఛైర్మన్ కొమ్మిరిశెట్టి రామారావు, మాజీ ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సొసైటీ ఛైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పారా వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కంచర్ల బాబు, వైకాపా సీనియర్ నాయకులు జడ్డా రామయ్య, జక్కిరెడ్డి వెంకటేశ్వర్, ఎంపిటిసి చంద్రరామకృష్ణ, వివిధ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గర్నెపూడిలో మహిళా మహాశక్తి కార్యక్రమం



**సత్తెనపల్లి, జూలై 28 ప్రభాతవార్త :** మండలంలోని గర్నెపూడిలో శుక్రవారం మహిళా మహాశక్తి కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. మహిళా శక్తి వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని పోలేరమ్మ తల్లి దేవాలయంలో, ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేశారు. అలాగే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కన్నాకు గ్రామంలోని మహిళలు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే మహిళా సంక్షేమం జరుగుతుందన్నారు. సైకో ముఖ్యమంత్రిని ప్రజలంతా సాగనంపాలన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే చేపట్టే మహిళా సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగి మహిళాశక్తి కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, ఆళ్ళ అమరేశ్వరరావు, ఆళ్ళ సాంబయ్య, వందనాదేవి, ఎ.శ్రీనివాసరావు, పురం ఆదాం, గ్రామ అధ్యక్షులు కృష్ణ, కట్ట రమేష్, జి.అప్పారావు, కె.శ్రీనివాసరావు, బత్తుల నాగేశ్వరరావు, వెంకటస్వామి, చౌటా శ్రీను, సంధ్య, లక్ష్మయ్య, అనురాధ, సుశీల, శ్రావణి, సాహిత్య, జి.వీరయ్య, టి.దాసు, రాఘవ పాల్గొన్నారు.

## మృతులకు నివాళులర్పించిన కోడెల శివరామ్



**సత్తెనపల్లి, జూలై 28 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన షేక్.షకూర్, షేక్.బాషాలు గురువారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిడిపి యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివరామ్ వారి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శివరామ్ వెంట నాయకులు సయ్యద్ పెద్ద కరిముల్లా, షేక్.మస్తాన్‌వలి, నలబోతు పాపారావు, సయ్యద్ రాంబో బుడే, సయ్యద్ గౌస్, షేక్.ఖాశిం, కొల్లు రామ మల్లేశ్వరరావు, బాదరబోయిన వెంకట్రావు, గడ్డిపర్తి కోటి పాల్గొన్నారు.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఠాకూర్‌కు అభినందనలు

**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు రాష్ట్ర బొందిలి సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌పుత్ కుటుంబాలకు చెందిన ఠాకూర్ ఉన్నత పదవిని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండటం తమకు గర్వకారణమని తెలియజేశారు. వారి కుటుంబంలో తండ్రి, సోదరుడు సైతం న్యాయమూర్తులుగా సేవలందించారని తెలియజేశారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సమితి సభ్యులు శేఖర్‌ను అభినందించిన డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :** రాష్ట్ర బ్రాహ్మణ సాధికారసమితి సభ్యులు గూడూరి శేఖర్‌ను శుక్రవారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందించారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. పార్టీ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని శేఖర్‌కు ఆదేశాలిచ్చారు. భవిష్యత్తుకు పార్టీలో కష్టపడి పని చేసి మరిన్ని ఉన్నత పదవులను శేఖర్ సాధించాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు ఆకాంక్షించారు. గూడూరి శేఖర్ మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు తనకు కల్పించిన అవకాశం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శేఖర్ తెలియజేశారు.

## పల్నాడులో యువగళం చరిత్ర సృష్టిస్తుంది

### తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివారెడ్డి



**మాచర్ల, జూలై 28 ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పల్నాడులో చరిత్ర సృష్టిస్తుందని తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు మంచి స్పందన వస్తోందని, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇది ఓర్వలేని అధికార పార్టీ నేతలు శాంతి భద్రతల సాకుతో పల్నాడులో యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. వినుకొండ పట్టణంలో వైసీపీ నేతల అరాచకాన్ని ఖండించారు. యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకే వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అరాచకం సృష్టిస్తున్నారని శివారెడ్డి ఆరోపించారు.

## 'చిరస్మరణీయుడు అబ్దుల్ కలాం'

**గుంటూరు విద్య, జూలై 28, ప్రభాతవార్త :** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపిజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పెదనందిపాడు శాఖా గ్రంధాలయంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎస్టీయు గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయాబాబు, గ్రంధాలయ నిర్వాహకులు పి.సుభాషిణి తదితరులు



పూలమాలలు వేసి ఘనంగా నివాళు లరి ్పంచారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా పూర్వ అధ్యక్షులు మోహనరావు మాట్లాడుతూ 2002-2007లో 11వ భారత రాష్ట్రపతి గా పనిచేసి దేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలో పయనింపచేసిన గొప్ప వ్యక్త డాక్టర్ అబ్దుల్ కలాం అని, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుపొంది శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మేధావి, శాస్త్రజ్ఞుడు ఏపిజే అబ్దుల్ కలాం అని ఆయన జీవితం ప్రజలందరికీ ఆదర్శనీయమని, ప్రజలందరి హృదయాల్లో ఆయన చిరస్మరణీయులుగా ఉన్నార న్నారు. విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు మాట్లాడుతూ దేశానికి గొప్ప ఆయుధాన్ని సమకూర్చి దేశ రక్షణకు ఎనలేని సేవలు అందించి దేశప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు ఏపిజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి, గేరా రామస్వామి, జి.మంజుల, ఆచారి, కొలగాని విజయ్, ఎన్ వంశీ, భార్గవ్, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా విభాగంలో పీహెచ్‌డి



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై28, ప్రభాతవార్త:** వర్సిటీలోని విద్యా విభాగంలో పీహెచ్‌డి చేసినందుకు మద్దు శ్రీనివాసుకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి తెలిపారు. స్పిరిచువల్ ఇంటెలిజెన్స్ అండ్ సైకలాజికల్ వెల్ బీయింగ్ ఆఫ్ సెకండరీ స్కూల్ టీచర్స్: ఎ స్టడీ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై శ్రీనివాసు పరిశోధన చేశారు. శ్రీనివాసుకు పర్యవేక్షకులుగా ఆచార్య టి.స్వరూపరాణి వ్యవహరించారు.

## ఉద్యోగుల సంక్షేమం కోసం రాజా నిరంతరం కృషి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై28, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఉద్యోగుల సంక్షేమానికి సూపరిటెండెంట్‌గా విధులు నిర్వహించిన బొల్లెద్దు రాజశేఖర్ నిరంతరం కృషిచేశారని వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ గుర్తుచేశారు. శుక్రవారం రాజా సంస ్మరణ సభను వికాస కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. వికాస భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన ్న వీసి మాట్లాడుతూ ఉద్యోగిగా, వికాస అధ్యక్షునిగా రాజశేఖర్ చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. అందరివాడుగా ప్రతీ ఒక్కరు రాజశేఖర్‌ను బంధుత్వంతో పిలుచుకునేవారని



అన్నారు. ఈ సభలో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణలు రాజశేఖర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సభకు వికాస అధ్యక్షులు తాడిగిరి అనీల్‌కుమార్ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు ఉద్యోగ సంఘ నాయకులు, ప్రస్తుత, పూర్వ సిఇలు నరసారెడ్డి, ఆంజనేయరెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, శివన్నారాయణ, టంకశాల వెంకటేశ్వరరావు, వికాస కార్యవర్గం, ఉద్యోగులు రాజాకు నివాళి అర్పించారు.

## ఏఎన్‌యులో గుర్రం జాషువాకు నివాళి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై28, ప్రభాతవార్త:**

వర్సిటీలో గుర్రం జాషువాకు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్, అధికారులు నివాళి అర్పించారు. జాషువా వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీసి మాట్లాడారు. జాషువా రచనలు



యువతను చైతన్యపరిచాయన్నారు. ఆయనలోని జాలితత్వం, క్షమాతత్వం, కరుణ తత్వం మానవత్వం, విశ్వనరత్వంలను ఆకలింపు చేసుకుని నేటి విద్యార్థులు ఉన్నత విలువలతో సమాజ నిర్మాణానికి కృషిచేయాలన్నారు. మహాకవిగా జాషువా చేసిన రచనలు అజరామరం అన్నారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుతూ కవికి జనన, మరణాలు ఉండవని జాషువా అందరి హృదయాలలో నిలిచిఉంటారన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి మాట్లాడుతూ జాషువా రచనలలోని సామాజిక, రాజకీయ ఆర్థిక అంశాలను పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు. తెలుగుప్రాచ్యభాషా విభాగం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, తెలుగు విభాగాధిపతి ఆచార్య ఇ.మాధవి, అధ్యాపకులు ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, డాక్టర్ పి.వాసు, డాక్టర్ లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

### పాస్‌పోర్ట్ పోయినది

పెదకూరపాడు మండలం లింగంగుంట గ్రామానికి చెందిన మేదరమెట్ల సందీప్ సత్తెనపల్లి నుంచి పెదకూరపాడు బస్సులో ప్రయాణం చేస్తున్న సమయంలో పాస్‌పోర్ట్ పోయింది. దొరికిన వారు 8464849892 నెంబర్‌కి తెలపాలని కోరారు. పాస్‌పోర్ట్ నెంబర్ 9509856 గల పాస్‌పోర్ట్ పోయిందన్నారు.

# పథకం ప్రకారమే వినుకొండలో అల్లర్లు

### వైసిపి అల్లర్లు,కేసులు ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నాం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:** వైసిసి పథకం ప్రకారమే వినుకొండలో వైసిపి గూండాలు అల ్లర్లకు పాల్పడ్డారని, వైసిపి అల్లర్లు కేసులు ఎదుర్కోవడానికి టిడిపి శ్రేణులు సిద్దంగా ఉన్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం గుంటూరు జిజిహెచ్‌లో వైసిపిదాడిలో గాయపడ్డ టిడిపి కార్యకర్తలను మాజీమంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి నేతలు జివి ఆంజనేయులు, బ్రహ్మరెడ్డి తదితరులతో కలసి ప్రత్తిపాటి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వినుకొండలో అల్లర్లు సృష్టించి దాడి చేయించే విష సంస్కృ తికి ఎమ్మెల్యే బొల్లా తెరలేపారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులను నిరోదించాల్సిన పోలీసులే వైసిపి కార్యకర్తలకు లాఠీలు ఇచ్చి సహకరిస్తారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. టిడిపి శ్రేణులపై హత్యాయత్నం కేసులు బనాయించడానికే సాక్షి ఛానెల్‌ను వినియోగించారని, అరగంటలో సంఘటనాస్థలికి సాక్షి ఛానెల్ ప్రతినిధులు, పోలీసు బలగాలు ఎలా రాగలిగాయని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పరిపాలన చేతగాక సిఎం జగన్ ప్రజాబలం కోల్పోయారని, టిడిపి నాయకులను భయభ్రాంతులకు గురిచేసేందుకే అల్లర్లు సృష్టిస్తున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రకు లభిస్తున్న అపూర్వ స్పందనతో జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని అందుకే అల్లర్లు సృష్టి ంచాలనే కు ట్రలకు తెరలేపారని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా ముందస్తు పథకం ప్రకారమే వైసిపి రౌడిమూకలు మారణాయుధాలతో వచ్చి దాడులకు పాల్పడ్డారన్నారు. టిడిపి శ్రేణులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో స్థానిక పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. పోలీసులు లేకుండా వస్తే బొల్లా సవాల్‌కు ప్రతి సవాళ్లేంటో టిడిపి శ్రేణులు చూపిస్తారని ప్రత్తిపాటి తెలిపారు. ఎమ్మెల్యే బొల్లా డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఉన్నందునే అల్లర్లు సృష్టించి లబ్ ్ధికి యత్నిస్తున్నారని అన్నారు. కాల్పులు జరిపిన సిఐపై చర్యలు తీసుకోవాలని, గొడవకు భాద్యుడైన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై కేసు నమోదు చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. అల్లర్లు సృష్టించి లోకేష్‌బాబు పాదయాత్ర అడ్డంకులు కలిగించాలనే దురుద్దేశం కనిపిస్తుందని ప్రత్తిపాటి అన్నారు. 144 సెక్షన్ పెట్టి యువగళం పాదయాత్రను అడ్డుకోవాలనే కుట్ర



స్పష్టంగా కనిపిస్తోందని, ఆంక్షలను కూడా కేవలం టిడిపికే పరిమితం చేశారన్నారు. 144వ సెక్షన్ విధించిన తరువాత నిన్న రాత్రి ఎమ్మెల్యే బొల్లా ఏ విధంగా పాదయాత్ర చేశారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే అయిన దగ్గరనుంచి బొల్లా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, విచ్చలవిడిగా దోపిడికి పాల్పడి ప్రజాబలం కోల్పోయాడని ప్రత్తిపాటి అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్దంగా ఉన్నారని, ఎన్ని అల్లర్లు సృష్టి ంచినా టిడిపి వెనుకడుగు వేయబోదని అన్నారు. వైసిపి అల్లర్లు, కేసులు ఎదుర్కొనడానికి టిడిపి సిద్దంగా ఉందని, బెయిల్ తీసుకోవడానికి కూడా సిద్దంగా లేమని స్పష్టం చేశారు. జైలుకైనా వెళతాం కానీ బెయిల్ మాత్రం తీసుకోబోమని అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పించుకోవాలని చూస్తే ప్రజలు క్షమించరని అన్నారు. త్వరగా రాక్షసపాలన అంతమై రామరాజ్యం లాంటి చంద్రన్న పాలన రావాలని, ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. జివి ఆంజనేయులకు తాము అండగా నిలుస్తామని, వైసిపి కార్యకర్తలను తరిమికొడతామని ప్రత్తిపాటి హెచ్చరించారు.

## మచిలీపట్నంలో మెడికల్ కాలేజీ పనుల పరిశీలిలన



**చిలకలూరిపేటజూలై 28, ప్రభాతవార్త:** మచిలీపట్నంలో శరవేగంగా జరుగుతున్న మెడికల్ కాలేజీ పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని శుక్రవారంపరిశీలించారు. నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు, మాజీమంత్రి పేర్ని నాని, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి యంటి కృష్ణబాబు, మరియు ఉన్నతాధికారులు పాలొ ్గన్నారు.

## రాయపాటి ఓవర్సీస్ కన్సల్టెన్సీ ప్రారంభం

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:** పట్టణంలో నేషనల్ హైవేలో ఆర్‌టిఓ కార్యాలయం ప్రక్కనే ఉన్న రాయపాటి ఓవర్సీస్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించి సీట్లు పొందిన విద్యార్థులకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ముగ్గురు విద్యార్దులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన ముగ్గురిలో ఒకరు బాంబే ఐఐటి కళాశాలలో, మరో ఇద్దరు అమెరికాలో ప్రసిద్ది చెందిన రెండు యూనివర్సిటీలలో చదువుకోవటానికి ఫీజులో 90శాతం స్కాలర్‌షిప్‌లతో చదువుకోవటానికి సీట్లు సాధించారు. కాగా ఆ ముగ్గురిని శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వారిని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,



మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు సత్కరించారు. కాగా ర్యాంకులు సాధించిన ఎ వెంకటశివరాం జాతీయస్థాయిలో 3వ ర్యాంకు సాధించి బాంబే ఐఐటిలో సీటు సంపాదించారు. అదేవిధంగా జెఈఈ మెయిన్స్‌లో 5వ ర్యాంకు సాధించిన రమావత్ గ్రేస్ ఎంజిల్, షేక్ రియాన్‌బాబులు అమెరికాలో మంచి యూనివరి ్సటీలలో అండర్ గ్రాడ్యుయేషన్ సీట్లు సాధించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ తోట బ్రహ్మస్వాములు, విద్యార్దుల తల్లిదండ్రులు, బంధువులు పాల్గొన్నారు.

## రోటరిక్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో హెపటైటీస్ పై అవగాహన

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:**

చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్యలిటిల్స్ స్కూల్‌నందు హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా విద్యార్దులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ కనుగొన్న నోబెల్ పురస్కార



గ్రహీత బ్లూమ్‌బర్గ్ చిరస్మరణీయుడని ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ వాసుదేవ అంకమ్మచౌదరి మాట్లాడుతూ లివర్ సమస్యలకు కారణమైన హెపటైటిస్ వైరస్ సోకకుండా వ్యాక్సిన్‌లు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకొని లివర్ ప్రమాదాలనుండి బయటపడాలని తెలిపారు. అదేవిధంగా హెపటైటిస్ వైరస్‌లో ఎబిసిడిఈ రకాలు ఉన్నాయని అన్నారు బి వైరస్‌కు మాత్రమే వ్యాక్సిన్లు ఉనా ్నయన్నారు. హెపటైటిస్ డే సందర్బంగా 110మంది విద్యార్దులకు, ఉపాధ్యాయులకు వ్యాక్సిన్లు వేయించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ ట్రైనర్ రొటేరియన్ తోటకూర వెంకటనారాయణ, డైరక్టర్లు ఈవి గిరీష్‌బాబు, టి వెంకటేశ్వరరావు, దేవినేని శ్రీనివాసరావు, గల్లా సాంబశివరావు, ఉప్పుటూరి ప్రసాద్, కొల్లా శివప్రసాద్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సభానంతరం క్లబ్ కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి పాల్గొని వందన సమర్పణ చేశారు.

## సాయి వికాస్ పాఠశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:** పట్టణంలోని సాయివికాస్ విద్యాసంస్థలలో శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ డి ప్రమీల విద్యార్దులను ఉద్దేశించి మాటా ్లడుతూ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం గురించి వివరించారు. భూమియెక్క సహజవాతావరణం నుంచి అంతరించిపోయే అంచున ఉన్న జంతువులను, చెట్లను రక్షించడమే ఈ పరిరక్షణ దినోత్సవం ముఖ్య



ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, చెట ్లను నాటటం, వాటిని పరిరక్షించడం, జంతువులను పరిరక్షించడం పైన విద్యార్దులకు అవగాహన కలి ్పంచారు. అనంతరం కొంత మంది విద్యార్దులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆసుప త్రిని సందర్శించి అక్కడ మొక్కలను నాటారు. అదేవిధంగా అక్కడ సిబ్బదికి మొక్కలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు కెవి లక్ష్మికుమారి, భాగ్యలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది, సాయి వికాస్ విద్యాసంస్థల డైరక్టర్లు దండా పవన్‌కుమార్, ఎన్‌వి స్వామి, డి రోజశ్రీ, కో ఆర్డినేటర్ కె హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మణిపూర్ హింసా కాండను ఆడ్డుకోవాలి

### : ముస్లిం సంఘాల నాయకులు

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో మాటలకందని హింసా కాండలు వందలమంది ప్రజల ఊచకోత, వేలాది మంది మహిళలను అత్యాచారాలకు గురిఅవ్వడం ఆందోళనకరమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మణిపూర్ అల్ల్లర్లను నిలుపుదలే చేసి శాంతి భద్రతలు



పరిరక్షించాలని ముస్లిం సంఘాల నాయకులు డిమాండ్ చేవారు. ఈ బాధితులకు సంఘీభావంగా శుక్రవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కళామందిర్ సెంటర్ వద్ద మానవహారం నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ పల్నాడుజిల్లా అధ్యక్షలు షేక్ ఫైరోజ్, కన్వీనర్ నూర్ అహ్మద్, హుడా సొసైటీ అధ్యక్షుడు అబ్బాస్‌ఖాన్, ముస్లిం సంఘాల నాయకులు సయ్యద్ బషీర్‌మేస్త్రీ, అనస్‌ఖాన్, ఆల్లాభక్షు, సిఐటియు నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, విల్సన్, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## కాపు జెఏసి మీడియా కో ఆర్డినేటర్‌గా కఠారి సుధాకర్ నియామకం



**చిలకలూరిపేట టౌన్, జూలై28, ప్రభాతవార్త:** కాపు జెఏసి చిలకలూరిపేట నియోజకవర్గ మీడియా కో ఆర్డినేటర్‌గా కఠారి సుధాకర్‌ను నియమిస్తూ జెఏసి చైర్మన్ అమ్మ శ్రీనివాసనాయుడు నియామక ఉత్తర్వులు జారీచేశారు. సుధాకర్ ఈ పదవిలో నియమించడం పట ్ల పలువురు కాపు జెఏసి నాయకులు అభినందనలు తెలియచేశారు

## నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఉదయం 8గంటలనుంచి మద్యాహ్నం రెండు గంటలవరకు విద్యుత్‌లైన్లలో మరమ్మత్తులు, సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు శుక్రవారం ట్రాన్స్‌కో డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని మురికిపూడి, తాతపూడి, రామచంద్రాపురం, పసుమర్రు, గొట్టిపాడు, మిట్టపాలెం, నాగభైరువారిపాలెం, మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాల పరిధిలోని గృహలు, ఆ పరిధిలోని వాణిజ ్య, చిన్న, భారీ పరిశ్రమలకు, వ్యవసాయినికి విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని డిఈఈ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## దుర్గి ఎస్సై బదిలీ

**దుర్గి, జూలై 28, ప్రభాతవార్త :** దుర్గి ఎస్సై కె.సతీష్ బదిలీ అయ్యారు. ఆయనను జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. అచ్చంపేట పోలీస్‌స్టేషన్ నుండి కోటప్పకొండ ఓపిలో విధులు నిర్వహిస్తున్న యం.శివను దుర్గి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

# సమస్యలను పరిష్కరించకపోతే సమావేశాలను బహిష్కరిస్తాం

**చిలకలూరిపేట, జూలై28, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో 271 పనులను ఒక్కొక్క పని లక్షరూపాయిల వంతున నామినేషన్ పద్దతిన రూ2.71 కోట్లతో చేశామని, దానికి ఆ మొత్తాన్ని నామినేషన్ వేసినవారికి చెల్లించిన వివరాలను ఆర్‌టిఐ యాక్ట్ ప్రకారం తీసుకున్నామని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో తెలిపారు. కాగా వీటిని ఏఏ వార్డులలో ఏ పనులు చేశారు. వాటికి ఎంతమొత్తం ఖర్చుచేశారో వివరాలు తెలియచేయాలని చైర్మన్‌ను, అధికారులను ప్రశ్నించారు. ఆ వివరాలన్నింటిని రెండు రోజులలో వివరంగా అందచేస్తామని శ్రీనివాసరావుకి తెలిపారు. గణపవరం రోడ్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు కాలువలు అన్ని పూడిపోయాయని, రోడ్లు దెబ్బతిన్నాయని, అదేవిధంగా పట్టణంలో కూడా ప్రధాన మురుగుకాలువలన్ని పూడిక పడిపోయి మురుగునీరు రోడ్లు పైకి వస్తున్నాయని, ఆ కారణంగా ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, వెంటనే కాలువలలో పూడికలు తీయించాలని గంగా శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈ విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గణపవరంలో



కాలువలు, రోడ్లను చైర్మన్, కమీషనర్‌తో కలిసి పరిశీలించడం జరిగిందని, వాటిని సిబ్బందితో బాగుచేయిస్తున్నామని వివరించారు. ఈ విషయంపై వారిద్దరూ వాదోపవాదనలు చేసుకున్నారు. అధికార పార్టీ కౌన్సిలర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ పట్టణంలోని విశ్వనాధ సెంటర్ వద్ద విద్యార్దుల కోసం మున్సిపాలిటి తరుపున బస్ షెల్టర్ నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో విద్యార్దులు బస్‌షెల్టర్ లేకపోవడం వలన ఆ ప్రాంతంలో షాపులముందు నుంచోవలసి వస్తుందని, ముఖ్యంగా విద్యార్దినిలు ఇనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారని తెలిపారు. త్వరలో ఆ ప్రాంతాన్ని పరిశీలించి తప్పనిసరిగా బస్‌షెల్టర్ నిర్మించేదానికి కృషిచేస్తామని, ఆ ప్రాంతాన్ని పరిశీలించమని మున్సిపల్ కమీషనర్‌కు చైర్మన్ సూచన చేశారు. పసుమర్రు లో గెలిచన అధికారపార్టీ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మాట్లాడుతూ పసుమర్రులోని సమస్యలను ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని, మా సమస్యలు తీరనప్పుడు మేము సమావేశానికి రావడం అనవసరమని, మా సమస్యలు పరిష్కరించకపోతే ఇకనుంచి సమావేశాలకు కూడా రాము అని చైర్మన్‌ను ప్రశ్నించారు. పసుమర్రు, గణపవరం గ్రామాల అభివృద్ధికి ఎక్కువ ఖర్చు చేయలేమని, అక్కడనుంచి ఆదాయం కూడా తక్కువగా వస్తుందని తెలిపారు. అలాంటప్పుడు వాటిని మున్సిపాలిటీలో చేర్చుకొని వార్డులను ఎలాట్‌చేసి వాటికి ఎన్నికలు జరపడం ఎందుకు, వాటిలో మేము గెలిచి ప్రజా సమస్యలు తీర్చలేనప్పుడు మేము కౌన్సిలర్లుగా ఎందుకు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, అలాంటప్పుడు ఈ కౌన్సిలర్ పదవులు కూడా అనవసరమని, సమావేశాలలో పాల్గొనటం కూడా అవసరం లేదని కోపంగా జాలాది సుబ్బారావు మాట్లాడారు. ఆ సమస్యలలో కొన్నింటిని వెంటనే చూడమని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి స్వంత ఆదాయాన్ని అధికారపార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పెంచుకుంటున్నారని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు సమావేశంలో అన్నారు. ఇట్లా మాట్లాడటం మంచి పద్దతి కాదని చైర్మన్ రఫాని శ్రీనివాసరావుకు తెలిపారు. సమస్యల గురించి సమావేశంలో చర్చించండి కానీ అభాండాలు వేయవద్దని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ మేనేజర్ నగీనా సుల్తానా బేగం, పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, టిపిఎఫ్ కె సునీత, మున్సిపల ఎఈలు పాల్గొన్నారు.



# మణిపూర్, అవిశ్వాసంపై చర్చకు విపక్షాల పట్టు
## వారమైనా అదే వాయిదాల పర్వం!

**న్యూఢిల్లీ, జూలై 28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలై వారమైనా ఉభయసభల్లో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు జరగడం లేదు. మణిపూర్ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్కు, అధికార పక్షం ప్రతివాదనలతో వాయిదాల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం లోక్‌సభ మొదలైన వెంటనే, అవిశ్వాస తీర్మానంపై



తక్షణమే చర్చ జరపాలని డిమాండ్‌చేస్తూ విపక్ష సభ్యులు నిరసన చేపట్టారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ఎంతో కీలకమైన ప్రశ్నోత్తరాలను అనుమతించాలని కోరుకోవడం లేదా? అని సభ్యులను ప్రశ్నించారు. ఈ సమయంలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి మాట్లాడుతూ 1978 మే 10న పెట్టిన అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ అనుమతించిన వెంటనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దీనికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బదులిస్తూ, అన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని, 10 రోజుల్లోపు అవిశ్వాసంపై ఎప్పుడైనా చర్చించవచ్చన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యుల నిరసన కొనసాగడంతో తొలుత మధ్యాహ్నం 12 గంటలకు,ఆ తర్వాత కొద్దిసేపు చర్చ అనంతరం సభను స్పీకర్ సోమవారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలోనూ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, ఎంపి డెరెక్ ఒబ్రియన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్ష పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. వారి పేర్లను చదివి వినిపించిన ధన్‌ఖడ్, దీనిపై స్వల్ప చర్చకు అంగీకరిస్తున్నానని అన్నారు. దీనిపై సభ్యులు అభిప్రాయాన్ని చెప్పాలని కోరారు. విపక్ష సభ్యులు అనేక నోటీసులు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ, ప్రశ్నోత్తరాలు కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ క్రమంలోనే తృణమూల్ నేత డెరెక్ ఒబ్రియన్ కలుగజేసుకొని, 'ఆ విషయాలు' తమకు తెలుసు'నని, విపక్షాలు ఇచ్చిన నోటీసులపై చర్చ జరగాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఒబ్రెయిన్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు. జూలై 20న వర్షాకాల సమావేశాలు మొదలైన తొలిరోజు నుంచి మణిపూర్ అంశంపై లోక్‌సభ, రాజ్యసభలు విపక్షాల నినాదాలతో హోరెత్తుతున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయడంతో పాటు ఆ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈక్రమంలోనే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇలా అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉభయసభలు మరోసారి వాయిదా పడ్డాయి.

# అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు
# ఇస్రో ముందడుగు

- పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో నాలుగో దశ మరింత కిందికి
- ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్
- అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన
- రేపే షార్ నుంచి రాకెట్ ప్రయోగం
- ఏడు సింగపూర్ ఉపగ్రహాలతో రోదసి పయనం
- నేటి ఉదయం 5 గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం



**శ్రీహరికోట (తడ), జూలై 28 ప్రభాతవార్త**

అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త పరిశోధనకు సిద్ధమైంది. ఆదివారం ఉదయం జరగనున్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇటీవల అంతరిక్షంలో వ్యర్థాల సమస్య ప్రపంచ శాస్త్రవేత్తలకు సైతం ఇబ్బంది కలిగిస్తోంది. ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత అదే ప్రాంతంలో నాలుగో దశ పరిభ్రమిస్తుండటం వల్ల లేదా ఒకచోటే ఉండటం వల్ల ఆ మార్గంలో తిరిగే ఉపగ్రహాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఫలితంగా అంతరిక్షంలోనే కొన్నిసార్లు ఢీకొనడం, ఉపగ్రహాల కాలపరిమితి ముందే తీరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీన్ని కొంత అడ్డుకునేందుకు అంతరిక్ష పరిశోధకులు కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మన పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ నాలుగో దశ పని పూర్తయిన తర్వాత కిందికి తీసుకొచ్చి భూమికి ఎటుచూసినా 300 కిలోమీటర్ల దూరంలో చేరేలా పరిశోధన చేస్తున్నారు. వృత్తాకార కక్ష్యలో ఇది ఆ స్థానంలో పరిభ్రమిస్తుంది. భూమి ఆకర్షణ శక్తికి దగ్గరగా ఉండటం వల్ల కొద్దిరోజులు తిరిగి పడిపోయే అవకాశం కూడా ఉంది. దీనివల్ల ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌లో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను వారు కోరుకున్న నిర్ణీత కక్ష్యలోకి చేర్చడం ద్వారా ఇస్రో వాణిజ్య లాభాలను ఆర్జించనుంది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 422.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువు గల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 58వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో 17వ ప్రయోగం. ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్-ఎస్ఎఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రిపగలు కూడా స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగల ఈ ఉపగ్రహం సింగపూర్ దేశానికి సుదీర్ఘకాలం సేవలు అందిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఉపగ్రహం బరువు 352 కిలోలు కాగా, దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో డిఎస్‌సార్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను ఒకే కక్ష్యలో చేరుస్తున్నారు. ఇందులో నాన్‌యంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్ ఎఎం, స్కూబ్-2 అనే ఉపగ్రహాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎలైనా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఓఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాషియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శనివారం ఉదయం ఐదు గంటలకు ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియలో రెండవ దశ, నాలుగవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. రెండవ దశలో 41 టన్నులు, నాలుగవ దశలో 1.6 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపడంతో పాటు రాకెట్‌లోని అన్ని వ్యవస్థలను సరి చూసుకొని ప్రయోగాన్ని చేపడతారు. పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లోని మొదటి దశ 139 టన్నుల ఘన ఇంధనంతో, మూడవ దశ 7.65 టన్నుల ఘన ఇంధనంతో ఇప్పటికే నింపి ఉన్నారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు కలిగి ఉంది. ప్రయోగం జరిగిన తర్వాత 535 సెకన్ల వ్యవధిలో ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఇస్రో ప్రయోగిస్తున్న ఈ రాకెట్ పూర్తిగా కమర్షియల్ అయినప్పటికీ మన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పడానికి డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తోంది. ఈ పరిశోధనలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు విజయం సాధించాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 52

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 52 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,486కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,116మంది కోలుకోగా 1455 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,109కి చేరగా, 80,21,487మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,099కి చేరింది. అందులో 68,34,141మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు.

# 19 సంవత్సరాల తరువాత మొదటి సారి ఓ మహిళకు సింగపూర్‌లో ఉరిశిక్ష అమలు!

**సింగపూర్, జులై 28:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఓ మహిళను సింగపూర్ ఉరితీసింది. స్థానికంగా ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం దాదాపు 20 ఏళ్లలో ఇది తొలిసారి కావడం గమనార్హం. ఈ విషయంలో హక్కుల సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ ప్రభుత్వం ఈ శిక్షను అమలు చేసింది. సారిదేవి దామని (45)కి విధించిన ఉరిశిక్ష శుక్రవారం అమలయింది అని సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో ఓ ప్రకటనలో తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. నేరారోపణలు, శిక్షకు వ్యతిరేకంగా ఆమె అప్పీల్ చేసుకున్నప్పటికీ 2022 అక్టోబర్‌లో కోర్టు దాన్ని కొట్టివేసింది. అధ్యక్షుడు సైతం ఆమె క్షమాభిక్ష అభ్యర్థనను తిరస్కరించారు. అంతకుముందు 2004లో యెన్ మే వూయెన్ (36) అనే మహిళకు ఇదే తరహా కేసులో ఉరిశిక్ష అమలయింది. ఇదిలా ఉండగా సింగపూర్‌లో ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మాదకద్రవ్యాల నిరోధక చట్టాలు అమలులో ఉన్నాయి. 500 గ్రాములకు మించి గంజాయి, 15 గ్రాములకుపైగా హెరాయిన్‌ను రవాణా చేస్తూ పట్టుబడితే మరణశిక్ష విధించవచ్చు. అనేక దేశాలు ఉరిశిక్ష విషయంలో వెనక్కి తగ్గినప్పటికీ సింగపూర్ మాత్రం మానవ హక్కులను కాలరాస్తూ డ్రగ్స్ సంబంధిత నేరాల్లో దోషులను ఉరితీస్తోంది అని హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. అయితే మరణశిక్షల అమలు సింగపూర్‌ను ఆసియాలోని సురక్షితమైన దేశాల్లో ఒకటిగా నిలుపుతోందని ప్రభుత్వం వాదిస్తోంది. డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో మరో దోషిని ఆగస్టు 3న ఉరితీసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

# ఇండో-పసిఫిక్‌లో భారత్ విడదీయలేని భాగస్వామి: జపాన్



**టోక్యో, జులై28:** ఇండో-పసిఫిక్ జపాన్‌కు భారత్ విడదీయలేని భాగస్వామి అని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి యోషిమస హయషి పేర్కొన్నారు. ఆయన రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఢిల్లీకి చేరుకొన్నారు. శుక్రవారం ఇండియా-జపాన్ ఫోరమ్‌లో ప్రసంగించారు. భవిష్యత్తులో భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని చెప్పారు. ఇండో-పసిఫిక్ క్షేత్రంలో యధాతథ పరిస్థితిని బలవంతంగా మార్చేందుకు యత్నిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. హిరోషిమాలో మేలో జరిగిన జీ-7 సదస్సులో సభ్యదేశాల నాయకులు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ జీ-20 నాయకత్వాన్ని విజయవంతం చేసేందుకు కలిసి పనిచేయడానికి జపాన్ చాలా ఉత్సాహంగా ఉందని హయషి పేర్కొన్నారు. తాము త్వరలో జరగనున్న ఇంటర్ గవర్నమెంటల్ ఫోరమ్‌పై దృష్టిపెట్టామన్నారు. గ్లోబల్ సౌత్‌గా అభివర్ణించే పేద దేశాల సమస్యలను తీర్చకపోతే అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలనే పిలుపు కేవలం నినాదంగా ఉండిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ, భారత్‌కు జపాన్ సహజమిత్ర దేశమని అభివర్ణించారు. క్వాడ్ విషయంలో తాను ఆశాభావంతో ఉన్నట్లు వెల్లడించారు. ప్రతి క్వాడ్ సమావేశం అజెండా ఆధారంగానే జరుగుతుంది. మేము వివిధ అంశాలపై పనిచేసేలా చేస్తుంది. మేం ఎటు పయనిస్తున్నామన్న దానిపై చాలా ఆలోచనలున్నాయి. 1945-50 మధ్యలో పుట్టుకొచ్చిన అలయన్స్ వంటి మార్గంలో వెళ్లడంలేదు. మేం క్వాడ్‌ను 2017లో పునరుద్ధరించాం.



# నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి ఎంపిల బృందం

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపుర్ అంశంపై పార్లమెంట్ ఉభయసభలు అట్టుడుకుతున్నాయి. ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబట్టడంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈశాన్యరాష్ట్రమైన మణిపుర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానవీయ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కల్లోలిత మణిపుర్‌లో పర్యటించేందుకు విపక్ష పార్టీల కూటమి ఇండియా నేతలు సిద్ధమయ్యారు. జులై 29న 20 మంది ఎంపిలతో కూడిన ప్రతినిధి బృందం విమానంలో మణిపుర్ బయల్దేరి వెళ్లనుంది. తొలిరోజు పునరావాస శిబిరాలను సందర్శించి అక్కడి బాధితులతో మాట్లాడనున్నారు. జులై 30న గవర్నర్‌ను కలవనున్నారు. ఈ మేరకు ఇప్పటికే అపాయింట్‌మెంట్ తీసుకున్నట్లు సమాచారం. మణిపుర్‌కు వెళ్లే ఎంపిలు, అధిర్ రంజన్ చౌధురి, గౌరవ్ గగోయ్, రాజీవ్ రంజన్‌సింగ్, సుస్మితాదేవ్, కణిమొళి, సంతోష్ కుమార్, ఎ.ఎ.రహీం, మనోజ్‌కుమార్ ఝా, జావేద్ అలీ ఖాన్, మహువా మజి, పిపి మహమద్ ఫైజల్, అనిల్ ప్రసాద్ హెగ్డే, ఇ.టి.మహ్మద్ బషీర్, ఎన్.కె.పేమ్‌చంద్రన్, సుశీల్‌గుప్తా, అర్వింద్ సావంత్, డి.రవికుమార్, తిరుమవలన్, జయంత్‌సింగ్, పూలోదేవినేతం తదితరులున్నారు.

### ప్రకృతి ఎంతో ఇస్తోంది.. అలాగని మన బాధ్యతలను మరవద్దు
# జి20 సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 28:** నదులు తమ నీటిని తాగవు, చెట్లు తమ పండ్లను తినవు. మేఘాలు కూడా తమ నీటి ద్వారా ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలను తినవు. ప్రకృతి మనకు ఎంతో అందిస్తుంది. మనం కూడా ప్రకృతికి ఎంతో కొంత అందించాలి అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మాతృభూమిని రక్షించడం, సంరక్షించడం మన ప్రాథమిక బాధ్యత. ఇవాల్టి వాతావరణ పరిస్థితులు ఇవే చెబుతున్నాయి. ఎందుకంటే ఈ బాధ్యతను చాలా మంది విస్మరించారు. విపత్తుల లాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అంటూ ప్రధాని మోడీ మరోసారి గుర్తుచేశారు. శుక్రవారం చెన్నై వేదికగా పర్యావరణం, వాతా వరణ సుస్థిరతపై జి20 మంత్రుల సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. చరిత్ర, గొప్ప సంస్కృతితో కూడిన చెన్నైకి విచ్చేసిన జి20 మంత్రులకు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ మామల్లపురంని అన్వేషించడానికి కొంత సమయం లభిస్తుందని ఆశిస్తున్నానని అక్కడున్న రాతి శిల్పాలు, గొప్పకళలను తప్పక సందర్శించాలని జి20 ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం రాసిన తిరుకురల్ నుంచి ఉటంకిస్తూ సాధువు తిరువల్లువర్ గ్రంథంలో చెప్పిన విషయానలు ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. జలాలను పైకి లాగిన మేఘం వర్షం రూపంలో తిరిగి ఇవ్వకపోతే మహాసముద్రాలు కూడా కుంచించుకుపోతాయి అని పేర్కొన్నారు. భారతదేశంలో సాంప్రదాయ జ్ఞానం ఆధారంగా, వాతావరణ చర్య తప్పనిసరిగా అంత్యోదయను అనుసరించాలని మోడీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ముఖ్యంగా వాతావరణ మార్పు, పర్యావరణ సమస్యలవల్ల ప్రభావితమ వుతాయి. యుఎన్ క్లైమేట్ కన్వెన్షన్, పారిస్ ఒప్పందం కింద ఉన్న కట్టుబాట్లపై మెరుగైన చర్య అవసరం అని ప్రధాని గుర్తుచేశారు. భారతదేశం తన ప్రతిష్టాత్మకమైన విధానాల వైపు పయనిస్తుందని నిర్దేశించిన 2030 లక్ష్యానికి తొమ్మిదేళ్ల ముందుగా శిలాజ రహిత ఇంధన వనరుల నుంచి దాని వ్యవ స్థాపించిన విద్యుత్ సామర్థ్యాన్ని సాధించిందని ప్రధాని మోడీ తెలిపారు. నేడు, వ్యవస్థాపించిన పునరుత్పాదక ఇంధన సామ ర్థ్యం పరంగా ప్రపంచంలోని మొదటి 5దేశాలలో భారతదేశం ఒకటని, 2070 నాటికి నెట్ జీరో సాధించాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించుకున్నామని మోడీ తెలిపారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, సిడిఆర్ఐ, లీడర్‌షిప్ గ్రూప్ ఫర్ ఇండస్ట్రీ ట్రాన్సిషన్‌తో సహా భాగస్వామ్యం ద్వారా తమ భాగస్వామ్య దేశాలతో కలిసి పని చేస్తూనే ఉన్నా మన్నారు.



భారత దేశం ఒక పెద్ద వైవిధ్య దేశమని, జీవ వైవిధ్య పరి రక్షణ, రక్షణ, పునరు ద్ధరణ, సుసం పన్న తపై చర్యలు తీసుకోడంలో దేశం నిలకడగా ముం దంజలో ఉందని మోడీ పేర్కొ న్నారు. గాంధీనగర్ ఇంప్లి మెంటేషన్ రోడ్‌మ్యాప్ , ప్లాట్‌ఫారమ్ ద్వారా అడవుల్లో మంటలు, మైనింగ్ కారణంగా ప్రభావతమైన ప్రాధాన్యతా ప్రకృతి దృశ్యాలలో పునరుద్ధరణను గుర్తిస్తు న్నందుకు సంతోషిస్తున్నానన్నారు. మన గ్రహంలోని ఏడు పెద్దపులి జాతుల సంరక్షణ కోసం భారతదేశం ఇటీవల ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రారంభించిందన్నారు. ఇది ప్రాజెక్ట్ టైగర్ నుంచి ఒక మార్గదర్శక పరిరక్షణ చొరవ అని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్ టైగర్ ఫలితంగా నేడు ప్రపంచంలోని 70 శాతం పులులు భారత దేశంలోనే ఉన్నాయి. ప్రాజెక్ట్ లయన్ ప్రాజెక్ట్ డాల్ఫిన్ కోసం పనిచేస్తున్నామని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిషన్ అమృత్‌సరోవర్ నీటి సంరక్షణ కార్యక్రమం గురించి కూడా వివరించారు. ఈ మిషన్ కింద, కేవలం ఒక సంవత్సరంలోనే అరవై మూడువేలకు పైగా నీటి వనరులను అభివృద్ధి చేశారని తెలిపారు. పరస్పర సహకారం, బాగ స్వామ్యం ద్వారా సాంకేతికత సహాయంతో అమలు గురించి మోడీ వివరించారు. ప్రకృతి తల్లిపటబాద్యతలను మరచి పోకూడదని పునరు ద్ఘాటించిన ప్రధాని తల్లి స్వభావం విచ్చి న్నమైన విధానాన్ని ఇష్టపడదని తెలిపారు. వసుధైవ కుటుం బకం ఒకభూమి, ఒక కుటుంబం, ఒకేరకమైన భవిష్యత్తును భూతల్లి ఇష్టపడుతుందని, ఈ సమావేశం విజయవంతం కావాలంటూ మోడీ ఆకాక్షించారు.

# గవర్నర్‌ను వదిలేసి వెళ్లిపోయిన విమానం
## ఎయిర్ ఏసియా క్షమాపణ




**బెంగళూరు, జులై 28:** బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 నుంచి కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్‌ను ఎక్కించుకోకుండానే ఎయిర్ ఏసియా విమానం హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ ఘటన జులై 27 మధ్యాహ్నం చోటు చేసుకుంది. గవర్నర్ టెర్మినల్‌కు చేరుకోవడంలో ఆలస్యమైందని ఎయిర్‌లైన్స్ చెబుతుండగా, గవర్నర్ విమానాశ్రయ లాంజ్‌లో వేచి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. గవర్నర్‌ను ఎక్కించుకోకుండా విమానయాన సంస్థ ప్రోటోకాల్‌ను ఉల్లంగించిందని అధికారులు అన్నారు. గెహ్లాట్ హైదరాబాద్ వెళ్లడానికి ఆ రోజు మధ్యాహ్నం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన లగేజీని కూడా ఎయిర్ ఏసియాలో ఎక్కించారు. వివిపి లాంజ్ నుంచి ఆయన టెర్మినల్ 2కు చేరుకునేలోపు విమానం టేకాఫ్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. గవర్నర్ టెర్మినల్ వరద్ద బోర్డింగ్ గేట్‌కు చేరుకోవడం ఆలస్యం కావడం వల్ల విమానం వెళ్లిపోయిందన్నారు. గవర్నర్ ప్రోటోకాల్ టీమ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, గవర్నర్ సమయానికి ముందవే వివిఐపి లాంజ్‌కు చేరుకుని వేచి ఉన్నారు. గవర్నర్ మధ్యాహ్నం 1.30గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారని, టెర్మినల్ 1 లోని వివిఐపి లాంజ్‌లో వేచి ఉన్నారని, ఆయన రాక గురించి ఎయిర్‌లైన్ గ్రౌండ్ సిబ్బందికి కూడా సమాచారం అందించామని ప్రోటోకాల్ ప్రకారం గవర్నర్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అధికారి తెలిపారు. విమానం 15972, మధ్యాహ్నరం 2.05 గంటలకు టేకాఫ్ కావాల్సి ఉంది. గవర్నర్ మధ్యాహ్నం 2.06 గంటలకు టెర్నిరల్ 12 నుంచి టెర్మినల్ 2 కి చేరుకున్నారు. అయితే ఆలస్యమని పేర్కొంటూ ఎయిర్‌లైన్ సిబ్బంది ఆయన బోర్డింగ్‌ను అనుమతించడానికి నిరాకరించినట్లు అధికారి చెప్పారు. ప్రోటోకాల్ ఆఫీసర్ కథనం ప్రకారం, విమానం మధ్యాహ్నం 2.27గంటలకు బయలుదేరింది. గవర్నర్‌ను అక్కడే వదిలేసి విమానం టేకాఫ్ అయింది. 90 నిమిషాల అనంతరం మరో విమానంలో గవర్నర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్ ఏసియా సిబ్బంది నిర్వాకంపై గవర్నర్ ప్రోటోకాల్ అధికారులు విమానాశ్రయంలో ఫిర్యాదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. దీనికి సంబంధించి విచారణ జరుపుతున్నామని, తగిన చర్యలు తీసుకుంటామని ఎయిర్‌లైన్ సంస్థ ఓ ప్రకటనను విడుదలచేసింది. గవర్నర్‌కు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా మని, ఇందుకు క్షమాపణలు చెబుతున్నామని ఎయిర్ ఏసియా ప్రకటించింది. దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. వృత్తిపరంగా అత్యున్నత ప్రమా ణాలు, ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉండడానికే ప్రాధాన్యత నిస్తామని తెలిపింది. గవర్నర్ కార్యాలయంతో తమ సంబం ధాలను ఎప్పుడూ గౌరవిస్తామని, ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

### మణిపూర్‌లో హింసాత్మక ఘటనలపై
# ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయని సిబిఐ

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించిన ఆరు కేసులను దర్యాప్తు చేపట్టిన సిబిఐ ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని శుక్రవారం అధికారులు తెలిపారు. గత నెల రాష్ట్ర పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్‌లను తీసుకున్న సిబిఐ దర్యాప్తు మొదలెట్టిందని వారు అన్నారు. అయితే ఆ ఎఫ్ఐఆర్‌లను మళ్లీ నమోదు చేసుకుని నెల రోజులు కావస్తున్నప్పటికీ, సంబంధిత కేసుల సున్నిత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాటిని వివరాలను సిబిఐ బహిర్గతం చేయలేదు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి తమకు ఆ ఆరు కేసులను అప్పగించగా వాటిని దర్యాప్తు చేయడానికి గత జూన్‌లోనే డిఐజి ర్యాంకు అధికారి నేతృత్వంలో సిట్‌ను సిబిఐ ఏర్పాటు చేసిందని వారు అన్నారు. అయితే ఈ కేసులను క్లిష్టమైన పరిస్థితుల నడుమ సిట్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

# కారు పార్కింగ్ కోసం..సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు



**బెంగళూరు, జులై 28:** మెట్రో నగరాల్లో కారు పార్కింగ్ బాధల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా బయటకు వెళ్లినప్పుడు కారు పార్క్ చేసేందుకు స్థలం దొరకడం పెద్ద సవాల్. ఇక విఐపిలు, సెలబ్రిటీలు నివసించే ప్రాంతాల్లో వారిని చూసేందుకు వచ్చే వారితో ఆ ప్రాంతం నిత్యం బిజీగా ఉంటుంది. పలు సందర్భాల్లో చుట్టుపక్కల నివసించే వారికి కూడా ఇబ్బందులు తప్పవు. సరిగ్గా ఇలాంటి పరిస్థితే ఎదురై, విసిగిపోయిన ఓ పెద్దాయన ఏకంగా సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు. మీ కోసం వచ్చే వారితో ఈ ప్రాంతంలో పార్కింగ్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిఎంకు ఫిర్యాదుచేశాడు. బెంగళూరులో సిఎం సిద్ధరామయ్య ఇంటికి ఎదురుగా నరోత్తమ్ అనే వృద్ధుడు నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం సిఎం ఇంటి నుంచి వస్తున్న కాన్వాయ్‌ను అతడు అడ్డుకున్నారు. ఈ ఘటనతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే తాను సిఎంతో మాట్లాడాలని కోరడంతో అధికారులు అనుమతించారు. సిఎం ఉన్న కారు వద్దకు వెళ్లిన అతడు, మిమ్మల్ని చూసేందుకు వచ్చే వారు వాహనాలు ఇష్టం వచ్చినట్లు పార్క్ చేయడం వల్ల నేను నా కుటుంబసభ్యులు మా కార్లను బయటికి తీయలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో మాకు కారు పార్కింగ్ కోసం స్థల దొరకడం లేదు. గత ఐదేళ్లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇకపై మేం దీన్ని భరించలేం అని చెప్పడంతో పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కర్ణాటక సిఎంగా ఎన్నికైన తర్వాత సిద్ధరామయ్య, తన అధికారిక నివాసానికి మారలేదు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయన నివాసం ఉంటున్న ఇంటినే ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సిఎం అధికారిక బంగ్లాను ఖాళీ చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలిసింది.

యడియూరప్ప త్వర లోనే అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారని, ఆగస్టులో సిద్ధరామయ్య అందులోకి మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# చాలించండి నాటక ప్రదర్శనలు, టిఎంసి ఎంపిపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, జులై28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపచేస్తు న్నాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆప్ తదితర పార్టీల ఎంపిలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ ఘర్షణలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖడ్ మధ్య వాడివేడి సంభాషణ జరిగింది. చివరికి సభ అర్థాంతరంగా వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, వామపక్షాలు, టిఎంసి, ఎస్పీ, ఆప్, ఎస్పీపి, డిఎంకె పార్టీలకు చెందిన 47 మంది ఎంపిలు శుక్రవారం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. నోటీసులిచ్చిన ఎంపిల పేర్లను రాజ్యసభ చైర్మన్ ధనఖడ్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా స్వల్పకాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ప్రతిరోజు ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించారని, ఈ సమాచారం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. వరుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతిరోజూ రూల్267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏళ్లలో ఇలాంటి ఎన్ని నోటీసులకు అనుమతి లభించిందో సభకు తెలుసన్నారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనది. ఎంపిలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదన్నారు. దీంతో డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ ఇదంతా మాకు తెలుసు అన్నారు. ఈ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. ధనఖడ్ స్పందిస్తూ దీని గురించి మీకు తెలుసని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు.

మీరు వింటే మీకు అర్థమవుతుంది అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధనఖడ్ కోరారు.

# 2200 కిలోమీటర్ల మైలురాయికి చేరిన లోకేష్ యువగళం పాదయాత్ర



- ఆక్వారంగానికి రూ.1.50కి విద్యుత్ అందిస్తాం
- ఒంగోలు డైరీ పాడిరైతులకు అండగా నిలుస్తాం
- జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం
- టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**ఒంగోలు, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2200 కిలోమీటర్ల మైలు రాయికి శుక్రవారం త్రోవగుంట వద్ద చేరింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర సమస్యల పరిష్కారాని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు హామి ఇస్తూ శిలా ఫలకాన్ని త్రోవగుంట 1వ వార్డులో ఆవిష్కరించారు. పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగయువత, రైతులు, గ్రానైట్ రంగం ప్రతినిధులు తదితరులు లోకేష్‌ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గ్రానైట్ రంగం ప్రతినిధులతో మాట్లాడుతూ దోపిడి దారులు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. దోపిడీదారు జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులేనన్నారు. మైనింగ్ రంగంపై ఆధారపడినవారు కూడా జగన్ బాధితులేనని ఆయన స్పష్టంచేశారు. గ్రానైట్ పరిశ్రమపై రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షల మంది ఆధారపడి ఉన్నారని, ఆ రంగాన్ని ముఖ్యమంత్రి దెబ్బకొట్టారన్నారు. జగన్ మైనింగ్ కంపెనీకోసం రాష్ట్రంలోని ఇతర మైనింగ్ కంపెనీలను వేధిస్తున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమను జగన్ మోసం చేసి సంక్షోభంలో నెట్టాడన్నారు. జిఓ 42 ను తెచ్చి రాయల్టీని 100 శాతం పెంచాడని, జివో 65 తెచ్చి డెడ్‌రెంట్‌ను 10రెట్లు పెంచాడన్నారు. జగన్ చీమకుర్తి వచ్చిన సందర్భంలో అనేక హామీలు ఇచ్చి మాటతప్పారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన గ్రానైట్ పాలసీని తీసుకొస్తామని, అదే విధంగా కరెంట్ ధను తగ్గిస్తామని, మైనింగ్ పరిశ్రమలను ఆదుకునే బాధ్యతను తానే తీసుకుంటామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక 2.30 లక్షలు ఉద్యోగాలు బర్తీచేస్తామని చెప్పి ముఖం చాటేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు యువగళం పథకం ద్వారా ప్రతినెల 3,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఆయన స్పష్టంచేశారు. ప్రభుత్వ, ప్రైవేటు స్వయం ఉపాధి రంగాల ద్వారా 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రకాశం జిల్లాలను ఫార్మాహబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు తగ్గిస్తామన్నారు. వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో అన్నదాతలు సంక్షోభంలో కూరుకుపోయారని తెలిపారు. ఆక్వారంగానికి ఎలాంటి షరతులు లేకుండా యూనిట్‌కు రూ.1,50 పైసలకు విద్యుత్ అందజేస్తామన్నారు. ఒంగోలు డైరీని పునరుద్ధరించి పాడిరైతులు అండగా నిలుస్తామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతులకు ఏడాదికి 20వేలు ఆర్థికసహాయం అందజేస్తామన్నారు. అనంతరం పాదయాత్ర సంతనూతలపాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. రెండు పాటు ఒంగోలులో జరిగిన పాదయాత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభించింది. దామచర్ల ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంలో ఉన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను హామీ

**జగ్గయ్యపేట, జూలై 28, ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో మునేరు పొంగి ప్రవహించటంతో నిరాశ్రయులైన బాధితులందరికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలులో శ్రీతిరుపతమ్మవారి వారధిపై నుండి మునేరు ప్రవహించటంతో గ్రామ తీరంలోని కాలనీలు వరద ముంపుకు గురయ్యాయి. బాధితులను అమ్మవారి సత్రం వద్దకు చేర్చి సురక్షిత చర్యలను అధికారులు చేపట్టారు. శనివారం ప్రభుత్వవిప్ ఉదయభాను వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించి వారికి అల్పాహారం, భోజనం, నిత్యావసర సరుకులను స్వయంగా అందజేశారు. ఉదయం ఐతవరం వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై (ఎన్‌హెచ్-65) మునేరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలను పోలీసులు నిలివేసి ప్రత్యామ్నాయ మార్గంలో వాటిని పంపే కార్యక్రమం చేపట్టారు. దీంతో హైవేపై వాహనాలు నిలిచిపోగా ఆయా వాహనాల యజమానులకు ఉదయభాను, వైఎస్ఆర్‌సిపి శ్రేణులు అల్పాహారం, మంచినీరు అందజేశారు. టోల్‌గేటు వద్ద బారులు తీరిన వాహనాల వద్ద కూడా వాహన చోదకులకు ఉదయభాను-విమలాభాను దంపతులు మంచినీరు, ఆహారం అందించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని వసతులు సమకూరేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం క్రితం రోజు మునేరు ఆవల మేకలు, గొర్రెలు కాచేందుకు వెళ్ళి, వరదలో చిక్కుకుపోయిన కాపరి వెంగనాయకునిపాలెం గ్రామానికి చెందిన కాపరి చేతుల వెంకటేశ్వర్లును కాపాడేందుకు జిల్లా కలెక్టర్ డిల్లీరావుతో సంప్రదించారు. మునేరు, వాగుల మధ్య చిక్కుకుపోయిన కాపరిని, మేకలను శనివారం ఉదయం కాపాడిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను అభినందించారు. పట్టణంలోని 24వ వార్డులోగల యానది కాలనీ వాసులు తమ నివాసాలు వరద ముంపుకు గురికాగా వారికి సహాయ చర్యలను ఉదయభాను పర్యవేక్షించారు. సమీపంలోని ఉర్దూ పాఠశాలకు 15 కుటుంబాల వారిని తరలించి వసతి, భోజన సదుపాయాలు కల్పింపజేశారు. బాధితులకు జగన్న కాలనీలో స్థలాలు ఏర్పాటుపేసి తానే సొంత ఖర్చుతో గృహాలు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. బాధితులు స్థానిక కౌన్సిలర్‌కు తమ పేర్లు ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో ఉదయభానుతోపాటు పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలులో మునేటి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులను పరామర్శిస్తున్న సామినేని ఉదయభాను

# పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి జోగి రమేష్

## ఆందోళన,నిరసన వ్యక్తం చేసిన జనసైనికులు




**అమలాపురం,జూలై 28,ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర గృహనిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ జనసేనపార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో అమలాపురం జనసేన కార్యకర్తలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఇందుకు సంబందించి మంత్రి జోగి రమేష్ ఇటీవల జనసేనాని పవన్‌కల్యాణ్‌పై పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసారు. అమలాపురంలో శుక్రవారం జరిగే వివిద కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్న సందర్బంను పురష్కరించుకుని మంత్రి జోగి రమేష్ పవన్‌కల్యాణ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జనసేన నేత లింగోలు పండు ఆద్వర్యంలో స్థానిక గడియారస్థంభం వద్ద ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. మంత్రికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు మంత్రి దిష్టిబొమ్మతో పాటు, కారు, లింగోలు పండు, మున్సిపల్ ప్రతిపక్షనేత యేడిద శ్రీను, వీర మహిళలను అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆదే విషయాన్ని తెలుసుకున్న మంత్రి జోగి రమేష్ మరోసారి పవన్‌కల్యాణ్‌పై తీవ్రంగా అనుచితంగా మాట్లాడారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేనపార్టీలోని మరో వర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన ఎదుట జనసేన కార్యకర్తలు బైటాయించి వీర మహిళలను విడిచిపెట్టాలని, మంత్రి రమేష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆందోళన చేపట్టారు. ఎట్టిబత్తులతో మరి కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకుని కాత్రేనికోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అప్పటికే జిల్లా నలుమూలల నుండి జనసైనికులు, ముమ్మిడివరం, కొత్తపేట నియోజకవర్గాల ఇన్‌చార్జిలు పితాని బాలకృష్ణ, బండారు శ్రీనివాస్ తదితరులు అమలాపురం చేరుకుని ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం లింగోలు పండుతో పాటు వీర మహిళలను విడిచిపెట్టారు. కాత్రేనికోన పోలీస్ స్టేషన్ వద్ద శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలో వినూత్న నిరసన వ్యక్తం చేసారు.

# భారీ వర్షాలతో విద్యుత్ అంతరాయాలకు కాల్‌సెంటర్‌లు

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాలో అంతరా యాలకు కాల్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు ఏపిఎస్‌పి డిసిఎల్ సిఎండి కె.సంతోష రావు తెలి పారు. భారీ వర్షా లతో విద్యుత్ సరఫరాలో అంతరాయల పర్యవేక్షణకు సర్కిల్ కేంద్రాల్లోని ఎస్‌ఇ కార్యాలయాల్లో ఇఇ,టెక్నికల్ నియంత్రణలో పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. ఇప్పటికే ఉన్న టోల్‌ఫ్రీనంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ సరషరా అంతరాయాలు నియంత్రించడానికి ,ఏదేని మరమ్మతులు పూర్తయ్యేవరకు 24గంటలూ ఈ కేంద్రాలుపనిచేస్తాయన్నారు. తిరుపతి జిల్లా 9440817412,నెల్లూరుజిల్లా 9440817468, కడప 9440817440,అనంతపురం 94910 67446, కర్నూలు 7382614308నంబర్లకు వినియోగదారులు సంప్రదించాలని సూచించారు.



# వర్షాల దృష్టా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఇపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వీతేజ్

**విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్టా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వీతేజ్ సూచించారు. ఈ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలను పర్యవేక్షించడానికి జిల్లా కేంద్రాల్లో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయంలో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ నియంత్రణలో ఈ పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వున్న టోల్ ఫ్రీ నెంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫాను లేదా అధిక వర్షాల వలన విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలకు సంబంధించి అన్ని పనులు పూర్తయే య్య వరకు 24 బై 7 ఈ పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయి అన్నారు. ప్రజలు తమ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం, ఇతర సరఫరా సంబంధిత సమస్యలు పరిష్కరించడానికి ఆయా సర్కిల్ పరిధిలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, ఏలూరు 9440812702, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం 9440812583 సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం 9440812487, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విజయనగరం 9440812447, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్ శ్రీకాకుళం 9440812386. ఈ నెంబర్లను సంప్రదించవల్సిందిగా వినియోగదారులకు సూచించారు.

# ఐఐటి విద్యార్థులకు ఏరియల్ సర్వేపై అవగాహన

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),జూలై 28 ప్రభాతవార్త** ఏర్పేడులోని తిరుపతి ఐఐటి విద్యార్థులకు శుక్రవారం ఏరియల్ సర్వే కార్యక్రమాలపై నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సంస్థ సారథ్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మ్యాపింగ్ ఏరియల్ సర్వే ఆర్‌వి అసోసియేట్స్ డైరెక్టర్ బివి రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ చొరవతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే సంస్థకు చెందిన ప్రతినిధి బివి రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏరియల్ సర్వే మొట్టమొదట నిర్వహిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వివరించారు. విద్యార్థులకు హెలికాప్టర్ వద్దకు తీసుకెళ్ళి సర్వే గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు రక్షణ' పథకంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చితమైన సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశంలో ఎన్నో ప్రాజెక్టులు చేసినప్పటికి ఈ స్థాయిలో మొదటి నుంచి చివర వరకు భూసర్వే చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. తిరుపతి జిల్లాలో దాదాపు సర్వే పూర్తి కావచ్చిందని బివి రెడ్డి వివరించారు. ఇప్పటికే తమ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లాలో సర్వేలు పూర్తి చేసినట్లు వివరించారు. తిరుపతి జిల్లాలో కూడా అతి త్వరలో పూర్తి చేస్తున్నట్లు వివరించారు. సర్వే పూర్తి అయితే భవిష్యత్తులో భూ సమస్యలు వచ్చే అవకాశం దాదాపు ఉండదని వివరించారు. ఏదైనా హద్దులు కూడా ఒక చిన్న సెల్ ఫోన్, కంప్యూటర్ ద్వారా ఎవరైనా ఎక్కడ నుంచి అయినా సర్వే వివరాలను పరిశీలించుకోవచ్చునన్నారు. ఈ సర్వే పూర్తి అయిన వెంటనే ప్రతి ఒక్కరికి వారి భూ హద్దులను రికార్డుల రూపంలో ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. దీనివల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రోజుకు 400నుంచి 500 ఎకరాల్లో సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఏ ప్రాంతంలో ఎంత మేరకు భూమి ఉంది? వినియోగం తదితర వాటిలపై వివరాలు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించే కాకుండా దేశంలో వివిధ విభాగాలకు ఈ డేటాను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఐఐటి తిరుపతి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ రామకృష్ణగోర్తి, నవ విష్కారణ్ సంస్థ గురించి వివరించారు. హబ్ అధ్వర్యంలో ఎన్నో అవకాశాలున్నాయని నాలుగు విభాగాల్లో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ పంచాక్షరి, మురళీకృష్ణ, తిరుపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రఘూరామరాజు, అర్‌వి సంస్థ ప్రతినిధులుపలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# జగనన్న కాలనీలు- పేదలకు కన్నీళ్లు

## - కాలనీల మాటున వైఎస్సార్సీనేతల భూ దందా
## - జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 28 ప్రభాతవార్త:** పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం.. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు జగనన్న కాలనీలు మొత్తం నీటితో నిండిపోయి పేదలకు కన్నీళ్లు మిగిల్చాయని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పేదల కాలనీల మాటున వైసిపి నాయకులు కోట్లు దండుకుంటు న్నారని దుయ్యబట్టారు. పేదోళ్ల సొంతింటి కల మాటున వైసిపి పెద్దలు తమ ఇంటిని చక్కబెట్టుకుంటున్నారని అన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల చెరువులను తలపిస్తున్నాయని, కనీసం మౌళిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొండలు, గుట్టలు చదును చేసి ఇంటి స్థలాలు కేటాయించామని వైసిపి నేతలు గొప్పలు చెప్పుకుంటునాన్రి, అయితే చిత్తూరు జిల్లాలో 6 వేల మందికి పైగా ఇళ్లు కట్టుకోలేక అనాసక్తత చూపిస్తున్నారని అన్నారు. మరో వైపు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో భారీ అవినీతి చోటు చేసుకుందన్నారు.

# ఉద్యోగుల సమస్యలను సిఎం పరిష్కరిస్తారనే నమ్మకం ఉంది

## ఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలను సీఎం జగన్ పరిష్కరిస్తారనే నమ్మకం తమకు ఉందని ఏపీఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం విజయవాడలో మహాసభల పోస్టర్‌ను బండి శ్రీనివాస్, కార్యదర్శి చంద్రశేఖరరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ళలో రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిస్థితులను గమనిస్తే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల విషయంలో చాలా అనాసక్తిని ప్రదర్శించిందన్నారు. ఇది వాస్తవమన్నారు. ఈ పరిస్థితులను బట్టి వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఉద్యోగులు సంతోషం లేరన్నారు. ఆగస్టు 21,22 తేదిల్లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహాసభలకు సీఎం జగన్ ముఖ్య అతిధిగా హాజరవుతారని, మంత్రిమండలి ఉపసంఘం సభ్యులైన మం త్రులను కుడా ఆహ్వానించామని తెలిపారు. గతంలో ఉద్యోగుల మహాసభలకు సీఎంలు వచ్చినప్పుడు మేలు జరిగిందన్నారు. ఇప్పుడు మహాసభలకు సీఎం జగన్ వచ్చి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చూపిస్తున్నారని ఆశిస్తున్నట్లు చెప్పారు. మేలు జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. 71 డిమాండ్లపై ఇప్పటికే ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చామన్నారు. పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవులు, ఈఎల్ ఎన్‌క్యాష్ మెంట్ ఇవ్వాలని వివరించారు.

# అవినీతి ఆరోపణలపై అమ్మవారి ఎదుట ప్రమాణం

## - చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను కాపాడండి!
## - టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొక్కల కుమార్ రాజారెడ్డి

**చంద్రగిరి, జూలై 28 ప్రభాతవార్త:** ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి అమ్మవారి ఆలయం ఎదుట ప్రమాణం చేస్తున్నట్లు టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొక్కల కుమార్ రాజారెడ్డి స్పష్టం చేశారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం ఎదుట శుక్రవారం ఆయన చెవిరెడ్డి అవినీతిపరుడని ప్రమాణం చేశారు. చెవిరెడ్డి బారి నుండి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను కాపాడాలని అమ్మవారిని వేడుకు న్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవినీతిని పెంచిపోషిస్తున్నట్లు గత వారం మీడియా సమావేశంలో ఆరోపించినట్లు వివరించారు. తుడా చైర్మన్‌గా, టిటిడి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా, ప్రభుత్వ విప్‌గా, ఎంఎల్ఏగా అవినీతిలో కూరుకుపోయినట్లు తాను చేసిన ఆరోపణలను కాదని నిరూపిస్తూ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం ఎదుట ప్రమాణం చేయాలని చెవిరెడ్డికి సవాల్ విసిరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హేమాంబరధరరావు, వీరంగారి రమేష్ రెడ్డి, శివకోటిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, శ్రీహరి నాయుడు, సింగు సుధ, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కొండూరు ప్రవీణ్‌రాయల్, గౌస్‌భాషా, సక్కుర్ ధనంజయ రెడ్డి, ఏజిపల్లి బాల, శానంబట్ల తులసిరెడ్డి, కన్నయ్య నాయుడు, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, లోకేష్ రాయల్, ఉమాపతిరెడ్డి, గురుమూర్తి రెడ్డి, తదితులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసింది!

## - నిధులు కేంద్రానివైతే ఫోటోలు, స్టిక్కర్లు జగన్‌వి - దిశ యాప్‌వల్ల ఉపయోగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి
## - బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న

**ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త** రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసిందని కేంద్రం నిధుల ద్వారా నడుస్తున్న పథకాలకు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన ఫోటోలు, స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకొంటున్నారని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న అన్నారు. ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆమె కర్నాటక రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షులు శివకృష్ణ, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రకళ రాయల్ తదితర ఇతర నాయకులు, బీజేపీ నాయకులుతో కలిసి మండల పరిధిలోని చిన్నముష్టూరులో గ్రామంలో రైతులతో మాటామంతి నిర్వహించి రైతాంగ శ్రేయస్సు కోసం కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ వసతులు, పిల్లలు, బాలింతలు, కిశోర బాలికలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని సందర్శించిన బృందం వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజి, వైద్యులు డాక్టర్ శైలజ, కుముద, సాహితి తదితరులతో కేంద్ర పథకాల అమలు తీరుపై ఆరాతీసి ఎక్కడా ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం లేకపోవడంపై వారిని ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ మీడియాతో మాట్లాడుతూ 28, 29 తేదీలు రెండు రోజులపాటు ప్రవాస్ కార్యక్రమం చేపట్టి కేంద్ర నిధులతో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులను సందర్శించి రైతులు, డ్వాక్రా సంఘాలు, చిరు వ్యాపారులు, ఆశవర్కర్లను పలుకరించి కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ఆరాతీసి వాటివల్ల కలుగుతున్న ప్రయోజనాలను తెలుసుకొంటున్నామన్నారు. రాష్ట్రంలో స్టిక్కర్ల ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేసిన వారు కేంద్రం నిధులిచ్చే పథకాలకు కూడా జగన్ తన ఫోటో పెట్టుకొని ప్రధాని మోదీ ఫోటో ఎక్కడా లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని నిత్యం ఏదో ఒకచోట దాడులు, అఘాయిత్యాలు జరుగుతునే ఉన్నాయన్నారు. జగన్ తన క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే మహిళలపై దాడులు జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. ఆర్భాటంగా తీసుకొచ్చిన దిశ యాప్‌వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం చేకూరిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. షీ టీమ్ కార్యాలయాలు షల్టర్ కేంద్రాలుగా మాత్రమే పనిచేస్తున్నాయిగాని ఒరిగిందేమీ లేదన్నారు. నేనున్నాను..నేను విన్నాను అనే జగన్ ఏ సమస్యను పరిష్కరించడంలేదన్నారు.

మహిళా సంక్షేమ వసతిగృహాల్లో సైతం పురుషులను కొనసాగిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదిలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సూర్యప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్‌నాయక్, సీనియర్ నాయకులు కె.లాలెప్ప, మాదినేని లక్ష్మినారాయణ, మండల అధ్యక్షులు మాలపాటి హరిప్రసాద్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.




ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో నవజాత శిశువును ఎత్తుకొన్న బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ తదితరులు

# సేవ్ ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్

## - సేవ్ నేచర్ నినాదంతో హైకోర్టుని ఆశ్రయిస్తా - రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి

**తిరుపతి (క్రీడ), జులై 28 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పరిరక్షణలో భాగంగా టీచింగ్ నాన్ టీచింగ్ విద్యార్థి సంఘాలు విద్యార్థిని విద్యార్థులు ప్రజా సంఘాలు ప్రజలు పూర్వ విద్యార్థులు అధ్యాపకులు అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా అధికారులు అధికార పార్టీ నాయకులు నిర్ణయం తీసుకుంటే పూర్వ విద్యార్థిగా హైకోర్టుని ఆశ్రయించాల్సి నటువంటి పరిస్థితులు తప్పవన్నారు. తిరుపతికి విచ్చేయు విఐపిల కోసం ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో రోడ్లు వేయాల్సిన అవసరం లేదని రేణిగుంట విమానాశ్రయం నుంచి వచ్చే వివిఐపీలు తిరుచానూరు మార్కెట్ యార్డ్ గరుడ వారధి (శ్రీనివాస సేతు) ఫ్లై ఓవర్ పై నుంచి కపిలతీర్థం వరకు అక్కడి నుంచి అలిపిరి చేరుకుని తిరుమలకి ప్రజలకి ఎటువంటి అసౌకర్యం లేకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేరుకుంటారన్నారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణ కాంపౌండ్ వాల్ దాటి ఎన్ని అడుగుల రోడ్లు వేసుకున్నా ఎన్ని రోడ్లు వేసుకున్నా ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో 100 అడుగుల రోడ్లు వేస్తే క్యాంపస్ వాతావరణం పూర్తిగా కలుషితమైపోతుందని ఎప్పుడు పడితే అప్పుడు టిప్పర్లు లారీలు ప్రైవేటు వాహనాలు ఆటోలు ద్విచక్ర వాహనాలు హారన్‌లు మోగించుకుంటూ రాకపోకలు సాగిస్తారని విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందన్నారు. ఎస్వీ యూనివర్సిటీ విసి రాజా రెడ్డికి నవిన్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందించారు.



ఎస్వీ యూనివర్సిటీ విసి రాజారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నవీన్ కుమార్ రెడ్డి

# బిసిల అభ్యున్నతిపై చర్చకు తండ్రీకొడుకులు సిద్ధమేనా?

**చంద్రబాబు, లోకేష్‌లకు ఎంపి మోపిదేవి సవాల్**

**అమర్నాధ్ హత్యకేసులో పోలీసులు సత్వరమే స్పందించారు**

**24గంటల్లో నిందితులను కోర్టులో హాజరుపరిచారు**

**బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి అబద్ధాలు మాట్లాడించారు**

**సిఎం జగన్ నాలుగేళ్లపాలనలో బిసిల సంక్షేమానికి రూ.1,63,334 కోట్లు కేటాయింపు**

**అమరావతి, జులై 28, ప్రభాతవార్త ప్రతినిధి:** 'యువగళం' పేరుతో చంద్రబాబు తనయుడు లోకేష్ పెయిడ్ ఆర్టిస్టు లతో కలిసి యాత్రలు చేయటం, కుల సంఘాల సమావే శాలు పెట్టి వాస్తవాలను వక్రీకరిస్తూ, అబద్ధాలు చెప్ప టంతో తండ్రిని మించిన తనయుడుగా తయారయ్యారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ విమర్శిం చారు. శుక్రవారం ఢిల్లీలోని ఏపి భవన్‌లో వైకాపా ఎంపిలు నిర్వహించిన మీడియా సమావేశంలో మోపిదేవి మాట్లాడారు. చిరంజీవి అమర్నాధ్ కుటుంబాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకుందని, నిందితులను 24 గంటల్లోనే పోలీసులు కోర్టులో హాజరుపరిచారని అన్నారు. వాస్తవాలను వక్రీకరిస్తూ బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి ఏమీ అందలేదని చెప్పించే ప్రయత్నం లోకేష్ చేశారని అన్నారు. తెదేపా ఐదేళ్ల పాలనలో బిసిల అభ్యు న్నతికి చంద్రబాబు చేసిన నిర్ణయాలు, ప్రస్తుత నాలుగేళ్ల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాలపై చర్చలు వచ్చే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఒంగోలులో బిసి సమ్మేళనం పేరుతో సమావేశం పెట్టి రేపల్లె నియోజకవ ర్గంలో జరిగిన సంఘటనను ప్రస్తావించారనానరు. మే 16న ఉప్పాలవారిపాలెం గ్రామంలో చిరంజీవి అమర్నాధ్ దారుణహత్యకు గురయ్యాడని, ఇందుకు ప్రత్యేకించి రాజ కీయ కారణాలు లేవని అన్నారు. అమర్నాధ్ మృతికి కారకులైన నలుగురిని కస్టడీలోకి తీసుకున్నారన్నారు. సంఘటన ఉదయం 5.30 గంటలకు జరిగితే 11 గంటల కల్లా ముగ్గురు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారని చెప్పారు. 17న కోర్టులో హాజరుపరిచారని, 20న నాల్గవ నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారని అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థికసాయం 24 గంటల్లో బాధిత కుటుంబానికి అందించటం జరిగిందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే తెదేపా బిసి సమ్మేళనానికి మృతుడు అమర్నాధ్ తల్లి, చెల్లితో పోలీసులు స్పందించలేదు.. నిందితులను అరెస్టు చేయలేదు, ఏ విధమైన సహకారం అందలేదు' అంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడించారని ధ్వజమెత్తారు. వాస్తవా లన్నీ రేపల్లె నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు ఆచార్య నాగా ర్జున వర్సిటీలో ఓ విద్యార్థిని అతిదారుణంగా మృతిచెం దితే కనీసం తల్లిదండ్రులను కలుసుకునేందుకు అపాయిం ట్‌మెంట్ ఇవ్వలేని పరిస్థితి చంద్రబాబుది అని అన్నారు. బిసిలను ఉద్ధరిస్తున్నామని ఇష్టానుసారంగా లోకేష్ మాటా డారని, 2014 నుంచి 2019 వరకు తెదేపా అధికారంలో ఉన్నపుడు బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి చంద్ర బాబు తీసుకున్న నిర్ణయాలేంటి? అని ప్రశ్నించారు. జగన్ సిఎం అయ్యాక బిసిసామాజిక వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయాలను ఆధారాలతో సహా వివరిస్తామన్నారు. రాజకీయపరంగా చూస్తే శాశ్వతం గా ఒక బిసి కమిషన్ ఏర్పాటు, శాసన సభ స్పీకర్ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, కేబినేట్‌లో 45శాతం మంది బిసి సామాజిక వర్గానికి చెందిన మంత్రులున్నారని అన్నారు. రాజ్యసభ సీట్ల కోసం బేరాలు పెట్టటం చంద్ర బాబు నైజమని అన్నారు. సిఎం జగన్ పార్టీ కోసం పని చేసిన బిసి సామాజిక వర్గాలకు చెందిన నలుగురు వ్యక్తు లను రాజ్యసభలో ప్రవేశించే అవకాశం కల్పించారని మోపి దేవి అన్నారు. లోక్‌సభలో వైకాపా ఎంపిల్లో ఆరుగురు బిసిసామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని, శాసనస భ్యులు 31 మంది, 12 మంది ఎమ్మెల్సీలు, 56 మంది బిసి కార్పొరేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మునిసిపల్ కార్పొరేషన్‌లో 98, జడ్పీ ఛైర్మన్లు 9మంది ఉన్నారని తెలిపారు. జడ్పీటిసిలు 215 మంది, మేయర్లు 9 మంది బిసిలే అన్నారు. ఉద్యోగ నియామకాల్లో కూడ సచివాల యం ద్వారా సుమారు 1.50 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తేవారిలో 60శాతం మంది బిసి సామా జిక వర్గాలకు చెందిన వారికి ఉద్యోగావకాశాలు లభించా యని అన్నారు. ఏనాడైనా ఇలాంటి నిర్ణయాలు చంద్ర బాబుపాలనలోజరిగాయా?అంటూమోపిదేవి ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో డైరెక్టు, ఇన్‌డైరెక్టుగా రూ.1,63,334 కోట్లు వివిధ పథకాల ద్వారా బిసి సామాజిక వర్గాలకు ఆర్థిక ప్రయోజనం చేకూ రిందని తెలిపారు. వీటిలో 30 శాతం అయినాచంద్రబాబు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.బడ్జెట్ కేటాయింపులో చూస్తే బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి ఐదేళ్లలో చంద్రబాబు కేటాయించింది రూ.16వేల కోట్లు మాత్రమే అని, అదే సిఎం జగన్ పాలనలో నాలుగేళ్లలో రూ.82 వేల కోట్లను బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించటం జరిగిందని గుర్తుచేశారు. మీరు ఎన్ని పాద యాత్రలు, విహారయాత్రలు చేసినా రాష్ట్ర ప్రజలు మిమ్మ ల్ని నమ్మేస్థితిలో లేరన్నారు.సిఎం జగన్ పాల నపై రాష్ట్ర ప్రజానీకం పూర్తి విశ్వాసంతో ఉందన్నారు. ఇక్కడ అమల వుతున్న సంక్షేమపథకాలు, పాలనా సంస్కరణపై ప్రజలం దరూ సంతృప్తిగా ఉన్నారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి సిఎం కావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరు కుంటున్నారని మోపిదేవి వ్యాఖ్యానించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

## వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట



**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగల పూడి అనితపై నందిగామ పోలీసులు దాఖలు చేసిన కేసులో ఊరట లభించింది. తనపై అనుచితంగా వార్తలు రాసి,సామాజిక మాధ్యమా ల్లో పెట్టారంటూ నందిగామకు చెందిన ఒక పాత్రికేయుని ఇంటిముందు అనిత, మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య తో కలిసి ధర్నా చేసారు.తానులేని సమయంలో అనిత, సౌమ్య తమ ఇంటిపై దాడి చేసి,తన కుటుంబ సభ్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ ఆ పాత్రికేయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నం దిగామటౌన్ సిఐ హనీఫ్ నాన్‌బెయిల్‌బుల్ ఐపిసీ సెక్షన్లతో కేసు నమోదు చేసారు. దీనిపై అనిత హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసును విచారించిన హైకోర్టు అనితపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని నందిగామ పోలీసులను ఆదేశించింది. 41ఏ ఆర్‌సీసీ కింద నోటీసులు జారీ చేసిన తరువాత విచారణ జరపాలని ఆదేశించింది.

## రిజర్వు ఫారెస్ట్ భూములను ఇళ్ల స్థలాలకు కేటాయించడంపై హైకోర్టు ఆక్షేపణ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రిజర్వుఫారెస్ట్ పరిధిలోని కొండ ప్రాంతానికి చెందిన 40 ఎకరాలను నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం కింద గృహాల నిర్మించేందుకు నెల్లూరుజిల్లా దగదర్తి తహసీల్దార్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు అప్పగించడాన్ని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది.ఈ భూమి విషయంలో యథా తథస్థితి పాటించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. పూర్తి వివరాలు సమర్పిం చాలని రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి,నెల్లూరు జిల్లా కలెక్టర్, కావలి ఆర్డీఓ,దగదర్తి తహసీల్దార్, పారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్, నెల్లూరు జిల్లా అటవీశాఖాధికారి, ఏపీ గృహ నిర్మాణ సంస్థ కావలి కార్యనిర్వాహణ ఇంజినీర్‌లను ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు2కు వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏవీ శేషసాయి, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.

## జప్తు చేసిన అగ్రిగోల్డు ఆస్తులపై విచారణ 31కి వాయిదా

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ ఆస్తుల జప్తు వివాదంపై ఏపీ హైకోర్టు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ తరుపున అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ ఈ కేసులో వాదనలను పూర్తి చేసారు. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వం విధి అన్నారు. ఏపీ డిపాజిటర్ల రక్షణచట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం,సీఐడీ ఆస్తులను జప్తు చేసాయన్నారు.ఆ ఆస్తులనే పీఎంఎల్ఏ చట్టం కింద ఈడీ జప్తు చేయడం సరికాదన్నారు.డిపాజిటర్లకు సొమ్ము తొలగించడంకోసం జప్తుచేసిన ఆస్తులపై ప్రథమ హక్కు ప్రభుత్వానికి ఉంటుందన్నారు. అగ్రిగోల్డ్‌లో రూ.20వేల లోపు సొమ్ము చెల్లించిన డిపాజిటర్లకు ప్రభుత్వం ఇప్పటికే రూ.900కోట్లు చెల్లించిందన్నారు.డిపాజిటర్ల ప్రయోజనాలు కాపాడేందుకు పీఎంఎల్ఏ చట్టంలో నిబంధనలు లేవన్నారు.డిపాజిటర్ల రక్షణ చట్టం కింద సీఐడీ చేసిన జప్తు చెల్లుబాటు అవుతుందన్నారు.ఏజీ వాదనలను పూర్తి చేయడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తరుపు న్యాయవాది వాదనల కోసం విచారణను ఈనెల31వతేదీకి హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఉత్తర్వులు ఇచ్చారు.

## ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు నోటీసులు జారీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులను అమ్మఒడికి తరలించడం చట్టవిరుద్ధమంటూ దాఖలైన కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.విజయనగరం జిల్లా కురుపాంలో జరిగిన అమ్మఒడి సభకు విద్యార్థులను భారీగా తరలించడాన్ని ఆరోపిస్తూ న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ పిటిషన్‌దాఖలు చేసారు.విద్యార్థుల విషయంలో అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని పిటిషనర్ తరుపున్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. జడ శ్రవణ్‌కుమార్ వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం స్పందిస్తూ విద్యా ర్థులను రాజకీయసభలకు తరలించడం చట్టవిరుద్ధమని వ్యాఖ్యానించింది.ఈ మేరకు ఏపి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్,హోంశాఖ కార్యదర్శికి హైకోర్టు నోటీసులను జారీచేసింది. తదుపరి విచారణను నాలుగువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.అయితే ఈ అంశంపై విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్య లు చేసినట్లు సమాచారం.అమ్మఒడి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమన్నారు. ఈ సభకు విద్యార్థులు,తల్లిదండ్రుల రావడం తప్పు కాదని భావిస్తున్నామన్నారు.ఇది రాజకీయ సభ కాదని కోర్టుకు వివరిస్తామని తెలిపారు.విద్యార్థులు,వారి తల్లిదండ్రుల రాకపై న్యాయస్థానం సూచనలు ఇస్తే పాటిస్తామన్నారు.

## పలువురు ఐఎఎస్ అధికారుల బదలీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారు లను బదలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.వీరిలో పలువురిని ఆయా ప్రభుత్వరంగ సంస్థల్లో నియమించింది. ఉద్యానశాఖ డైరెక్టర్ గంధం చంద్రుడు, గ్రామ,వార్డు సచివాలయం అసిస్టెంట్ డైరె క్టరుగా ఉన్న హెచ్‌ఎం ధాన్యచంద్ర, సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీగా నిశాంతిని, అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపూర్,నంద్యాల జెసీగా రాహుల్‌కుమార్‌రెడ్డి, కేఆర్‌పురం ఐటీడీఏ పీవోగా సూర్యతేజలను నియమిం చింది.ఎస్ఎస్ శ్రీధర్‌ను జీఏడీకి రిపోర్టు చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశిం చారు.గత కొద్దినెలలుగా ప్రభుత్వం ఐఎఎస్ అధికారులను బదలీ చేస్తుంది.ఆయా విభాగాల్లో అధికారులను సర్దుబాటు చేస్తోంది.పార్వతీపురం మన్యంజిల్లా జెసీగా ఆర్.గోవిందరావు,అన్నమయ్య జిల్లా జెసీగా పర్మాన్ అహ్మద్‌ఖాన్, వెనుకబడిన తరగతుల ఆర్థిక కార్పొరేషన్‌కు వీసీ.ఎండీ క్రైస్ట్‌కిశోర్,ఏపీ భవన్ అదనపు రెసిడెంట్ కమీషనర్‌గా హిమాన్షు కౌశిక్,కర్నూలు మున్సిపల్ కమీషనర్‌గా ఎ.భర్గవ్ తేజ, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరెక్టర్‌గా వి.ఆంజనేయులు, స్వామిత్వ స్పెషల్ కమీషనర్‌గా ఎ.సిరి,ఆయుష్ కమీషనర్‌గా ఎస్‌బిఆర్‌కుమార్‌లకు బాధ్యతలు అప్పగించారు.రాష్ట్రంలోని 13 కొత్త జిల్లాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (కోనేరు రంగారావు కమిటీ) పోస్టులను నూతనంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి,కాకినాడ, కోన సీమ,ఏలూరు, ఎన్టీఆర్ ,బాపట్ల,పల్నాడు,తిరుపతి,అన్నమయ్య, శ్రీసత్యసాయి, నంద్యాల జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పోస్టులు ఉంటాయి. కొత్తగా ఏర్పడిన తాడేపల్లి గూడెం రెవెన్యూ డివిజన్‌కు 17, ఒంగోలు, అనంతపురం, నం ద్యాల, చిత్తూరు, మచిలీపట్టణం సౌత్, విజయనగరం, ఏలూరు రూరల్ మండలా లకు అవసరాలకు తగినట్లుగా 77పోస్టులను కొత్తగా మంజూరు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



## టిటిడి ట్రస్టులకు రూ.30లక్షలు విరాళాలు

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11 ట్రస్టులకు దాతలు విరాళాలందిస్తున్నారు. శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి దాతలు 30లక్షలు రూపాయల విలువైన చెక్కులను పలు ట్రస్టులకు అందజేశారు. బెంగళూరుకు చెందిన దాతలు మంజునాథరెడ్డి, కృష్ణారెడ్డి కలసి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు 20లక్షలు రూపా యలు,బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి ఆనంద్‌కుమార్ 10లక్షలు రూపాయలు విరా ళాల చెక్కులను అందించారు.

## మేఘవరం సముద్రతీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం పాత మేఘవరం సముద్రతీరానికి గురువారం సాయంకాలం భారీ నీలి తిమింగలం తుఫాన్‌కి కొట్టుకు వచ్చింది. తుఫాన్ ప్రభావంతో ఎగసి పడుతున్న పెద్దపెద్ద కెరటాలకు 32.5 అడుగుల పొడవు గల తిమింగలం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. సుమారు 5 టన్నుల బరువు ఉం టుందని స్థానిక మత్స్యకారులు అంచనా వేశారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ ప్రతినిధి పరపటి శ్రీనివాస్‌రెడ్డి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు టెక్కలి రేంజ్ అటవీ సిబ్బంది శుక్రవారం మేఘవరం సముద్రతీరానికి చేరుకుని కొట్టుకు వచ్చిన తిమింగలం పరిశీలించారు. దీని కొలతలు బట్టి చూస్తే ఇది పిల్ల తిమింగలంగా భావిస్తున్నామని చెప్పారు. ఇటు వంటి జీవులు మన బంగాళాఖాతంలో అరుదుగా కనిపిస్తాయని, ఎక్కువగా నార్త్ అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాలలో సంచరిస్తాయని అన్నారు. అయితే ఇవి గుంపులుగుంపులుగా సంచరిస్తుంటాయని ఈ తిమింగలం సమూహంలో చనిపోయి కొట్టుకు వచ్చిందా, ఒడ్డుకుచేరి చనిపోయిందా పోస్టుమార్టం ద్వారా తెలుస్తుందని అటవీశాఖ అధికారులు అన్నారు. ఇదిలా ఉండగా పాత మేఘవరం సముద్రతీరానికి కొట్టుకు వచ్చిందని వార్త తెలియడంతో పరిసర గ్రామాల ప్రజలు వేలాది మంది మేఘవరం సముద్ర తీరానికి వెళ్లి తిమిం గలాన్ని తిలకించారు. మరికొందరు ఉత్సాహంగా మృతిచెందిన ఆ తిమింగలం పక్కన నిలబడి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు.



## ఆగస్టు 1న కోడందరామాలయంలో అష్టోత్తర శత కలశాభిషేకం

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో ఆగస్టు 1వతేదీ మంగళవారం అష్టోత్తరశతకలశాభిషేకం జరగనుంది. శ్రావణపౌర్ణమి సందర్భంగా ఈ సేవ నిర్వహి స్తున్నారు. అదేరోజు సాయంత్రం 5.30గంటలకు సీతాలక్ష్మణసమేత కోదండరామ స్వామి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు ఉంటుంది. అనంతరం అక్కడ నుంచి రామచంద్రపుష్కరిణికి తీసుకెళ్లి ఆస్థానం చేపడతారు. పుష్కరిణి హారతి ఇస్తారు.

## దేశంలోనే మొదటి సారి ఏరియల్ సర్వే ఘనత జగన్మోహన్‌రెడ్డిదే!

**ఐఐటిటి విద్యార్థులకు ఒక్కరోజు శిక్షణ**

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** భారత దేశంలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ రోషన్ శ్రీవాత్సవ్ వివరించారు. శుక్రవారం ఏర్పే డులోని తిరుపతి ఐఐటిటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదట సర్వే నిర్వహణకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనుమతించడం ఆయన సాంకేతిక పరిజ్ఞానంపైగల అవగాహనకు నిదర్శనమని అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన జగనన్న 'శాశ్వత భూహక్కు రక్షణ' పథకంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చి తమైన సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయన మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వే అసోసియేట్స్ డైరెక్టర్ బివి రెడ్డి పిలుపు మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వేపై ఐఐటిటి విద్యార్థులు పట్టు సాధించాలని పిలుపు నిచ్చారు. తిరుపతిలో ఏరియల్ సర్వేకు సంబంధించి బివిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించటమే కాకుండా విలేకరులకు సర్వే ప్రాధాన్యతను వివరించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**నూతన ఆవిష్కరణలకు తిరుపతి ఐఐటిటి శ్రీకారం:** భారత ప్రభుత్వం చేపట్టిన ఏరియల్ సర్వే,మ్యాపింగ్, ల్యాడర్ తదితర వాటిపై విద్యార్థులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. తిరుపతి ఐఐటిటి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సహాకారంతో డైరెక్టర్ కె.ఎస్. సత్యనారాయణ అభ్యర్థన మేరకు అర్వేఅసోసియేట్స్ సంస్థ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు బివి రెడ్డి వివరించారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత ఖచ్చితత్వంతో మొట్టమొదటిగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఐఐటిటి విద్యార్థులకు స్వయంగా భూసర్వే చేస్తున్నట్లు వివరించారు.ఈ భూ సర్వేలో అత్యంత ఆధునాతన టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న సర్వేను తమ విద్యార్థులకు స్వయంగా చూపించి వారికి అవగాహన కల్పించాలని ఐఐటిటి డైరెక్టర్ సత్యనా రాయణ కోరటంతో విద్యార్థులకు కోసం ఒక రోజు శిక్షణ నిర్వహిస్తున్నట్లు వివ రించారు. విద్యార్థులకు నేరుగా విద్యార్థులకు సర్వేవిధానాన్ని వాడుతున్న పరి కరాలను గురించి చెప్పటం ద్వారా విద్యార్థులు ఎంతో పట్టు సాధించగలరని ఆశిస్తున్నట్లు వివరించారు. గతంలో రోజుల తరబడి సర్వేలు చేసేవారని ప్రస్తుతం కొత్త టెక్నాలజీతో ప్రాంతాలకు ప్రాంతాలను గంటల్లోనే సర్వే చేస్తు న్నామని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఐఐటి తిరుపతి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంస్థ డైరెక్టర్ రోషన్ శ్రీ వాత్సవ సంస్త గురించి ఆన్‌లైన్ ద్వారా వివరించారు.

**నూతన ఆవిష్కరణలకు డైరెక్టర్ చొరవ:** తిరుపతి ఐఐటిటి ని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేయ టమే కాకుండా పూర్తి స్థాయిలో సదుపా యాల కల్పన బోధనా సామగ్రిని భవనాలను రూపొందించిన డైరెక్టర్ సత్యనారాయణ నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతు న్నారు.అంది వచ్చే ప్రతి అవకాశాన్ని విద్యా ర్థులకు అందించుటకు తద్వారా విశేష స్పందన కల్పించి భారత దేశంలోని ఐఐటిల జాబితాల్లో తిరుపతి ఐఐటికి సాధించుటకు ఆహర్నిశలు కృషి చేస్తు న్నారు. ఇప్పటికే అడ్మిషన్లలో తమదైన శైలిలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి తమ సంస్థ ప్రాధాన్యతను ఎంతో మందికి అందించారన్నారు. ప్రస్తుతం భూఏరియల్ సర్వేకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వెం టనే డైరెక్టర్ సత్యనారాయణ రావు తమ విద్యార్థులకు అవగాహనకు సంస్థను ఆహ్వానించటం సంస్థ ప్రగతికి ఆయన చేపడుతున్న కృషికి నిదర్శనం. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు మురళీకృష్ణ,రామకృష్ణగోర్తి, పంచాక్షరమ్ తది తరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 27నుండి వెంకన్న పవిత్రోత్సవాలు

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు,అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరి గినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు పవిత్రోత్సవాలు నిర్వ హించడం పరిపాటి. ఆగస్టు 27వతేదీ నుంచి 29వతేదీ వరకు మూడురోజులుపాటు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ పవిత్రోత్సవాల్లో మలయప్పస్వామి ఉత్స వర్లకు శాస్త్రోక్తంగా విశేష స్నపనతిరుమంజనం, పవిత్ర సమర్పణ చేపడతారు. ఇం దుకు 26వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.

**ఆగస్టులో రెండు గరుడసేవలు:** తిరుమల తిరుపతి దేవస్థానం గత ఐదేళ్ళ నుంచి ప్రతినెలా పౌర్ణమి రోజు ఘడియల్లో గరుడసేవ నిర్వహించి భక్తులకు మోక్షం కలిగి స్తున్నారు. ఇప్పుడు రానున్న ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరు మలలో టిటిడి అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే అదేనెలలో 21వతేదీ సోమవారం గరుడపంచమిపురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి: ఎఎన్‌యు విద్యార్థుల శాంతిర్యాలీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై28, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరుగుతున్న వివిధ ఆకృత్యాలపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు, పరిశోధకులు శుక్రవారం శాంతిర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలియజేశారు. వర్సిటీలోని గాంధీ విగ్రహంనుంచి జాతీయ రహదారిపై ఉన్న మెయిన్ గేట్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సుమారు 600మంది విద్యార్థులు మణిపూర్‌లో మహిళలను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబె ట్టాలని, సేవ్ ఇండియా-సేవ్ డెమోక్రసీ- సేవ్ మణిపూర్- ప్రొటెక్ట్ వుమెన్ అంటూ నినదించారు. అనంతరం విద్యార్థి, పరిశోధకులు బి.హర్ష, పావన మూర్తి, కోటియాదవ్, పి.అభిషేక్ తదితరులు మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న ఆదిపత్య పోరు అక్కడ నివసించే ఒక వర్గంపై దాడిచేసి వారిని అమానవీయంగా హింసి స్తుండటం బాధాకరమన్నారు. దేశంలో జరుగుతున్న ఇంటువంటి సంఘట నలతో భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రపంచదేశాల ముందు తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలను నడిరోడ్డుపై వివస్త్రలను చేసి ఊరేగించడం, వారిని శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధించడం ఆపై హత్యలు గావించడం కడు శోచనీయమని వాపోయారు. ఇటు వంటి సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం ప్రజా స్వామ్యానికి మాయనిమచ్చగా మిగులుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లాలంటే ఇలాంటి అఘాయిత్యాలు పునరావృతం కాకుండా ప్రభు త్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించి అక్కడి బాధితులుగా వారికి ప్రత్యేక ఏర్పాట్లుచేసి సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని ఈ సందర్భంగా కోరారు. మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలు చేసిన వారినికఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వేడుకు న్నారు.మణిపూర్ ఘటనలపై కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు, పార్టీలు, మహిళా సంఘాలు, మహిళా కమిషన్లు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు కోరారు.



ఎఎన్‌యు వద్ద శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి, పరిశోధక సంఘాల నాయకులు

## రాష్ట్రంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు

**పలు రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు..**

**గుంతకల్లు రైల్వే, జులై 28 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల నేపథ్యంలో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరొకిన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు డివిజన్ పరిధి లోని గుంటూరు-నంద్యాల సెక్షన్‌లోని శావల్యాపురం-వినుకొండ-చీకటిగల పాలెం రైల్వే స్టేషన్ల మధ్య 16.91 కిలోమీటర్ల మేర యుద్ధ ప్రాతిపాదికన చేపట్టిన డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయి. **రద్దు చేసిన రైళ్లు :** గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు రెండు వరకు రద్దు చేశారు. ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227ఎక్స్‌ప్రెస్ ఆగస్టు3 వరకు, గుంటూరునుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31నుంచి ఆగస్టు 2వరకు కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్ ఆగస్టు1 నుంచి3 వరకు, కాచిగూడ-మెదక్-కాచిగూడలమధ్యతిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 1 నుంచి 3 వరకు,గుం టూరు- సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 31నుంచి ఆగస్టు 2వరకు రద్దు చేశారు. అలాగే రేపల్లె నుంచి మార్కాపురం వెళ్లే నెంబర్ 07889 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు2 వరకు, మార్కాపురం నుంచి తెనాలి వెళ్లే నెంబర్ 07890 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 2 వరకు గుంటూరు-మార్కాపురం మధ్య పాక్షికంగా రద్దుచేశారు. హుబ్లీ నుంచి విజ యవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 నుంచి ఆగస్టు 2 వరకు నంద్యాల-విజయవాడ-నంద్యాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.



వాసవి అమ్మవారి అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

## భక్తులు పరిమితం:సుదర్శనం

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం భక్తులు పరిమితంగా ఉన్నారు.అధికారులుఅందించిన సమాచారంమేరకు సుమారు 20వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.దాంతో వచ్చిన ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఇక్కడ వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారుచీర వజ్రవైఢూర్యాలు పొదిగిన కిరీటం ప్రత్యేక అలంకారంగా దర్శనమిచ్చింది. కాగా బెంగుళూరు కు చెందిన అమృతవస్తు నిర్మాణాలసంస్థఅధినేత రాజ సుధాకర్‌బాబు రూ.5.7 లక్షల విలువచేసే బంగారు పొదిగిన రుద్రాక్షల హారాన్ని బహూ కరించారు.ఇక రాహుకేతుదోష నివారణ పూజలు పరిమితంగా జరిగాయి. 2067 పూజలు జరుగగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 15 జరిగాయి, స్వామి అమ్మవార్ల అభిషేకాలు 45 జరిగినట్లు ఆలయాధికారులు ప్రకటించారు.

**వాసవి అమ్మవారికి అష్టలక్ష్మీ అష్టోత్రం పూజలు:** శ్రీకాళహస్తి లోని బజారువీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అధిక శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ప్రతి శుక్రవారం ఇక్కడ ఒక్కొక్క రకం పూజలు నిర్వహిస్తున్నారు. రెండవ శుక్రవారం లక్ష్మీనారాయణ విగ్రహాలు, అష్టలక్ష్మీ విగ్రహాలను ఏర్పాటు చేసి అష్టలక్ష్మీఅస్టోత్రం పూజలను నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్టుకు ప్రత్యేక అలంకారాలతో కన్నులుమిరుమిట్లు కల్గునట్లు అలంకారం చేసారు. సాయంత్రం ఆలయంలో సుమారు 100 మంది ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్ని అష్టోత్రం పూజలు నిర్వహించారు.ఏర్పాట్లను దేవస్థానం పాలక మండలి, వాసవి మహిళా మండలి, వాసవి సేవకులు,వాసవి యువసేన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పలువురికి అన్నదానం నిర్వహించారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Short Tender Notice No:24/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 7)
And
Short Tender Notice No:25/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 5)

| | | | |
|---|---|---|---|
| 01 | No. of Works | : 07 Ns (Seven) | 05 Nos (Five) |
| 02 | Value of Works (ECV) | : Rs.5,28,41,162/- | Rs.6,70,19,916/- |
| 03 | Downloading Starting Date | : 28-07-2023 @ 11.00 PM | 31-07-2023 @ 11.00 PM |
| 04 | Downloading End Date | : 04-08-2023 @ 02.30 PM | 07-08-2023 @ 02.30 PM |
| 05 | Last date of Submission of bid | : 04-08-2023 @ 03.00 PM | 07-08-2023 @ 03.00 PM |
| 06 | Date of Opening Tenders | : 04-08-2023 @ 03.30 PM | 07-08-2023 @ 03.30 PM |
| 07 | Date of Opening CQ (Commercial Bid) | : — | 08-08-2023 @ 03.00 PM |
| 08 | Date of TQ opening date & Time | : 07-08-2023@ 03.00 PM | 09-08-2023 @ 03.00 PM |

Further Details at http://www.apeprocurement.gov.in, O/o the Executive Engineer - VII, GVMC. For Commissioner, GVMC

# మా ఘోర పరాజయానికి కారణం అదే : షై హోప్



**బ్రిడ్జ్‌టౌన్:** పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఓపికగా బ్యాటింగ్ చేయకపోవడమే టీమిండియాతో తొలి వన్డేలో తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ షైహోప్ అన్నాడు. ఈ దారుణ ఓటమిపై మాట్లాడటానికి మాటలు రావడం లేదన్నాడు.

నిన్న జరిగిన తొలి వన్డేలో టీమిండియా 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ఆధిక్యంలో నిలిచింది. భారత స్పిన్నర్లు రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్ ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. విండీస్ బ్యాటర్లలో షై హోప్ మినహా అంతా విఫలమయ్యారు. భారత స్పిన్నర్లకు తోడుగా హార్దిక్ పాండ్యా, ముకేష్‌కుమర్, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్య చేధనకు దిగిన భారత్ 22.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 118 పరుగులుచేసి గెలుపొందింది. ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో రాణించాడు. స్వల్ప లక్ష్యం కావడంతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసింది.

ఈ ఘోర పరాజయంపై మ్యాచ్ అనంతరం స్పందించిన షై హోప్ ప్రపంచకప్ క్వాలిఫయర్స్ ప్రదర్శననే మళ్లీ పునరావృతం చేస్తూ చిత్తుగా ఓడిపోవడం తీవ్ర అసహనానికి గురి చేసిందన్నాడు.

ఈ ఓటమిపై ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. అసలు మాటలు రావడం లేదు. విజయం కోసం మేం ఆడలేదనేది వాస్తవం. ఇలాంటి పిచ్‌లపై పరుగులు చేయాలంటే కాస్త ఓపికగా ఆడాలి. కానీ మా బ్యాటింగ్‌లో అదే లోపించింది. ఉరుకులాట కొంపముంచింది. సీల్స్ అత్యుత్తమ పేసర్. తప్పకుండా భవిష్యత్తులో వెస్టిండీస్ క్రికెట్‌కు అతను ఆయుధంగా మారతాడు.

ఇక భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఈ తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని రెండో వన్డేల్లోనైనా కనీస పోటీనిచ్చే ప్రయత్నం చేస్తాం అని షైహోప్ చెప్పుకొచ్చాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే శనివారం జరగనుంది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లోను పేలవ ప్రదర్శన కనబరిచిన వెస్టిండీస్ తొలిసారి వన్డే ప్రపంచకప్ అర్హత సాధించలేకపోయింది.



# మూడు ఓవర్లలో 4 వికెట్లు

## జడేజా, కుల్‌దీప్ ద్వయం అరుదైన ఘనత

**న్యూఢిల్లీ:** వెస్లిండీస్‌తో తొలి వన్డేలో భారత్ భారీ విజయానికి కుల్‌జా ద్వయం అదిరిపోయే బౌలింగ్ ఓ కారణం. ఇద్దరూ కలిపి ఏడు వికెట్లు తీసి వన్డే సిరీస్ శుభారంభానికి కారణమయ్యారు. ఈ మ్యాచ్ తర్వాత కుల్‌దీప్, జడేజాల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. దానికి సంబంధించిన వీడియోను బిసిసిఐ షేర్ చేసింది. బంతి అందుకోగానే మూడు ఓవర్లు ముగించేలోపే నాలుగు వికెట్లు తీశావ్ ఏంటి సంగతి? అంటూ జడేజా ప్రశ్నలు వేశాడు. దానికి కుల్‌దీప్ గూగ్లీలాంటి సమాధానాలు కూడా ఇచ్చాడు. నా కంటే ముందు బౌలింగ్ చేసిన ఫాస్ట్ బౌలర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ముకేశ్‌కు తొలి మ్యాచ్ అయినా కూడా చక్కగా బౌలింగ్ చేశారు. ఇక నీ బౌలింగ్‌లో వరుస వికెట్లు తీశావు. నేను కూడా వికెట్లు తీయాలనే బౌలింగ్ చేశాను. అదృష్టం కొద్దీ మూడు ఓవర్లలోనే నాలుగు వికెట్లు పడ్డాయి. ఒక టీమ్‌కు బౌలింగ్ బృందం ఇలా ఉంటేనే బాగుంటుంది అని కుల్‌దీప్ తన వికెట్ల వేట వెనుక ఆలోచన చెప్పాడు. వెస్టిండీస్‌ను తక్కువ పరుగులకే ఆలౌట్ చేయాలనే ఉద్దేశంతోనే బౌలింగ్ చేశా. రెండో ఇన్నింగ్స్‌లో బంతి ఈ విధంగా బౌన్స్ అయితే పరుగులు చేయడం కష్టం అనిపించింది అని జడేజా తన ఆలోచనలను వివరించాడు. విరాట్ కోహ్లి అద్భుతమైన క్యాచ్ పట్టాడని, ఏ బౌలర్‌కైనా తన బౌలింగ్‌లో అలాంటి క్యాచ్ పడితే ఎంతో ఆనందంగా ఉంటుంది.

ఫీల్డర్ల నుంచి ఇలాంటి మద్దతు వస్తే ఖచ్చితంగా బౌలర్లు మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేస్తారు అని కోహ్లి క్యాచ్ గురించి జడేజా చెప్పాడు. ఆఖరిగా నీతో కలిసి వికెట్లు తీయడం చాలా ఆనందంగా ఉంది. మనిద్దరం కలిసి వికెట్లు పడగొడుతూనే ఉందాం అంటూ కుల్‌దీప్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. కుల్‌చా గురించి ఇన్నాళ్లు అందరూ మాట్లాడుకున్నారు. ఇప్పుడు ఈ మ్యాచ్‌తో కుల్‌దీప్, జడేజాను కలిపి కుల్‌జా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం



**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ సంస్థ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జులై 28నుంచి 30వరకు జరిగే పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో నిర్వహిస్తున్న ఈపోటీలను సదరన్ రీజియన్ 1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం ఒక చెస్ గేమ్ లాంటిదని ..ఎటువంటి కదలిక, ఆలోచన ఎక్కడికి దారితీస్తుందో తెలియదన్నారు. ఈసందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులను, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఛీఫ్ జనరల్ మేనేజర్ (అసెట్‌మెంట్) అలోక్‌కుమార్ శర్మ, ఛీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్టు) సంజయ్ కుమార్‌గుప్త, చీఫ్ జనరల్ మేనేజర్ (మానవ వనరులు ) పికె హరినారాయణన్‌లతోపాటు టోర్నమెంట్ ఛీఫ్ అర్బిట్రేటర్ ఆర్.చంద్రమౌళి రాష్ట్ర చెస్ అసోసియేషన్ పాల్గొన్నారు.కాగా ఈటోర్నమెంట్‌లో పురుషులు, మహిళలతో కూడిన పవర్‌గ్రిడ్‌లోని అన్ని ప్రాంతాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. 18జట్లు (11పురుషుల -4ఆటగాళ్లు, 7మహిళ జట్లు-ఇద్దరు ఆటగాళ్లు ) మొత్తం పురుషుల-మహిళల విభాగాల్లో వ్యక్తిగత మరియు జట్టు టైటిల్ కోసం పోరాడుతున్నారు. ఈమ్యాచ్‌లన్నింటిని హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ సమన్వయం చేస్తుంది.

# అబ్బెబ్బే నాకు అలాంటి బలహీనత లేదు

## బుకాయిస్తున్న బాబర్!

**కొలంబియా:** శ్రీలంకపై పాకిస్థాన్ టెస్టుసిరీస్ నెగ్గింది. యేడాదిగా టెస్టు విజయం లేని పాక్‌కు ఇది శుభవార్త. అయితే ఆ టీం కెప్టెన్, స్టార్ ప్లేయర్ బాబర్ ఆజమ్ మాత్రం ఈ సిరీస్‌లో తేలిపోయాడు. ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియను బాబర్ ఏ మాత్రం ఎదుర్కోలేకపోయాడు. ఈ సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసిన బాబర్ కేవలం 25.33 సగటుతో 76 పరుగులే చేశాడు. ఈ మూడు సార్లు ప్రభాత్ బౌలింగ్‌లోనే బాబర్ అవుటయ్యాడు. దీంతో ప్రభాత్‌ను బాబర్ ఎదుర్కోలేడని విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని బాబర్ తేల్చి చెప్పాడు. గతేడాది నుంచి ఇప్పటివరకు ప్రభాత్ బౌలింగ్‌లో బాబర్ ఏకంగా ఆరుసార్లు అవుటయ్యాడు. దీంతో బాబర్ బలహీనతను ప్రభాత్ పట్టేశాడని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలు ఏ మాత్రం కరెక్ట్ కాదని బాబర్ అన్నాడు. ఒక మ్యాచ్‌లో ప్రభాత్ ఏకంగా 50 ఓవర్లు వేస్తే ఏదో ఒక టైంలో నేను పొరపాటు చేయడం సహజమే అని చెప్పాడు. తను శ్రీలంక బెస్ట్ బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్‌లో నేను చాలాసార్లు అవుటవడం నిజమే. అయితే దీనిపై నేను కూడా బాగా వర్క్ చేశా. చివరి ఇన్నింగ్స్‌లో పరుగులు కూడా చేశా అని బాబర్ అన్నాడు. అలాగే కేవలం తను మాత్రమే ప్రభాత్ బౌలింగ్‌లో కొంత తడబడ్డానని, మిగతా పాక్ బ్యాటర్లు మాత్రం చెలరేగారని గుర్తుచేశాడు. నేనొక్కడినే ప్రభాత్ బౌలింగ్‌లో అవుటయ్యా. కానీ మా బ్యాటర్లు అతన్ని చక్కగా ఎదుర్కోవడమే కాదు. బాగా డామినేట్ చేశారు కూడా. ఇది ఒక కెప్టెన్‌గా మంచి పాజిటివ్ విషయమే అని నవ్వేశాడు.

# చిల్లర పోగేసి కొన్న లాటరీకి జాక్‌పాట్

**తిరువనంతపురం, జులై28:** అదృష్టం ఎప్పుడు ఎవరి తలుపు తడుతుందో చెప్పలేం. లక్ కలిసొస్తే రాత్రికి రాత్రే కోటీశ్వరులవుతారు. అది కొందరు మహిళల విషయంలో నిజమైంది. కనీసం ఒక్కొక్కరి చేతిలో రూ.25 రూపాయలు కూడా లేని 11 మంది మహిళలు తమ దగ్గరున్న చిల్లరంతా జమచేసి రూ.250తో లాటరీ టికెట్ కొన్నారు. అదృష్టం కలిసి రావడంతో వీరి టికెట్‌కే లాటరీ తగిలి ఏకంగా రూ.10 కోట్ల జాక్‌పాట్ కొట్టేశారు. కేరళలోని మలప్పురం జిల్లాలోగల పరప్పనగాడి మున్సిపాలిటీలో హరిత కర్మ సేన అనే విభాగం ఉంది. ఈ బృందంలోని సభ్యులు భూమిలో కలిసిపోని వ్యర్థాలను ఇళ్లు, ఆఫీసుల నుంచి సేకరించి రీసైక్లింగ్ కోసం యూనిట్లకు పంపిస్తారు. ఇందులో పనిచేస్తున్న 11 మంది మహిళలు కొద్ది వారాల క్రితం లాటరీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ ఆ లాటరీ టికెట్ ధర రూ.250గా ఉంది. ఆ మహిళలెవరి వద్దా అంత మొత్తం డబ్బు లేదు. దీంతో తమ దగ్గరున్న చిల్లరంతా పోగు చేశారు. ఓ మహిళ అయితే ఆ చిల్లర కూడా లేక తెలిసిన వారి నుండి చేబదులు తీసుకుంది.

అలా ఆ 11 మంది రూ.250 జమచేసి లాటరీ టికెట్ కొన్నారు. కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ డ్రా తీయగా మహిళలు కొన్న టికెట్‌కు జాక్‌పాట్ తగిలింది. ఈ లాటరీ ప్రైజ్ మనీ రూ.10 కోట్లు కావడంతో ఆ మహిళల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. మేం అంతకుముందు కూడా చాలాసార్లు లాటరీ టికెట్ కొన్నాం. కానీ ఈ సారి మేమంతా డబ్బులు జమచేసుకున్న టికెట్‌కు లాటరీ తగిలింది. మాకు జాక్‌పాట్ తగలడం సంతోషంగా ఉంది. మేమంతా కుటుంబం కోసం ఎంతో కష్టపడుతున్నాం. మాకొచ్చే జీతం డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. ఆడపిల్లల పెళ్లిళ్లు,అప్పులు, చికిత్సలు ఇలా ఆర్థికంగా ఎన్నో సమస్యలున్నాయి. ఈ డబ్బుతో మా సమస్యలు తీరుతాయి అని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

# చైనా కంపెనీ హయర్ ఆఫీసుల్లో ఐటి సోదాలు!

**చైనా, జులై 28:** ఇటీవలి కాలంలో అనేక చైనా సంస్థలపై భారతదేశంలో ఆదాయపు పన్ను అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొన్నింటిలో పన్ను అవకతవకలను వారు గుర్తించారు. చైనాకు చెందిన గృహోపకరణాల తయారీ సంస్థ హయర్ కార్యాయాలపై ఆదాయపు పన్ను శాఖ శుక్రవారం దాడులు నిర్వహించింది. ప్రధానంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, పుణెతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో కంపెనీకి చెందిన ప్రాంగణాల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కంపెనీ పెద్దఎత్తున పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు అనుమానాల నేపథ్యంలో దాడులు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనలకు అనుగుణంగా కంపెనీ ఆర్థిక రికార్డులు, లావాదేవీలు కొనసాగుతున్నాయా లేదా దానిపై పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబై, పుణె రెండు ప్రాంతాల్లోనూ ఏకకాలంలో సోదాలు ప్రారంభమయ్యాయి. ఇవి ఇతర ప్రాంగణాల్లో కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ దాడులపై ఇప్పటి వరకు కంపెనీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. గృహోపకరణాల మార్కెట్లో దేశంలో మంచి గుర్తింపును పొందిన హయర్ ఇండియా చైనాకు చెందిన సంస్థ. ఇది ప్రపంచ వ్యాప్తంగా 14 యేళ్లుగా నంబర్‌వన్ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలో హయర్ ఇండియా కోల్ట్ చైన్ సొల్యూషన్స్, మెడికల్ ఫ్రీజర్స్, కమర్షియల్ ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ విభాగాలను కూడా పరిశీలిస్తోంది. అలాగే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌పై కూడా భారీగా పెట్టుబడిపెడుతోంది. ఇక్కడి అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నట్లు కంపెనీ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం విదితమే.



# రతన్‌టాటాకు 'ఉద్యోగ రత్న' అవార్డు

**ముంబై, జులై 28:** టాటా గ్రూపు అధినేత రతన్ టాటా దేశానికి అందిస్తున్న సేవల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వివిధ కంపెనీలు నెలకొల్పి, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఆ సంస్థలు ఇండియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశ, విదేశాల్లో పలు అవార్డులు, రివార్డులు ఆయనకు దాసోహం అయ్యాయి. తాజాగా మరో అవార్డు ఆయన ఖాతాలో చేరింది. 'మహారాష్ట్ర భూషణ్' తరహాలో 'ఉద్యోగ రత్న' పేరిట మరో ప్రఖ్యాత అవార్డును ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు తొలి అవార్డును ఇస్తున్నట్లు వెల్లడించింది. పరిశ్రమల విభాగంలో దీనిని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. అయితే రతన్ టాటాకు తొలి అవార్డు ఇవ్వాలన్న నిర్ణయంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాహిత్యం, కళలు, సైన్స్ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహారాష్ట్ర భూషణ్ అవార్డును ప్రభుత్వం అందచేస్తోంది. ఇదేక్రమంలో ఈ యేడాది నుంచి ఉద్యోగరత్నను కూడా ఇవ్వనున్నారు. ఏదేమైనా మొదటి అవార్డును సరైన లెజెండ్‌కు ఇవ్వడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో టాటా గ్రూప్ ఒకటి. అంచెలంచెలుగా దానిని అభివృద్ధి చేస్తూ, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో రతన్ టాటా ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పటికీ గ్రూప్ గౌరవ చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఎంతో సింపుల్ జీవన విధానంలో పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.



## ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా లాభం రూ.93 కోట్లు

**ముంబై, జులై 28:** ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరం ఫలితాలను విడుదల చేసింది. ఫలితాల తర్వాత కంపెనీ షేర్లలో భారీ ర్యాలీకి కారణమైంది. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నికర ఆదాయం యేడాది ప్రాతిపదికన 36 శాతం పెరగడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఇంట్రాడేలో స్టాక్ గరిష్ఠంగా రూ.689.15 మార్కును తాకింది. దీంతో కంపెనీపై బెట్టింగ్ పెట్టే ఇన్వెస్టర్ల సంఖ్య భారీగా పెరుగుతోంది. కంపెనీ త్రైమాసిక పనితీరు ఆదాయం 19 శాతం పెరిగి రూ.644 కోట్లకు చేరుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా ఆదాయం కేవలం రూ.540 కోట్లుగా ఉంది. అలాగే ఈ యేడాది జూన్ త్రైమాసికం నికర లాభం రూ.93 కోట్లు కాగా, గత యేడాది ఇదే కాలంలో నికర లాభాలు 69 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కొత్త డీల్స్ కుదుర్చుకోవడం ఆదాయాల పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ ఈ కంపెనీ షేర్లలో ఆరు నెలల కిందట పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు దాదాపు 58 శాతం రాబడిని పొందేవారు. పైగా ప్రపంచవ్యాప్తంగా కొన్ని సెంట్రల్ బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దేశ విదేశాలకు చెందిన ప్రైవేటు బ్యాంకులకు అవసరమౌన సాఫ్ట్‌వేర్లను ఈ ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీ తయారుచేస్తుంటుంది. ఆర్‌బిఐ ఈ సంస్థకు అనేక సంవత్సరాలు నమ్మదగిన కస్టమర్‌గా కొనసాగడం కంపెనీకి మంచి గుర్తింపును తెచ్చిందని చెప్పుకోవచ్చు.




# వాణిజ్యం


# భారత్‌లో 'ఎఎండి' భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 28:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 400 మిలియన్ డాలర్లు అంటే రూ.3,200 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సెమీకండక్టర్ల తయారీ దిగ్గజ సంస్థ ఎఎండి (అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్) శుక్రవారం ప్రకటించింది. తాజాగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరుగుతున్న 'సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023'లో ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో ఎఎండి ఈ ప్రకటన చేసింది. ఈ పెట్టుబడుల్లో భాగంగా బెంగళూరులో ఎఎండి క్యాంపస్ నిర్మించనున్నట్లు పేర్కొంది. దీనిలో కంపెనీకి చెందిన అతిపెద్ద డిజైనింగ్, ఆర్‌అండ్‌డి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2028 నాటికి మూడు వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మార్క్ పేపర్‌మాస్టర్ పేర్కొన్నారు. '2001లో అతి తక్కువ మంది ఉద్యోగులతో ప్రారంభించాం. ఇప్పుడు 6,500 మంది ఉన్నారు. స్థానికంగా మా సమర్థ నాయకత్వంతో భారత్‌లో ఎఎండి తనదైన ముద్ర వేస్తోంది' అని మార్క్ వెల్లడించారు. సరికొత్త ఎఎండి క్యాంపస్‌ను 2023 పూర్తయ్యే లోపు ప్రారంభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేసింది. భారీ ల్యాబ్‌తో పాటు టీమ్ వర్క్‌ను వేగవంతం చేసేందుకు అవసరమైన అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంటాయి' అని ఎఎండి వెలువరించిన ప్రకటనలో పేర్కొంది. 5 లక్షల చదరపు అడుగుల్లో నిర్మిస్తున్న ఈ క్యాంపస్ అందుబాటులోకి వస్తే దేశవ్యాప్తంగా బెంగళూరు, ఢిల్లీ, గురుగావ్, హైదరాబాద్, ముంబైల్లో 10 చోట్ల ఎఎండి క్యాంపస్‌లున్నట్లవుతుంది. సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023లో ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. దేశీయంగా సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం తరపున 50శాతం ఆర్థిక సాయం అందిస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. భారతీయుల కోసం సెమీకండక్టర్ల తయారీ వ్యవస్థను నెలకొల్పాలి. తొలుత ఎవరు ముందుకొస్తారో వారికే తొలి అడుగు ఆధిక్యం లభిస్తుంది. భారత్ వేగంగా సాంకేతికతను అందిపుచ్చుకొని అన్వయించుకొంటుంది. గ్రామాల్లో కూడా చౌకగా లభించే ఇంటర్నెట్, నాణ్యమైన డిజిటల్ ఇన్‌ఫ్రా, నిరంతరం విద్యుత్తు సరఫరాతో భారత్‌లో డేటా వినియోగం ఎక్కువగా ఉంది' అని అన్నారు.





# క్రిప్టో బిలియనీర్ దారుణ హత్య!

**అర్జెంటీనా, జులై 28:** అర్జెంటీనాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్రిప్టో కరెన్సీ ఇన్ఫ్లుయెన్సర్, బిలియనీర్ ఫెర్నాండో పెరెజ్ అల్గాబా దారుణ హత్యకు గురయ్యాడు. వారం రోజులుగా ఆయన కనిపించకుండా పోయారు. చివరకు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లోని ఒక కాలువ పక్కన విగత జీవిగా కనిపించాడు. ఒక సూట్ కేసులో ముక్కలు ముక్కలుగా చేయబడిన ఆయన శరీర భాగాలను గుర్తించారు. కొంతమంది పిల్లలు ఆడుకుంటుండగా వారికి రెడ్ కలర్ సూట్ కేసు కనిపించింది. ఈ విషయాన్ని వారు వారి తల్లి దండ్రులకు తెలిపారు. వారు ఈ విషయాన్ని పోలీసులకు తెలియచేశారు. పోలీసులు సూట్ కేసును తెరిచి చూడగా అందులో ఫెర్నాండో కాళ్లు, ఒక చేయి, కొన్నిభాగాలు కనిపించాయి. మరో చేయిని కాలువ సమీపంలో పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత అతని తల, ఇతర భాగాలను కూడా గుర్తించారు. శరీర భాగాలను అటాప్సీకి పంపించగా కీలక విషయాలు వెలుగుచూశాయి. ఒక ప్రొఫెషనల్ ఆయన శరీరాన్ని ముక్కలు చేశాడని తేలింది. ఆయన శరీరాన్ని ముక్కలుగా నరికే ముందు మూడు సార్లు ఆయనను తుపాకీతో కాల్చారు. ఫింగర్ ప్రింట్స్, శరీరంపై ఉన్న టాటూల ఆధారంగా అది ఫెర్నాండో డెడ్ బాడీ అని నిర్ధారించారు.



# ఇండిగోకు డిజిసిఎ రూ.30 లక్షల ఫైన్

**న్యూఢిల్లీ, జులై 28:** ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) జరిమానా విధించింది. కార్యకలాపాలు, శిక్షణ, ఇంజినీరింగ్ విధానాలకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో వ్యవస్థీకృత లోపాలను గుర్తించిన డిజిసిఎ, రూ.30 లక్షల జరిమానా చెల్లించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు నియంత్రణ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల ఇండిగోకు చెందిన ఏ321 విమానం తోక భాగం రన్‌వేను తాకింది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో ఇలాంటి ఘటన నాలుగు సార్లు చోటు చేసుకుంది. దీంతో డిజిసిఎ ఎయిర్‌లైన్‌పై ప్రత్యేక ఆడిట్ చేపట్టింది. ఈ తనిఖీల్లో సంస్థ కార్యకలాపాలు, ఇంజినీరింగ్, శిక్షణ, ఫ్లైట్ డేటా మబానిటరింగ్ వంటి విధానాల డాక్యుమెంటేషన్‌ను పరిశీలించింది. ఈ డాక్యుమెంటేషన్‌లో కొన్ని వ్యవస్థీకృత లోపాలు ఉన్నట్లు డిజిసిఎ గుర్తించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆ మధ్య ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీంతో ఎయిర్‌లైన్ తమ స్పందనను సమర్పించింది. దీన్ని పలు స్థాయిల్లో పరిశీలించిన డిజిసిఎ, ఇండగో స్పందనతో సంతృప్తి చెందలేదు. ఈ క్రమంలోనే విమానయాన సంస్థకు 30 లక్షల రూపాయలు ఫైన్ విధిస్తున్నట్లు డిజిసిఎ తాజా ప్రకటనలో వెల్లడించింది.




# స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జులై 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టపోయాయి. ఉదయం సెన్సెక్స్ 66,266 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు చివరికి సెన్సెక్స్ 106.62 పాయింట్లు క్షీణించి 66,160.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.85 పాయింట్లు క్షీణించి 19,646.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో విలువ రూ.82.25గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు క్షీణించాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14